


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX



విలేకరులు కావలెను

(నంది) తెలుగు పత్రికలో పని చేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జిల్లాలు మరియు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను తెలుగు భాషలో ప్రావీణ్యం, ప్రజా సమస్యలపై పోరాట స్ఫూర్తి, సమస్యలపై గళమెత్తగల వ్యక్తిత్వం, కలంతో ప్రశ్నించే ధైర్యం ఉన్న వారికి ఆహ్వానం పలుకుతుంది

సంప్రదించాల్సిన చిరునామా

సెల్ : 9849499960,9059696959



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 1423 | గురువారం 22 -05 -2025 | పేజీలు : 12 | వెల - 3


- భూదాన్ భూముల అగచాట్లు
- హక్కు ఉన్నా పథకాలకు దూరం
- ఆన్‌లైన్‌లో మార్పులు చేర్పుల్లేవ్
- పాతికేళ్లుగా ఎదురుచూపులు
- ఉమ్మడి జిల్లాలో 4,211 ఎకరాలు
- అధికారులకు రైతుల మొర
- చనిపోయినా రికార్డుల్లోనే..
- రీసర్వేలోను అదే తీరు
- కళ్లెదుట భూమి..కాగితాల్లో లేదు

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో భూదాన భూముల రైతుల కష్టాలు వర?నాతీతంగా మారాయి. భూమిపై హక్కు ఉన్నా ఆన్ లైన్‌లో మార్పులు చేర్పులు జరగక..ఏ పథకాలు వర్తించక నానా తంటాలు పడుతున్నారు.అటు భూదాన బోర్డు పట్టించుకోక.. రెవెన్యూ అధికారులు సంబంధం లేదని వదిలేస్తుండడంతో నరక యాతన పడుతున్నారు. తమ సమస్య పరిష్కారానికి ఏం చేయాలో తెలియక సతమతమవుతున్నారు. ఎప్పుడో తాతల పేరున,

# భూ..తాన్!

## భూదాన బోర్డు భూములు





# 'మాటామంతీ'కి సన్నద్ధం

- టెక్కలిలో 'మాటామంతీ' కార్యక్రమానికి సిద్ధం చేసిన థియేటర్
- నేడు రావివలస గ్రామస్థులతో మాట్లాడనున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- 'స్క్రీన్ గ్రీవెన్స్' ద్వారా ప్రక్రియ
- టెక్కలిలోని భవానీ థియేటర్‌లో ట్రైల్‌రన్
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు

టెంపుల్ టూరిజం, గ్రామీణాభివ ృద్ధే లక్ష్యంగా డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ 'మన ఊరి కోసం మాటామంతీ' అనే స్క్రీన్ గ్రీవెన్స్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి టెక్కలి మండలంలో ప్రసిద్ధ శైవక్షేత్రం.. ఎండలమల్లన్న కొలువైన రావివలస గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. ఈ మేరకు గురువారం వెండితెర వేదికగా వర్చువల్ విధానంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ రావివలస గ్రామస్థులతో మాట్లాడనున్నారు. ఇందుకు సంబంధించి టెక్కలిలో భవానీ థియేటర్‌ను సిద్ధం చేశారు. 290 మంది కూర్చొనేలా ఏర్పాట్లు చేశారు. ఈ ప్రోగ్రామ్ పర్యవేక్షణకు అమరావతి నుంచి ఓ ఐఎఫ్ఎస్ అధికారిని నియమించారు. బుధవారం రావివలసలో కలెక్టర్ స్వప్నిల్ దిన్‌కర్ పుండ్కర్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే జేసీ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్, ఆర్డీవో ఎం.క ృష్ణమూర్తి, సీఈవో సుధాకర్,



# బెంగళూరు ఎయిర్‌పోర్ట్‌ను సందర్శించిన సీఎం

బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్తగా అభివ ృద్ధి చేసిన టెర్మినల్–2ను ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం సందర్శించారు. విమానాశ్రయ సీఈవో హరి మారర్‌తో కలిసి టెర్మినల్–2లో సౌకర్యాలపై దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులతో, అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ విశేషాలను ఆయన 'ఎక్స్'లో పంచుకున్నారు. 'టెర్మినల్ –2ను సహజ వాతావరణం మధ్య అత్యాధునిక సౌకర్యాలతో అభివ ృద్ధి చేశారు.

# చిన్నారిపై లైంగిక దాడి

## ఇద్దరు బాలురపై కేసు నమోదు

సభ్య సమాజం తలదించుకునేలా నాలుగేళ్ల చిన్నారిపై ఇద్దరు బాలురు లైంగిక దాడికి పాల్పడ్డారు. ఈ సంఘటన ఒంగోలులోని నాగేంద్రనగర్‌లో బుధవారం మధ్యాహ్నం జరిగింది. తల్లిదండ్రులు ఇంట్లో లేని సమయంలో పాప ఆడుకుంటుండగా తొమ్మిదేళ్లు, ఎనిమిదేళ్లు వయస్సు ఉన్న ఇద్దరు బాలురు వెళ్లి ఈ దురాగతానికి పాల్పడ్డారు. అదే సమయంలో అక్కడకి వచ్చిన బాలిక తల్లి.. పాపకు రక్తస్రావం కావడాన్ని గమనించి బాలురను నిలదీసింది. దీంతో సమీపంలో ఉన్న వారి తల్లిదండ్రులు వచ్చి బాలిక తల్లితో గొడవపడ్డారు. బాధితురాలి తల్లిదండ్రులు ఒంగోలు తాలూకా పోలీసులను ఆశ్రయించారు. అనంతరం వారిని మహిళా పోలీసు స్టేషన్‌కు పంపగా బాలికను వైద్య పరీక్షల నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. బాలురపై కేసు నమోదు చేసినట్టు సీఐ సుధాకర్ తెలిపారు.



# కిక్కురుమనలేరు



- 'ఆర్డర్' మెయిల్స్ నుంచి కలెక్షన్ కాల్స్ దాకా..
- ఫైళ్లు, కంప్యూటర్లు, ఫోన్ల ఫోరెన్సిక్ విశ్లేషణ
- నేడు పూర్తి నివేదిక కోర్టుకు సమర్పణ
- తప్పించుకునే అవకాశమే లేకుండా ఉచ్చు

# మద్యం స్కామ్‌లో పక్కాగా టెక్ ఆధారాలు

నేరం చేసిన వాళ్లు అబద్ధాలు చెప్పవచ్చు! 'మాకేం తెలియదు. మేమే పాపమూ ఎరుగం' అని అమాయకత్వం నటించవచ్చు. కానీ... టెక్నాలజీ అబద్ధం చెప్పదు! తప్పించుకోవడం అస్సలు కుదరదు! మద్యం కుంభకోణం కేసులో నిందితుల చుట్టూ 'టెక్నాలజీ' ఉచ్చు బిగుస్తోంది. 'మద్యం కుంభకోణం జరగలేదు. ఇదంతా టీడీపీ కక్షసాధింపు. రెడ్‌బుక్ రాజ్యాంగం' అంటూ వైసీపీ నేతలు, జగన్ సొంత మీడియా చేస్తున్న తప్పుడు ప్రచారానికి చెక్ చెప్పేందుకు 'సిట్' సిద్ధమైంది. మద్యం కుంభకోణంలో ఎవరి పాత్ర ఏమిటి, ముడుపుల ప్రవాహం ఎలా సాగింది.. ఎవరెవరికి చేరింది... అసలు వాటా దక్కించుకున్న 'అంతిమ లబ్ధిదారు' ఎవరు... అనే వివరాలను 'సిట్' ఇప్పటికే సేకరించింది. ఇప్పుడు... దీనికి సంబంధించిన తిరుగులేని సాంకేతిక ఆధారాలను కూడా సిద్ధం చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది.

# భూ..తాన్!

తండ్రుల పేరునా ఉన్న రికార్డులే నేటికి ఆన్‌లైన్‌లో దర్శనమిస్తుండడంతో వాటిని తమ పేరున బదిలీ చేయించుకోవడానికి కాళ్లరిగేలా తిరుగుతున్నారు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భూదాన యజ్ఞబోర్డు ఉండేది. ఇది భూదాన రైతులకు పట్టాలను మంజూరు చేసేది. ఈ బోర్డు నుంచి పట్టా తెచ్చుకున్న వారికి వారి పేరున అప్పట్లో ఆన్‌లైన్‌లో నమోదు చేసి పాస్ పుస్తకాలను సైతం రెవెన్యూ అధికారులు మంజూరు చేసేవారు. ఆ తర్వాత భూదాన్ బోర్డును తొలగించడంతో గతంలో ఎవరైతే ఆన్‌లైన్‌లో ఉన్నారో వారి పేరునే నేటికీ ఆన్‌లైన్‌లో భూమి చూపిస్తోంది. వీరి వారసులు, వారి నుంచి కొనుగోలు చేసు కున్న రైతుల పేర్లు మాత్రం ఎన్నో ఏళ్లుగా ఆన్ లైన్‌లో నమోదు చేయడం లేదు. దీంతో వీరికి ఏ పథకాలు వర్తించడం లేదు. తమ తండ్రి చనిపోవడంతో వారసుడిగా తమ పేరును ఆన్ లైన్‌లో గుర్తించాలంటూ వేలాది మంది అన్న దాతలు ఉమ్మడి జిల్లాలో రెవెన్యూ అధికారులకు ఎన్నోసార్లు వినతిపత్రాలు అందించారు. అయి నా ఇప్పటికీ ఫలితం ఉండడం లేదు. భూదాన బోర్డు నుంచి ఆ భూమి తమదేనంటూ పత్రం మంజూరు చేయించుకుంటే తప్పించి తాము ఏం చేయలేమని అధికారులు తెగేసి చెప్పేస్తు న్నారు. చాలామంది రైతులకు అసలు భూదాన బోర్డు, రైతు చట్టాల పై అవగాహన లేదు.కొంత కాలంగా అధికారులు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు ఏర్పాటుచేసి భూసమస్యల పరిష్కారాని కి ముందుకు వచ్చారు. ఇవేవీ అన్నదాతల సమ స్యలు పరిష్కరించలేదు. కాకినాడ, కోనసీమ జిల్లాల్లో పలువురు రైతులు మాట్లాడుతూ పాతి కేళ్ల నుంచీ తమ కష్టాలు వర?నాతీతంగా ఉన్నా యని కన్నీటి పర్యంతమవుతున్నారు.

**రీ సర్వేలోనూ అంతే...** ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో భూముల రీసర్వే జరుగుతోంది. రీసర్వే ద్వారా తమకు హక్కులు లభిస్తాయని, పాతికేళ్ల కింద ఉన్న పేర్లకు బదు లు వారసులుగా తమ పేర్లు ఆన్‌లైన్ అవుతా యని అన్నదాతలు భావించారు. కానీ రీసర్వేలో సైతం అధికారులు ఆ భూములు పాత యజ మాని పేరునే గుర్తిస్తున్నారు. అదే సమయంలో ప్రస్తుతం సాగులో ఉన్న రైతు పేర్లను ప్రస్తా విస్తూ భూదాన అధికారులకు పంపుతు న్నారు. ప్రస్తుత వారసులు తమ పేరున ఆన్‌లైన్ చేయాలని అర్జీలు ఇస్తున్నా భూదాన అధికా రులు నిర?యం తీసుకోవాలని చెబుతున్నారు.

దీంతో తమకు ఎప్పుడు హక్కులు వస్తాయో తెలియక వీరంతా దిగులు చెందుతున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో భూదాన బోర్డు భూములను అప్పటి అధికార పార్టీ పెద్దలు కొం దరు అడ్డగోలుగా తమ పేరున ఆన్‌లైన్ చేయిం చేసుకున్నారు. తమ పలుకుబడి ఉపయోగించి అప్పటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ల ద్వారా పదుల కొద్దీ ఎకరాల భూమిపై యాజమాన్య హక్కులు పొందారు. అప్పుడు ఇద్దరు కలెక్టర్లు అడ్డగోలుగా వ్యవహరించారు. పాతికేళ్ల కింద ఆక్రమించిన, కొనుగోలు చేసిన వాటిని ఇష్టానుసారం తమ పేరుపై బదిలీ చేయించేసుకుని హక్కులు పొం దారు. కోనసీమ జిల్లా రామచంద్రపురం, తూ ర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఉన్నట్టు సమాచారం. సామాన్య రైతుల గోడు మాత్రం ఎవరూ వినడం లేదు. 2000 ఏడాదికి ముందు కొనుగోలుచేసిన యజమానులు సైతం అర్జీలతో ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు.

**వారసులకు హక్కులేవీ..**

గతంలో ప్రభుత్వాలు భూదాన భూములను రిజిస్ట్రేషన్ చేసుకునే వేసులు బాటును కల్పిం చగా 2000 సంవత్సరం నుంచి నిలిపివేశాయి. ఆ తర్వాత వారసుల వీటిని తమ పేరుపై మార్చుకోవడానికి ప్రయత్నిస్తున్నా కుదరడం లేదు. ఈ నేపథ్యంలో 4,211 ఎకరాల్లో పాతికేళ్ల కిందట రికార్డుల్లో ఉన్న రైతుల పేర్లే ఇప్పటికీ కొనసాగుతున్నాయి. చనిపోయిన వారి స్థానం లో వారసుల పేర్లను సైతం తాజా రీసర్వేలోను గుర్తించడం లేదు. దీంతో వీరంతా తమ గోడు వినాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

గత ప్రభు త్వంలో కొందరు పెద్దలు మాత్రం భూదాన భూములను పరపతితో ఆన్‌లైన్ చేయించేసు కున్నారు. సామాన్య రైతులు దిక్కుతోచని స్థితి ఎదుర్కొంటున్నారు. భూదాన బోర్డు భూముల ను పూర్వం నుంచీ సాగు చేసుకుంటున్న రైతులకు, వారి వారసులకు భూమిపై హక్కు కల్పిం చాలని అన్నదాతలు కోరుతున్నారు. ప్రస్తుతం పెద్దాపురం రెవెన్యూ డివిజన్‌లో 2,268 ఎక రాలు, కాకినాడ డివిజన్‌లో 553, అమలాపురం డివిజన్‌లో 795, రాజమహేంద్రవరంలో 413 ఎకరాలు, రంపచోడవరం డివిజన్‌లో 179 ఎక రాలు, కొవ్వూరులో ఇదేవిధంగా భూదాన భూ ములు ఉన్నాయి. వీటిలో దాదాపు అన్నింటికి అప్పట్లో పట్టాలిచ్చేశారు. వీటిని అనుభవిస్తున్న రైతులకు సంబంధించి వారసులకు హక్కులు లేకపోవడం ఇప్పుడు పెద్ద సమస్యగా మారింది.

# 'మాటామంతీ'కి సన్నద్ధం

డీఆర్‌డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీపీవో కె.భారతిసౌజన్య, ఎడిషనల్ ఎస్పీ(క్రైమ్) శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు సమావేశమై మన ఊరు.. మాటామంతీ కార్యక్రమం రూపకల్పన చేశారు. ఉదయం 8.30గంటల నుంచి 10.35గంటల వరకు టెక్కలిలో భవానీ థియేటర్ తెరపై వర్చువల్ విధానంలో పవన్‌కల్యాణ్ మాట్లాడనున్నారు. బుధవారం ఉదయం పంచాయతీరాజ్ కమిషనర్ వర్చువల్‌గా ట్రైల్‌రన్ నిర్వహించారు. మాటామంతీ కార్యక్రమంలో గురువారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రావివలస గ్రామానికి చెందిన జనాభా, గ్రామ ఆవాసాలు, వనరులు, మౌలిక సదుపాయాలు వివరిస్తారు. రావివలస పంచాయతీలో ఎంపిక చేసిన పదిమంది.. డిప్యూటీ సీఎం సమస్యలు వివరించేందుకు అవకాశం కల్పిస్తారు. అనంతరం గ్రామస్థులను ఉద్దేశించి పవన్ ప్రసంగిస్తారు. ఎండలమల్లన్న ఆలయానికి సంబంధించిన అంశాలు, గ్రామ పరిధిలో భూ సమస్యలు, తాగునీటి ఇబ్బందులు, ఇంటర్నల్ రోడ్స్, మూతపడిన ఫెర్రోఎల్లాయిస్ పరిశ్రమ, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రైతు సమస్యలు, టూరిజం అంశాలు, గొర్రెలు, మేకలు పెంపకందారుల సమస్యలను గ్రామస్థుల పవన్‌కల్యాణ్ ద ృష్టికి తీసుకువెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే రూ.17కోట్ల3లక్షలతో ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, ఆర్‌అండ్‌బీ, ఇరిగేషన్ అధికారులతో ప్రతిపాదనలు సైతం సిద్ధం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో చింతాడ లక్ష్మీబాయి, తహసీల్దార్ రవికుమార్, డీఈఈలు రామకృష్ణ?, సుధాకర్, స్థానిక నాయకులు ఎల్ఎల్ నాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ కణితి కిరణ్‌కుమార్, బడే జగదీష్, నర్తు కృష్ణ?, అనపాన జనార్దన్‌రెడ్డి, ఇప్పిలి జగదీష్ పాల్గొన్నారు.

## నష్టపోయిన మొక్కజొన్న రైతులతో కలెక్టర్ సమావేశం



ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక) మే 21 : ములుగు జిల్లా నుగూరు వెంకటాపూర్ మండలంలోని బాండు మొక్కజొన్న విషయంలో రైతులకు నష్టపరిహారం ఇప్పించే విషయమై ఈరోజు ఉదయం 11 గంటలకి వెంకటాపురం మండలంలో యోగిత నగర్ వంలీమామిడి ప్రాథమిక పాఠశాలలో జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ గారు హైటెక్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులతో మాట్లాడి పెట్టుబడి వివరాలు తెలుసుకొని నష్టపరిహారం ఖరారు చేయడం జరిగింది దీనిని నమానాగా తీసుకొని మిగతా గ్రామాల్లో వ్యవసాయ అధికారి, కంపెనీ ప్రతినిధులు వారు పర్యటించి రైతుల దగ్గర నుంచి పెట్టుబడి వివరాలు తెలుసుకుని నష్టపరిహారం ఖరారు చేస్తారని తెలియచేయడం జరిగింది ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి, ఎమ్మార్వో గారు పాల్గొనడం జరిగింది

# కొనుగోలు కేంద్రంలో తడిసిన ప్రతి చివరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలి.

**రైతులు కేవలం ఎన్నికల వరకే పరిమితమా...?**

**రైతుల బాధ, కష్టం ప్రభుత్వానికి, అధికారులకు పట్టదా..?**

**సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు డిమాండ్.**

కేసముద్రం, మే 21(నంది పత్రిక): అకాల వర్షాలకు కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని సిపిఎం మండల కార్యవర్గ సభ్యులు మోడెం వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం కల్వల గ్రామంలో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ ఆకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలోని ప్రతి రైతు ఎంతో గోసపడుతున్నారని, ప్రతి చివరి గింజ వరకు కొంటామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలన్నారు. రెండు రోజుల నుండి భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు సూచించిన ప్రభుత్వ అధికారులు, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కనీసం పట్టించుకోకుండా రైతులను ఇబ్బందులు పడేలా చేశారన్నారు. రైతులకు సరిపడా గోనెసంచులు అందుబాటులో లేక ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి కొనుగోలు కేంద్రంలో నెలకొనే ఉందని, ప్రక్కల గ్రామాల నుండి వచ్చిన రైతులు తమ ధాన్యాలను మిల్లులకు తరలించారని, కేవలం కల్వల గ్రామ రైతుల ధాన్యాన్ని పట్టించుకునే పరిస్థితి లేదని, దృష్టిలో ఉంచుకొని తక్షణమే అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని, దీనితో ప్రభుత్వం చెప్పిన మాట వాస్తవమా, కాదా అనేది తెలుస్తుందన్నారు. ఆరుగాలం కష్టపడి పనిచేసిన రైతులను పట్టించుకోకపోవడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, సుమారు 45 రోజుల నుండి రైతులు కొనుగోలు కేంద్రంలో నిరీక్షిస్తున్నారని, కాంటాలు అయిన వాటిని తోలడం లేదని, కనీసం రైతులకు సరిపడా బస్తాలు లేవని, పర్యవేక్షణ అధికారులు కూడా లేరని ఈ విషయాన్ని తక్షణమే ఉన్నతాధికారులు స్పందించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎన్నికల వరకు మాత్రమే పరిమితమా..., రైతుల పరిస్థితి, బాధ, కష్టాలను ప్రభుత్వాలు పట్టించుకోవా అని ప్రశ్నించారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే ధాన్యం అంచనా అధికారులకు లేదని, దానికి సరిపడా గోనె సంచులు, హమాలీలు, కూలీలు లేకుండా కొనుగోలు కేంద్రాన్ని ఎందుకు ఏర్పాటు చేశారు ప్రభుత్వం చెప్పాలన్నారు. జిల్లా కలెక్టర్ రైతుల పరిస్థితిని సమీక్షించి కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని కోరారు.



## నాణ్యతప్రమాణాలు పాటిస్తూ త్వరగతిన పాలెం వాగు ప్రాజెక్టు కాలువ పనులను పూర్తి చేయాలి.... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు జిల్లా బ్యూరో :( నంది పత్రిక ) మే 21 : బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ వెంకటాపూర్ మండలంలోని పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కలువ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన గడువులోపు పనులను పూర్తి చేసి నివేదిక సమర్పించాలని, నిర్మాణ పనుల్లో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ ఈ సాయి ప్రసాద్, కాంట్రాక్టర్లు, ఆయా సంబంధిత అధికారులు ఉన్నారు.

# అధికారులు సమన్వయంతో పనిచేసి వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలి



**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

**ప్రణాళిక బద్ధంగా వరదల బారి నుండి ప్రజలను రక్షించాలి.**

**పునరావాస కేంద్రాలు సిద్ధం చేసుకోవాలి.**

**అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి.**

శిథిలావస్థలో ఉన్న గృహాలను గుర్తించి వారిని పునరావాస కేంద్రాల తరలించాలి. గ్రామపంచాయతీ వాహనాలు సిద్ధం చేసుకోవాలి. వర్షాకాలంలో అటవీ ప్రాంతాలలోని అనుమతి లేని జలపాతాలకు పర్యాటకు వెళ్లే కేసులు నమోదు. వరదల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులతో ముందస్తు సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో వర్షాలు, వరదల పై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్ సి.హెచ్. మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల సంపత్ రావు, డీఎస్పీ రవీందర్ లతో కలిసి వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి వరదల వల్ల నష్టం కలగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.

గత సంవత్సరం సాధారణ కంటే ఎక్కువ వర్షాలు కురవడం వల్ల వరదలు వల్ల నష్టం వాటిల్లిందని తెలిపారు. జిల్లాలో ఎక్కువ వాగులు, గోదావరినది ఉండని ఎగువ కురిసిన వర్షాలకు ఉధృతం గా వరదలు సంభవిస్తాయని, జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సూచించారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులు అప్రమత్తంగా ఉండాలని మండలాలలో గత మూడు సంవత్సరాలుగా వర్ష పాతం నమోదైన ప్రాంతాలను గుర్తించి నివేదికలు తప్పులు లేకుండా తయారు చేయాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీ లు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయిలో మొబైల్ టీమ్ ను ఏర్పాటు చేయాలని, గ్రామ స్థాయిలో పంచాయితీ సెక్రటరీలు, ప్రజా ప్రతినిధులు, మహిళా సమాఖ్య సభ్యులు, రేషన్ డీలర్లను, యువతను సమన్వయ పరుస్తూ ప్రణాళిక బద్ధంగా గ్రామాలలో వరద ఉధృతి కి కారణమయ్యే ప్రాంతాలు, గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ఉన్న చెరువులు, కుంటల మత్తడీల వద్ద అడ్డంకులు లేకుండా చూడాలని వరదలు వస్తే నీరు వెళ్లడానికి అడ్డుపడి చెరువులు తెగిపోయే అవకాశం ఉంటుందని అన్నారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ముంపు గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులపైకి నీరు చేరిన మార్గాలలోను, పొంగుతున్న వాగులు దాటకుండా పటిష్ట నియంత్రణకు పోలీస్ సహాయంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. రహదారిపై రవాణా నియంత్రణకు సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పునరావాస కేంద్రాలకు ఏర్పాట్లు చేయాలని, పునరావాస కేంద్రాలలో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని వరదలు సంభవించినప్పుడు ట్రాక్టర్లు, జేసీబీల సేవలను వినియోగించాలని అన్నారు. వరదల సమయంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని గర్భిణీ స్త్రీలు, అత్యవసర చికిత్స పొందుతున్న రోగులను గుర్తించి ముందస్తుగా ఆసుపత్రులకు తరలించాలన్నారు. గోదావరి పరివాహక గ్రామాలలో గోదావరి పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలని ప్రజలను అప్రమత్తం చేయాలని తెలిపారు. హాస్టళ్ల, గురుకుల పాఠశాలల విద్యార్థులకు వర్షాకాలంలో మందులు, ఆహారం, మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో వానాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణకు అవసరమయ్యే మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. పంచాయితీ సెక్రటరీ లు గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇళ్లను, వంగిన విద్యుత్ పోల్స్, అలాగే పడిపోయే దశలో ఉన్న చెట్లు గుర్తించి తొలగించాలని అన్నారు. వరదల ముంపుకు గురైన ప్రాంతాలలో అత్యవసర వైద్య సేవలు అందించాలని, నిరంతరాయంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టి బ్లీచింగ్ చేయాలని తెలిపారు. ఇరిగేషన్ అధికారులు చెరువు కట్టలను పరిశీలించి వరదల సమయంలో తెగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వరదల సమయంలో పశువుల కాపరులు, రైతులు చెరువులు కాలువలు దాటి వెళ్లకుండా ఇంటి వద్దనే ఉండాలని అన్నారు. గ్రామ, మండల, జిల్లా అధికారులు అత్యవసర సేవలకు గాను కార్యస్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. దోమల వ్యాప్తి చెందకుండా ప్రతి గ్రామ పంచాయితీలో ఫాగింగ్ మిషన్లు ఉండాలని ప్రతి రోజు గ్రామ పంచాయితీల్లో ఫాగింగ్ చేయించాలని అన్నారు. నీరు కలుషితం కాకుండా చూడాలని, మంచి నీటి పైపులను పరిశీలించి మరమ్మతులు చేయాలని సూచించారు. ప్రతి చెరువు దగ్గర సైన్ బోర్డు ఏర్పాటు చేయాల చెరువుల స్టోరేజ్ వివరాలను ఎప్పటికప్పుడు పై అధికారులకు తెలియపరవాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. త్రాగునీరు కలుషితం కాకుండా పంచాయితీ రాజ్, ఆర్డబ్ల్యూఎస్ శాఖల సమన్వయంతో పని చేసి నీరు కలుషితం కాకుండా క్లోరో స్కోప్ ద్వారా మంచి నీటి పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రమాద కర రోడ్ల వివరాల నివేదిక అందించాలని అక్కడ సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖ ద్వారా వానాకాలంలో పశువులకు వచ్చే సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మందులు అందుబాటులో ఉంచుకోవాలని వర్షాలు కురిసినప్పుడు పశువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. వర్షాలు కురిసే సమయానికి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సూచించాలని, మత్స్య శాఖ ద్వారా జాలరులను, మత్స్య కారులను ప్రతి గ్రామంలో అందుబాటులో ఉంచాలని అన్నారు. వరదలు సంభవించినప్పుడు వారితో సహాయ చర్యలు చేపట్టాలని, వారికి లైఫ్ జాకెట్లు, తెప్పలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు పక్కన ఉన్న వంగి ఉన్న చెట్టు కొమ్మలను తొలగించాలని, ప్రతి రోజు ఫాగింగ్ చేయించాలని దోమలు లేకుండా, నీరు నిలవ ఉండకుండా చూసుకోవాలని తెలిపారు. విద్యుత్తు శాఖ అధికారులు వర్షాలకు , గాలులు సంభవించే సమయంలో అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థలో ఉన్న కరెంట్ పోల్స్ ను, ట్రాన్స్ఫార్మర్లను గుర్తించాలని, చెట్ల కింద ఉన్న కరెంట్ వైర్లను గుర్తించాలని పంట పొలాల లో , రోడ్లపై కిందకి వేలాడే కరెంట్ వైర్లను గుర్తించి మరమ్మత్తులు చేయాలని, అతి పెద్ద వరదలు సంభవించి కరెంట్ పోతే తిరిగి తక్కువ సమయంలో విద్యుత్ సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మండల స్థాయిలో మండల ప్రత్యేక అధికారులు అన్ని శాఖల అధికారులను సమన్వయ పరుస్తూ సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఎట్టిపరిస్థితుల్లో వరదల వల్ల నష్టం కలగకుండా చూడాలని తెలిపారు. ఈ సమావేశంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్, నేషనల్ హై వే, ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్, విద్యుత్ అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఎం పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ పరిపాలన అధికారులకు పరీక్షలు నిర్వహణ

**మే 25ఆదివారం రోజున పరీక్షలకు హాజరు కావాలి**

**గ్రామ పరిపాలన అధికారిగా పరీక్షలకు హాజరు కానున్న అభ్యర్థులందరూ ( వీఆర్వో / వీఆర్ఏ ) తప్పకుండా నియమాలను పాటించాలి ....**

**అదనపు రెవెన్యూ కలెక్టర్ మహేందర్ జీ.**




ములుగు జిల్లా బ్యూరో( నంది పత్రిక ) మే 21: గతంలో పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలు తిరిగి రెవెన్యూ శాఖలో చేరడానికి ప్రస్తుతం పలు శాఖలో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్ఏలు విఆర్ఓలకు సైతం ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందులైన వారందరికీ గ్రామాలలో ఉద్యోగ విధులు నిర్వహించడానికి అర్హులైన అభ్యర్థులు ఈనెల, మే 25 ఆదివారం రోజున జి పి ఓ పరీక్ష లకు హాజరయ్యే ( వి ఆర్ ఓ/ వీఆర్ఏ ) అభ్యర్థులందరూ తప్పకుండా కింది నియమాలను అనుసరించి పరీక్ష కేంద్రానికి హాజరు కావాలని అన్నారు.

**నియమ నిబంధనలు::** హాల్ టికెట్ పైన పాస్ పోర్ట్ సైజ్ ఫోటో అతికించి ఫోటో పైన ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి సంతకంతో అటెస్టేడ్ చేయించాలి.అభ్యర్థి నామినెల్ రోల్ కోసం తమ వెంట మరొక పాస్ పోర్టు సైజ్ ఫోటో కాపీని తీసుకొని, అట్టి ఫోటో పైన కూడా ప్రస్తుతం పని చేస్తున్న కార్యాలయపు అధికారి యొక్క సంతకంతో అటెస్టేడ్ చేయించి పరీక్షా కేంద్రానికి హాజరు కాగలరు. (మొత్తం రెండు పాస్ ఫోటోలు. ఒకటి హాల్ టికెట్ పైన %c% రెండవది నామినెల్ రోల్ కోసం) ఏవైనా సందేహాలు ఉన్నచో టోల్ ఫ్రీ నెంబర్ 9493716990కి కాల్ చేయగలరనిఈ ప్రకటన ద్వారా తెలిపారు.

## చత్తీస్ ఘడ్ నారాయణపూర్ అడవుల్లో భారీ ఎన్ కౌంటర్..

ములుగు జిల్లా బ్యూరో( నంది పత్రిక )మే 21 చత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ జిల్లాలో భద్రత దళాలు మావోయిస్టు ల మధ్య భారీ ఎన్కౌంటర్ జరిగింది, ఇందులో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. మరి కొంతమందికి గాయాలైనట్లు తెలిసింది. దీంతో ఆపరేషన్ కగార్ తో ఒకరికి కోల్పోయే పరిస్థితుల్లో ఉన్న మావో యిస్టులకు మరో భారీ ఎదురుదెబ్బ తగిలినట్లు తెలుస్తుంది.. ఇవాళ ఉదయం నుండి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో జరుగుతోన్న భీకర ఎదురుకాల్పుల్లో సుమారు 20మంది మావోయిస్టుల ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. అబూజ్‌మడ్ అడవులు, నారాయణ పూర్, దంతెవాడ, బీజాపూర్, కొండగావ్ జిల్లాల పరిధిలో మావో యిస్టులు సంచరిస్తున్నారని సమాచారం మేరకు రంగంలోకి దిగిన డీఆర్జీ జవాన్లు ఇవాళ తెల్లవారు జాము నుంచే కూంబింగ్ ఆపరేషన్ చేపట్టారు. అయితఅా ఛత్తీసగఢ్‌లోని అంబుజమాడ్ నారాయణపూర్ ప్రాంతంలో భీకర ఎన్‌కౌంటర్



# లీగల్ మెట్రాలజీ పై అవగాహన సదస్సు

నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):నంద్యాల రిటైల్ జనరల్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన బరువులు కొలతల ప్రపంచ దినోత్సవం సందర్భంగా ఈ సమావేశాన్ని ప్రెసిడెంట్ అడ్డగాళ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.వినియోగదారుల రక్షణకు సంబంధించిన ముఖ్యమైన విభాగాలలో లీగల్ మెట్రాలజీ ఒక విభాగము. లీగల్ మెట్రాలజీ అంటే కొలతలు బరువులు యొక్క ఖచ్చితత్వాన్ని నిర్ధారించడమే దీని యొక్క ప్రధాన ఉద్దేశం .సరైన బరువులు కొలతలు అందించడమే వినియోగదారుల విశ్వాసాన్ని పెంచడమే ఈ విభాగం యొక్క ముఖ్య ఉద్దేశము. ప్యాకేజీ వస్తువులపై అధిక ధరలు వసూలు చేయకుండా అలాగే ఎమ్మార్పీలు,మార్చకుండా ఒక ఆహార పదార్థం ఎప్పుడు తయారు చేయబడింది, ఎన్ని రోజులు నిల్వ ఉంటుంది, వీటినన్ని చూడడానికే ఈ విభాగము పనిచేస్తుంది. బంగారు దుకాణాలలో ఏర్పడే లాభనష్టాలను గురించి రాళ్ల ఆభరణాలలో బంగారానికి రాళ్లకు వేరువేరుగా తూకం వేస్తున్నార లేదా బంగారం యొక్క స్వఛతేను తెలియపరచడమే లేదా తెలుసుకోవడమే ఈ లింగల్ మెట్రాలజీ .రసీదు బిల్లులో పొందుపరిచినట్టుగా బంగారు గ్రాము ధర ఉందో లేదో గమనించ దానికి, ఎలక్ట్రానిక్ మిషన్ ఖచ్చితమైన బరువు తెలుపుతుందో లేదో గమనించ దానికి, పెట్రోల్ పంప్లో జీరో నుండి కచ్చితంగా వారి వాహనాల్లో డీజిల్ పడుతున్నారా లేదో చూసుకోవడమే ఈ శాఖ యొక్క ముఖ్య ఉద్దేశం .ప్రతి ప్యాకేజీ పైన తయారీదారుని యొక్క చిరునామా, వస్తువు యొక్క పేరు, నికర బరువు, ముద్రించి ఉన్నాయా లేదా గమనించడమే ఈ శాఖ ఉద్దేశం. ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ధర నికర బరువు 14 కేజీల 200 గ్రాములు ఉండవలెను కొనుగోలుదారుల దగ్గర సిలిండర్ పల్సర్ గా తప్పనిసరిగా తూకం వేసి ఇస్తున్నారో లేదో గమనించడము



బియ్యము ధాన్యము విత్తనములు ఎరువులు మరియు సిమెంటు అటువంటి వస్తువులను సంచులు లేకుండా నికరమైన బరువును అందిస్తున్నారో లేదో చూడడం వీరి విభాగం యొక్క ముఖ్య ఉద్దేశం. అలాగే రైతులకు సంబంధించి కొనుగోలుదారుడు రైతుల నుండి ధాన్యమును పంటను కొనుగోలు చేయనప్పుడు నిర్ధారించిన బరువు కన్నా పసిమిక్రింద, మట్టి క్రింద అని చెప్పి మధ్యవర్తిఒక కిలో నుంచి మూడు కిలోల వరకు ధాన్యమును అధికంగా తీసుకొనుట చట్టరీత్యా నేరము. ఇటువంటివన్నీ వినియోగదారులు గమనించి ఏదైనా తప్పులు జరిగిన ఎడల ఈ విభాగానికి తెలియజేసినచో ఆ విభాగము తగిన చర్యలు తీసుకోబడును అని ఈ సమావేశం నందు డిస్ట్రిక్ట్ లీగల్ మెట్రాలజీ ఆఫీసర్ జిల్లాని భాష ,జిల్లా అధికారి అనిత అలాగే డోన్ శాఖ నుంచి కాజా హుస్సేన్ అలాగే వినియోగదారుల తరఫున మన డిస్టిక్ ప్రెసిడెంట్ అయినటువంటి అమీర్ ఈ సమావేశం నందు పాల్గొన్నారు.అనంతరం అధికారులు అధ్యక్షుడు మల్లికార్జున శెట్టిని ఘనంగా సత్కరించారు.ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ అల్లూరయ్య, నాగప్రసాద్, మేడా శ్రీనివాసగుప్త, గెలివిశేకర్, అసోసియేషన్ మెంబర్స్ పాల్గొన్నారు.

## అఖిలభారత కిసాన్ సభ మాజీ ఉపాధ్యక్షులు కొల్లి నాగేశ్వరావు ఐదవ వర్ధంతి



నంద్యాల ప్రతినిధి. మే 21. (నంది పత్రిక ):స్థానిక సిపిఐ కార్యాలయంలో కొల్లి నాగేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించిన అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి సోమన్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే భాస్కర్ ఏఐపిసి పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు మహానంది మండలం సిపిఐ కార్యదర్శి ఘనంగా మీ వాళ్ళు అర్పించడం జరిగింది.పై నాయకులు మాట్లాడుతూ జీవితాంతం రైతుల సంక్షేమం హక్కుల కోసం పోరాడిన కమ్యూనిస్టు నాయకుడు కొల్లి నాగేశ్వరరావు పోలవరం ప్రాజెక్టుకు కొల్లి నాగేశ్వరరావు ఎంతో కృషి చేశారు.సుదీరికాలం జిల్లా పార్టీ కార్యదర్శిగా రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యునిగా పనిచేసే అనేక ప్రజా ఉద్యమాలలో ప్రముఖ పాత్ర వహించారు.అంతర్జాతీయ విధానా సమస్త మౌనం శాంటోపై సుప్రీంకోర్టులో ఆయన చేసిన పోరాటం భారతదేశ రైతులకు ఎనలేని మేలు చేసింది అని కొనియాడారు.ఈ కార్యక్రమములో రైతు సంఘం నాయకులు ఏ వెంకటేశ్వర్లు ఎస్ కే రాముడురైతు సంఘం మహిళ నాయకురాలు సాలమ్మ హేమలత తదితరులు పాల్గొన్నారు.

## పగిలిపోయిన త్రాగునీటి పైపుకు మరమ్మత్తు




అమరాపురం నంది పత్రిక మే 21: మండల పరిధిలోని హేమావతి గ్రామం నందు శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం దగ్గర గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు రోడ్డు మధ్యలో వాహనాలు రాకపోకలతో గుంత ఏర్పడి త్రాగు నీటి పైపులైను పగిలిపోయి నీరు లీకేజీ అవుతున్నందున సమస్య స్థానిక పంచాయతీ కార్యదర్శి నరేష్ బాబు ద ృష్టికి రావడంతో స్పందించి తక్షణమే జెసిబి వాహనంతో వినియోగించి లీకేజీని అరికట్టి రోడ్డు మధ్య ఏర్పడిన గుంతను పూడ్చి పైపులైను మరమ్మత్తు చేయడం జరిగింది. అలానే స్వఛ్ ఆంధ్ర లో భాగంగా పంచాయతీ ప్రజలు ఇంటి ఆవరణంలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఎప్పటికప్పుడు ట్రై సైకిల్ ద్వారా చెత్త సేకరణ జరుగుతుందని బయట బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయడానికి లేదని ఆయన తెలిపారు.

# వర్షాల వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలను అప్రమత్తం చేయాలి

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా**

నంద్యాల క్రైమ్. మే 21 . (నంది పత్రిక ):రెండు రోజులపాటు విస్తారంగా వర్షాలు కురుస్తాయన్న వాతావరణ హెచ్చరిక ద ృశ్య, మరియు రానున్న వర్షాకాలం ద ృష్టిలో ఉంచుకొని నంద్యాల జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని,పోలీస్ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించడంతోపాటు అప్రమత్తతో వ్యవహరించాలని అధికారులను నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు ఎస్పీ కొన్ని సూచనలు చేశారు. భారీ వర్షం లేదా ఈదురుగానుల సమయంలో ప్రజలు స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దు.వర్షం కారణంగా రోడ్లపై నీరు నిలుచున్న ప్రదేశాలలో , రోడ్డు పక్కన కాలువలో నీరు పైకి ప్రవహించే ప్రదేశాలలో ప్రజలు అప్రమత్తలతో వ్యవహరించాలి.ముఖ్యంగా మట్టి మిద్దెలలో ఉన్న వారు శిథిలావస్థకు చేరుకున్న ఇళ్లలో ఉన్నవారు అప్రమత్తంగా ఉండాలి. వర్షం పడే సమయంలో సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి.చెరువులు, కుంటలు, నదులు, కాలువలు మరియు ఇతర జలాశయాలను నిరంతరం పోలీసు అధికారులు పర్యవేక్షించాలి.ప్రమాదకర స్థాయిలో నీరు ఉన్న ప్రదేశాలలో, లోతును సూచించే మరియు ప్రమాదం గురించి హెచ్చరించే బోర్డులను ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాటు చేయాలి ఉదాహరణకు, "లోతుగా ఉంది, దయచేసి దూరంగా



ఉండండి", "ఈత కొట్టడం నిషేధం", "పిల్లలు లోపలికి అనుమతించబడరు" వంటి సంకేతాలు ఉపయోగించాలన్నారు.గ్రామ ప్రజలతో సమావేశాలు ఏర్పాటు చేసి ఉద ృతంగా ప్రవహించే కాలువల వద్దకు పిల్లలు వెళ్లకుండా చూడాల్సిన ఆవశ్యకతను వివరించి నీటిలో దిగడం వల్ల కలిగే ప్రమాదాల గురించి అవగాహన కల్పించాలన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను నీటి వనరుల దగ్గరకు వెళ్లకుండా చూసుకోవాలని, ముఖ్యంగా వర్షాలు పడుతున్నప్పుడు లేదా నీటిమట్టాలు ఎక్కువగా ఉన్నప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లాలో కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్న ప్రాంతాలు, కట్టలు బలహీనంగా ఉన్న ప్రదేశాలు, మరియు చరిత్రలో వరదలు వచ్చిన ప్రాంతాలను గుర్తించి ఇతర శాఖల సమన్వయంతో ప్రజలను అప్రమత్తం చేయాలి.నిరంతరం ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏదైనా కాలువలు ప్రమాదకర స్థాయిలో ఉంటే లేదా వరదలు వచ్చే అవకాశం ఉంటే, వెంటనే సంబంధిత స్థానిక పరిపాలనాధికారులకు అధికారులు, పోలీసు, రెవెన్యూ అధికారులు సమాచారం తెలియజేయాలని కోరారు. వర్షాకాలంలో వరదలు వచ్చే అవకాశం ఉంటే, గ్రామస్తులకు ముందస్తు హెచ్చరికలు అందించడానికి ఏర్పాట్లు చేయాలని (ఉదాహరణకు, మైకులు, మొబైల్ సందేశాలు) చెప్పారు. ప్రజలను తరలించాల్సిన అవసరం ఏర్పడితే, సురక్షితమైన ఎత్తైన ప్రదేశాలను ముందుగానే గుర్తించా లన్నారు. వర్షాకాలంలో ప్రజల భద్రతకు సంబంధించి జిల్లా పోలీసు యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తుండాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశించారు.

## నంద్యాల టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ వాటర్ కూలర్ వితరణ



నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):నంద్యాల పట్టణంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ కు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరఫున వాటర్ కూలర్ ను వితరణగా అందించారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రెంటాల మారుతి కుమార్ టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ విజ్ఞప్తి మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్కు వాటర్ కూలర్ ను అందజేశారు. సిఐ ఇస్మాయిల్ మాట్లాడుతూ ముందుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కి, వైస్ చైర్మన్ కి ధన్యవాదాలు తెలిపారు. వాటర్ కూలర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బందితోపాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మరియు సెవెన్ హిల్స్ హాస్పిటల్స్ అధినేత రెంటాల మారుతి కుమార్ మాట్లాడుతూ నంద్యాల ప్రజలకు రక్షణ కల్పిస్తున్న పోలీసులకు ఉపయోగపడుతుదని వాటర్ కూలర్ ను అందించామన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలకు ఉపయోగపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సురేంద్ర శర్మ, తదితరులు పాల్గొన్నారు

## సమర్థవంతమైన నాయకునికి సముచిత స్థానం కల్పించడం శుభపరిణామం

**మండల టీడీపీ కార్యకర్తలు, నాయకులు,ప్రజానికం మరియు అభిమానులు**

మర్రిపాడు మే 21 నంది పత్రిక : ఒక వ్యక్తి యొక్క నడవడికను బట్టి తాను చేసే సేవలను బట్టి ఆయన యొక్క అర్హతను బట్టి పదవులు వరించడం అతి తక్కువ మందికి మాత్రమే చూస్తూ ఉంటాం.. అందులో ఒకరు మర్రిపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆరికట్ల జనార్దన్ నాయుడు అని చెప్పుకోవడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు. నందమూరి తారక రామారావు యొక్క ప్రజాసేవ ద ృక్పథాన్ని ఆయన యొక్క అడుగుజాడలను ఆచరిస్తూ పార్టీ సిద్ధాంతాలను ముందుకు నడిపే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు యొక్క నడవడికను మెచ్చి తెలుగుదేశం పార్టీలో సామాన్య కార్యకర్తలా తన రాజకీయ ప్రస్థానం మొదలై నాయకుడిగా అంచలంచలుగా ఎదుగుతూ మండల పార్టీ పగ్గాలను చేతపట్టి ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా.. సమస్యలకు అదరక బెదరక కఠోర సంకల్పంతో పార్టీని ముందుకు నడిపించుకుంటూ.. కార్యకర్తలు నాయకులు అందర్నీ కలుపుకుపోతూ పార్టీని మండల స్థాయిగా బలపరిచి ఇటీవల జరిగిన ఎన్నికలలో ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి యొక్క గెలుపుకు ప్రముఖ పాత్ర పోషించి తమ సత్తా చాటి చూపారు.. అంతటి సమర్థవంతమైన నాయకుడికి సమర్థత స్థానం కల్పించే దిశగా ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ పదవిని కైవసం చేయడం శుభ పరిణామమని..మున్ముందు పార్టీ యొక్క మనుగడను జిల్లా వ్యాప్తంగా అభివ ృద్ధి పథంలో ముందుకు సాగే దిశగా ఆయన యొక్క ఆలోచన వైఖరి మెరుగుపరచుకునేందుకు ఇది ఒక చక్కటి అవకాశం అని మండల ప్రజానికం ఆయన యొక్క అభిమానులు ఆయనకు అభినందనల వర్షం కురిపిస్తున్నారు.



## అమరాపురం కేజీబీవీ విద్యార్థిని అభినందించిన మంత్రి నారా లోకేష్



అమరాపురం నంది పత్రిక మే 21: మండల పరిధిలోని హలుకూరు కేజీబీవీ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసించిన కళ్యాణదుర్గం నియోజకవర్గం కుందుర్పి మండలం నిజవల్లి గ్రామానికి చెందిన ఈరక్క చిత్తయ్యల కుమార్తె జి అక్షిత అమరాపురం మండలంలో పదవ తరగతి ఫలితాల్లో 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి, మండల టాపర్గా ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే. ఈ విషయమై రాష్ట్ర విద్యా శాఖ మంత్రి విద్యార్థిని జి అక్షితను అభినందించినట్లు కేజీబీవీ ప్రిన్సిపాల్ శోభారాణి ఓ ప్రకటనలో తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు కేజీబీవీ అమరాపురం విద్యార్థిని జి.అక్షిత 2025, 10 వ తరగతి పరీక్షలలో ప్రతిభ కనపరిచినందుకు విద్యాశాఖామంత్రి నారా లోకేష్ చేతులమీదుగా ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం లో షైనింగ్ స్టార్ అవార్డ్ అందుకుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కేజీబీవీ పాఠశాలలో రెండవ ర్యాంక్ సాధించినందుకు ఈ అవార్డ్ దక్కినట్లు వారు తెలిపారు. అనంతరం అమరాపురం కేజీబీవీ ప్రిన్సిపాల్ మరియు స్టాఫ్ ను ప్రశంసించినట్లు ప్రిన్సిపల్ శోభారాణి తెలిపారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల.జనార్దన్ నాయుడు కు సముచిత సత్కారం.

**పడమటినాయుడుపల్లి గ్రామ టిడిపి నాయకులు.**

మర్రిపాడు మే 21 నంది పత్రిక:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆశీస్సులతో ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఆరికట్ల.జనార్దన్ నాయుడు ను టీడీపీ అధిష్టానం నిర?యించడంతో బుధవారం పడమటి నాయుడు పల్లి టిడిపి నాయకులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అరికట్ల.జనార్దన్ నాయుడు స్వగ ృహంలో ఆయనకు పడచల శ్రీనివాసులు యాదవ్,మన్నే కొండారెడ్డి, వనం పెంచలయ్య,, మేకల శేఖర్ పూల మాల వేసి దుస్సాలువతో సముచితరీతిలో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.తెలుగుదేశం పార్టీ పట్ల అంకితభావం. అధినేత చంద్రబాబునాయుడుమాటను జవదాటని నైజం. అన్నింటికి మించి తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో వున్నప్పుడు మర్రిపాడు సారద్య బాధ్యతలను భుజానికెత్తుకుని కార్యకర్తల్లో మనోధైర్యాన్ని నింపి, క్రమశిక్షణగల నాయకుడిగా మండలంలో గుర్తింపు పొందిన ఆరికట్ల జనార్దన్ నాయుడు ఇంకా ఉన్న త పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



# అందరి జీవితాల్లో యోగా భాగం కావాలి







**జూన్ 21 వరకు జిల్లాలో నెల పాటు**
**యోగాంధ్ర ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు**
**జూన్ 21 వ తేదీన పెద్ద ఎత్తున యోగా దినోత్సవం నిర్వహణ**
**నగరంలోని ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**
**యోగాసనాలను వేయించిన శిక్షకులు**

కర్నూలు, నంది పత్రిక.......యోగా అందరి జీవితాల్లో భాగం కావాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం నగరంలోని ఇండోర్ స్టేడియం లో యోగాంధ్ర క్యాంపెయిన్ కు శ్రీకారం చుడుతూ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. యోగా శిక్షకులచే యోగాసనాలు అభ్యాసం చేయించారు..జిల్లా కలెక్టర్, నగర మేయర్, ఎస్పీ, ఇతర అధికారులు యోగాసనాలు వేశారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి 69వ సమావేశంలో 2014 సెప్టెంబర్ లో గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారు జూన్ 21వ తేదీన అంతర్జాతీయ దినోత్సవం జరపాల్సిందిగా ప్రతిపాదించారని, ఈ ప్రతిపాదనను 177 దేశాలు ఆమోదించడం జరిగిందన్నారు.. 2015 సంవత్సరం నుండి ప్రతి ఏటా జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు ..యోగా వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలపై ఈ రోజు నుంచి నెలరోజులపాటు విస్తృతంగా అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. జూన్ 21 వ తేదీన వైజాగ్ లో 5 లక్షల మందితో జరిగే యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి పాల్గొంటున్నారని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగా ప్రయోజనాలు పొందాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు.. యోగాంధ్ర క్యాంపెయిన్ ను ప్రారంభిస్తూ, ఈరోజు యోగాంధ్ర- కర్టెన్ రైజర్ కార్యక్రమం నిర్వహించుకుంటున్నామన్నారు..జిల్లాలో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. మే 21 నుండి 27 వరకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించి వారికి ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుందన్నారు..మే 28 నుండి జూన్ 3 వరకు మండల స్థాయిలో మాస్టర్ ట్రైనర్ లకు శిక్షణ, జూన్ 4 వ తేది నుండి 16 వ తేదీ వరకు గ్రామ/వార్డు స్థాయిలో శిక్షణ కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మే 27 వ తేది మాస్ ర్యాలీ, మే 28 వ తేదీన మండల స్థాయిలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజలతో ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన రంగోలి పోటీలను నిర్వహిస్తామని, జూన్ 18, 19 తేదీల్లో పాఠశాలల్లో, కళాశాలలో, యూనివర్సిటీ లలో యోగా కు సంబంధించిన పాటల పోటీలు, యోగా పెయింటింగ్ పోటీలు, యోగా వ్యాస రచన పోటీలు నిర్వహించబడతాయని, ఈ విధంగా ఈ నెల మొత్తం కార్యక్రమాలను ప్లాన్ చేయడం జరిగిందని కలెక్టర్ వివరించారు...యోగా వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, ప్రజలందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగ స్వాములు కావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు..నగర మేయర్ బి.వై.రామయ్య మాట్లాడుతూ ఆరోగ్య భారతదేశం ఉండాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి యోగ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకం అని తెలిపారు.. జీవనశైలిలో యోగా చాలా ముఖ్యమన్నారు.. పాఠశాలల్లో కూడా యోగా క్లాస్ ను ప్రారంభిస్తే బాగుంటుందని సూచించారు.. యోగా వల్ల ఆరోగ్యంతో పాటు, చదువుల్లో, ఆటల్లో, అన్నింటిలోనూ చురుకుగా ఉండవచ్చని తెలిపారు. అందరూ యోగాను భాగం చేసుకోవాలని సూచించారు.. జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య మాట్లాడుతూ మే 21 నుండి జూన్ 21 వ తేదీ వరకు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాల షెడ్యూలు ను ప్రకటించారు.. ఈ నెలంతా జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు యోగాంధ్ర క్యాంపెయిన్ కార్యక్రమాలను నిర్వహిస్తామని పేర్కొన్నారు. యోగా కార్యక్రమాల్లో పాల్గొనే వారు యాప్ లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. యోగా వల్ల మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని, ఒత్తిడి తగ్గి ప్రశాంతత లభిస్తుందని జాయింట్ కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం యోగాసనాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.అంతకుముందు యోగాంధ్ర క్యాంపెయిన్ లో భాగంగా నగరం లోని టౌన్ మోడల్ హైస్కూల్ లో యోగా ఉత్సవాలకు సంబంధించిన బెలూన్ ను కలెక్టర్, ఎస్పీ, జాయింట్ కలెక్టర్ ఎగురవేశారు..కార్యక్రమంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, నగర మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, డి ఆర్వో వెంకట నారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్,డిఎంహెచ్వో శాంతి కళ, ఆయుష్ శాఖ డా.ప్రసాద్, యోగా అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి అవినాష్, యోగా శిక్షకులు మునిస్వామి, విజయ్ కుమార్, డా.ముంతాజ్ బేగం, గౌరీ, జిల్లా అధికారులు, అభ్యాసకులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు..

## కర్నూలు ప్రభుత్వ సర్వజన ఈఎన్‌టీ ఒపి విభాగంలో సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గది ప్రారంభం

### ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె. వెంకటేశ్వర్లు,



కర్నూలు నంది పత్రిక....... కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఈఎన్‌టీ ఒపి విభాగంలో వినికిడి లోపాన్ని గుర్తించే పరికరాలను సౌండ్ ప్రూఫ్ బేరా పరీక్ష గదికి అన్ని మరమ్మత్తులు పూర్తిచేసి ఈరోజు ప్రారంభించడం జరిగిందని అన్నారు. బేరా పరీక్ష ద్వారా పేషెంట్లకు వినికిడి లోపాన్ని గుర్తించి, సమస్య తీవ్రత ఆధారంగా సర్జరీలు నిర్వహిస్తారని అన్నారు. ఆసుపత్రిలో బెరా టెస్ట్ ద్వారా సదరం కేసులు మరియు వినికిడి లోపం, శ్రవణ నాడి రుగ్మతలు మరియు వినికిడిని ప్రభావితం చేసే ఇతర నాడీ సంబంధిత పరిస్థితులను నిర్ధారించడంలో సహాయపడుతుంది అని అన్నారు.సదరం సర్టిఫికేట్లు వంటి వైకల్య ధృవపత్రాల ఖచ్చితత్వం మరియు సమగ్రతను నిర్ధారించడంలో బెరా ఒక విలువైన పరీక్షా అని అన్నారు .ఈ కార్యక్రమానికి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, ఈఎన్టి హెచ్ ఓ డి, డా.వీర కుమార్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివ బాల నగాంజన్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరములు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి.

### జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య



కర్నూలు నంది పత్రిక.. 18 సంవత్సరములు నిండిన యువత ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కానారేన్స్ హాలులో పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులతో జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ 18సంవత్సరములు నిండిన యువత ను మరియు ట్రాన్స్ జెండర్స్ ను గుర్తించి ఫామ్ 6 ద్వారా ఓటు నమోదు చేసుకునేలా చూడాలని పాణ్యం నియోజకవర్గ పొలిటికల్ పార్టీ ప్రతినిధులకు జాయింట్ కలెక్టర్ సూచించారు. ఇప్పటివరకు పాణ్యం నియోజకవర్గంలో 1177 డూప్లికేట్ ఓట్లను గుర్తించి తొలగించడం జరిగిందన్నారు. దాదాపు 500 నూతన ఓటర్లను నమోదు చేయడం జరిగిందని అన్నారు.నియోజకవర్గంలో 1200 ఓట్లు దాటి ఉన్నటువంటి పోలింగ్ స్టేషన్లను గుర్తించి, అదనముగా ఉన్న ఓటర్లను ఫార్మ్ 8 ద్వారా ఇతర పోలింగ్ స్టేషనులకు బదిలీ చేయడం జరుగుతుందన్నారు. ఓటరు నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని తెలియజేశారు. ప్రతి సంవత్సరం నవంబర్, డిసెంబర్, జనవరి, మాసాలలో ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. వివాహం చేసుకొని వెళ్లిన మహిళలు, ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, వలసలు వెళ్లినవారు తమ ఓటును బదిలీ చేసుకోవచ్చు అని జాయింట్ కలెక్టర్ తెలియజేశారు.పొలిటికల్ పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో బిఎల్వోలు సక్రమంగా విధులు నిర్వహించేలా చూడాలని, బి ఎల్ వో లు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లు వెరిఫికేషన్ జరిపి డూప్లికేట్ ఓట్లను తొలగించేలా చర్యలు తీసుకోవాలని, నియోజకవర్గంలోని ట్రాన్స్ జెండర్స్ గుర్తించి వారికి ఓటు హక్కు కల్పించాలని, జాయింట్ కలెక్టర్ ని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ప్రతినిధి మంజునాథ్, బీఎస్పీ పార్టీ ప్రతినిధి రామశేషయ్య, బిజెపి పార్టీ ప్రతినిధి నాగరాజు, సిపిఎం పార్టీ ప్రతినిధి రామకృష?, ఐ ఎన్ సి పార్టీ ప్రతినిధి ఎస్ రజాక్ వల్లి, కల్లూరు తహశీల్దార్ ఆంజనేయులు, పాణ్యం తహశీల్దార్ నరేంద్ర నాథ్ రెడ్డి, గడివేముల తహశీల్దార్ వెంకటరమణ, ఓర్వకల్లు డిప్యూటీ తహశీల్దార్ రాజేష్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జి అనురాధ, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన జీవనానికి యోగా దోహదపడుతుంది



**యోగా ప్రాధాన్యతను తెలిపేందుకే లియోగాంధ్ర**
**యోగ ప్రతీ ఒక్కరి జీవితంలో భాగం కావాలి- జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి**
**'యోగాంధ్ర' యాప్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్**
**నెలరోజులపాటు నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి శ్రీకారం**
**కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్**






ఏలూరు, చీఫ్ బ్యూరోమే, 21 నంది పత్రిక యోగా మెరుగైన జీవనానికి దోహద పడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అన్నారు. స్థానిక వట్లూరు టిటిడిసి లో బుధవారం ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి యోగా ఓరియెంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ, జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ప్రాముఖ్యతపై ప్రజలలో అవగాహన పెంచేందుకు 'యోగాంధ్ర' కార్యక్రమం దోహదపడుతుందన్నారు. జూన్, 21 యోగా దినోత్సవం పురస్కరించుకుని మే, 21 నుండి జూన్, 21 వతేదీ వరకు నెల రోజులపాటు యోగా మాసంగా పాటిస్తూ, యోగసాధనపై జిల్లా స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు కోట్ల మంది యోగాలో ప్రవేశంతో అవగాహన, శిక్షణ కల్పించబడుతుందన్నారు. యోగా పై శిక్షకులు అందిస్తున్న శిక్షణను అందిపుచ్చుకోవాలన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరి నిత్యా జీవితంలో యోగా ఒక భాగం కావాలని, తద్వారా ఆరోగ్యకరమైన మంచి జీవన విధానం అలవడుతుందన్నారు. యోగా వలన ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. మన భారతీయ సంస్కృతిలో యోగా ఒక భాగమని, ప్రతీ ఒక్కరూ యోగా ను అభ్యసించవలసిన అవసరం ఉందన్నారు. జూన్, 21న జరిగే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమానికి భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన రాష్ట్రానికి రావడం ఆనందదాయకమన్నారు. జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి మాట్లాడుతూ ప్రతీ మండలంలో మాస్టర్ ట్రైనర్ల ద్వారా యోగా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం మండల స్థాయిలో తదుపరి వారం గ్రామ స్థాయిలో కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. యోగా ప్రాముఖ్యతను విస్తృతం చేసేందుకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 'యోగాంధ్ర' కార్యక్రమం నిర్వహణలో భాగంగా రూపొందించిన యాప్ ను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ యాప్ లో అందరూ నమోదై ఉపయోగించుకోవాలని సూచించారు.వేముల ధర్మారావు ఆధ్వర్యంలో యోగా శిక్షణా కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ఆయుష్ ఆర్ డిడి లక్ష్మి సుభద్ర, డిఆర్డిఏ పీడీ ఆర్. విజయరాజు, జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఎల్డిఎం డి. నీలాద్రి, ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ఈ త్రినాధబాబు, జిల్లా మైనారిటీల సంక్షేమ అధికారి ఎం. ఎస్. కృపావరం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మాలిని, పౌర సరఫరా సంస్థ జిల్లా మేనేజర్ శివరామమూర్తి, డిపిఓ కె. అనురాధ, డిసిఓ ఏ . శ్రీనివాస్, తహసీల్దార్ శేషగిరిరావు, ఐసిడిఎస్ పీడీ శారద, బిసి సంక్షేమ శాఖాధికారి నాగరాణి, డిఎస్డిఓ శ్రీనివాస్, డిసిపి ఓ సూర్యచక్రవేణి లతో పాటు యోగా శిక్షకులు జి. విజయలక్ష్మి, సిహెచ్. శివ, కె. వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## ఆత్మకూరు నియోజకవర్గ టీడీపీ మినీ మహానాడు ను జయప్రదం చేయండి

### ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ ఆరికట్లజనార్ధన్ నాయుడు



మర్రిపాడు మే 21 నంది పత్రిక : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్ర దేవాదాయ, ధర్మదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆత్మకూరు నియోజకవర్గ స్థాయిలో నేడు మినీ మహానాడు ఏఎంసీ సమదాయంలో నిర్వహించబడునని.. ఈ కార్యక్రమానికి మర్రిపాడు మండల పరిధిలోని బూత్ స్థాయి, యూనిట్ స్థాయి, క్లస్టర్ స్థాయి,కన్వీనర్లు, కో-కన్వీనర్లు,కుటుంబ సాధికార సారథులు, గ్రామ, వార్డు, మండల స్థాయి కార్యవర్గం, తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యులు హాజరు అవ్వాలని అదేవిధంగా పాల్గొనేవారు పసుపు రంగు షర్టు ధరించి తప్పనిసరిగా 2024%--%26 టీడీపీ సభ్యత్వ గుర్తింపు కార్డు తీసుకుని రావాలని ఆత్మకూరు మార్కెటింగ్ చైర్మన్ ఆరికట్ల జనార్ధన్ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

## కామన్ యోగా ప్రోటోకాల్ పోస్టర్ ఆవిష్కరణ

కడప, చీఫ్ బ్యూరో మే 21 నంది పత్రిక11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం, యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో "కామన్ యోగా ప్రోటోకాల్" పోస్టర్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ లు ఆవిష్కృతం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మన జీవితాన్ని మనమే ఆరోగ్యంగా తీర్చి దిద్దుకోవాలి ఇందుకు ఉపకరించే విద్య యోగా విద్య అన్నారు. మనిషి వ్యక్తిత్వ వికాసానికి, శారీరక, మానసిక ఎదుగుదలకు యోగ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ డిప్యూటీ డైరెక్టర్( ఆర్ డి డి ) డా. శేఖర్ రాజు, సీనియర్ మెడికల్ ఆఫీసర్( ఎస్ ఎం ఓ ) డా. మురళి బాబు, డా.రామ్మూర్తి , యోగా తెరపిస్ట్ పెంచల ప్రసాద్, డా రంగనాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి తప్పిన పెను ప్రమాదం.. హెలికాప్టర్ అత్యవసర ల్యాండింగ్!



### హెలికాప్టర్ వాతావరణ శాఖ సూచన మేరకు అత్యవసరగా కోదాడలో ల్యాండింగ్

హైదరాబాద్ న్యూస్ టుడే ( నంది పత్రిక) మే 21 : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రయాణిస్తున్న హెలికాప్టర్ కోదాడలో ఎమర్జెన్సీ ల్యాండింగ్ అయింది. హుజూర్ నగర్ (మం) మేళ్లచెరువులో ల్యాండ్ కావాల్సిన హెలికాప్టర్ వాతావరణ శాఖ సూచన మేరకు అత్యవసరగా కోదాడలో ల్యాండింగ్ అయింది. వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ అయినట్టు తెలిసింది. వివరాల ప్రకారం.. మంత్రి ఉత్తమ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. హుజూర్‌నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా.. వాతావరణశాఖ అధికారుల సూచన మేరకు అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో పైలట్ అప్రమత్తమయ్యారు. దీంతో, అత్యవసరంగా ల్యాండ్ చేశారు. అనంతరం, మంత్రి ఉత్తమ్ కుమార్.. కోదాడ నుంచి హుజూర్ నగర్‌కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు.

# నూజివీడులో ఈనెల 22న నిర్వహించే జిల్లాస్థాయి మినీ మహానాడు విజయవంతం చేయండి





### మినీ మహానాడుకు పెద్దఎత్తున తరలి రావాలి
### మినీ మహానాడుకు విస్తృత ఏర్పాట్లు

రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి నూజివీడు చీఫ్ బ్యూరో:మే:21: నంది పత్రిక ఏలూరు జిల్లా స్థాయిలో ఈనెల 22వ తేదీన జరిగే మినీ మహానాడు ఏర్పాట్లపై నూజివీడు మంత్రి క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ జిల్లా స్థాయిలో నూజివీడు పట్టణంలో నూజివీడు అగ్రికల్చర్ మార్కెట్ యార్డులో జరిగే మినీ మహానాడుకు కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావలన్నారు. మినీ మహానాడు ఏర్పాట్లు కూటమి నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి విజయవంతంచేయాలన్నారు. మహానాడుకు వచ్చే కార్యకర్తలకు భోజన, మంచినీటి ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని మంత్రి సూచించారు.జిల్లాలో 7 నియోజకవర్గాల నుండి వచ్చే తెలుగుదేశం కార్యకర్తలకు మంచి ఆతిథ్యం ఇవ్వాలని నాయకులకు మంత్రి సూచించారు. జిల్లా స్థాయి మినీ మహానాడుకు మండల అధ్యక్షులు, గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ కమిటి, క్లస్టర్ అధ్యక్షులు అందరూ కలిసి సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలన్నారు, ఈ మహానాడు కార్యక్రమంలో నూజివీడు నియోజకవర్గ అభివృద్ధికి, ప్రజల సంక్షేమ,అభివృద్ధికి కావలసిన అవసరాలు డిమాండ్స్ చర్చించాలని నాయకులకు ఆయన సూచించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుల ఆదేశాల మేరకు 95 శాతం గ్రామ,పట్టణ, మండల పార్టీ నాయకుల ఎంపిక జరిగిందన్నారు, మెజారిటీ కార్యకర్తలు నిర?యమే అంతిమ నిర?యం వారి నిర?యం మేరకు కమిటీ నాయకుల నియామకం జరుగుతుందన్నారు.కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ప్రముఖ బహుళ జాతి సంస్థలు రాష్ట్రంలో లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టాయని తద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి సుమారు 20 లక్షల నియామకాలు జరుతున్నాయన్నారు.కూటమి ప్రభుత్వం లో అన్ని వర్గాలు ప్రజలు ఎంతో సంతృప్తితో ఉన్నారన్నారు, రైతుల సమస్యలను ఇప్పటికే కేబినెట్లో చర్చించామని రైతులను మామిడి రైతులను అన్ని విధాలుగా అదుకుంటామన్నారు, రాష్ట్ర జిడిపి పెంచడానికి హార్టికల్చర్ అభివృద్ధి చేస్తున్నామన్నారు, రైతుల సహాయం కోసం అనేక తీర్మానాలు మినీ మహానాడులో తీసుకొస్తామన్నారు., జూన్ 21న యోగా డే విశాఖపట్నం లో సుమారు 5 లక్షల మందితో జరుగునని దానికి ప్రధాని నరేంద్రమోడీ ప్రత్యేక అతిథిగా పాల్గొంటారని అన్నారు, యోగ మన దేశ సంపదని మనదేశం ప్రపంచానికి అందించిన వరం అన్నారు, సుమారు 170 దేశాల్లో యోగా నిర్వహిస్తున్నారన్నారు, రాష్ట్రంలో సుమారు 2 కోట్ల మంది ప్రజలు యోగాలో పాల్గొంటారన్నారు,ట్రిబుల్ ఐటి,లో గొప్ప మెగా యోగా ప్రదర్శన త్వరలో చేపడతామన్నారు, గతంలో దెబ్బతిన్న పెద్దచెర్వు గట్టు మరమ్మతులు త్వరలో చేపడతామన్నారు,కూటమి ప్రభుత్వంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతులకు నగదు జమ చేస్తున్నామన్నారు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతుల పక్షపాతి అని రైతు సంక్షేమానికి అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చామన్నారు,రైతుల అభివృద్ధికి సాంకేతికను జోడించి ఒక్కొక్క నియోజకవర్గానికి ప్రభుత్వం సబ్సిడి పై ఒక డ్రోన్ రైతులకు అందిస్తుందన్నారు, గురువారం జరిగే మినీ మహానాడుకు తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దుర్గాప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్ పి,సత్యనారాయణ, ఎ, చందు, డీలారం, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

## యోగ ఒక ఆధ్యాత్మిక సాధన శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తుంది జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాజు





భీమవరంచీఫ్ బ్యూరో: మే 21, నంది పత్రిక. యోగా ఆరోగ్యవంతమైన నవసమాజ నిర్మాణానికి దోహదపడుతుందని ప్రతి ఒక్కరూ యోగాకు కొంత సమయం కేటాయించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారులి ... బుధవారం భీమవరం కాస్మోపాలిటన్ క్లబ్ ఆడిటోరియంలో జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం "యోగాంధ్ర-2025" అనే పేరుతో రాష్ట్రవ్యాప్త యోగా ప్రచారాన్ని ప్రారంభించిందని దీనిలో భాగంగా యోగ కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరు ప్రారంభించారు. ఈ మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు జరిగే యోగాంధ్ర-2025 కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు. జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంటు ఆఫ్ పోలీసు అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా అందరితో కలిసి యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లా, మండల, గ్రామస్థాయిలో యోగపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. యోగ ఒక ఆధ్యాత్మిక సాధన అని, ఇది శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని పెంపొందించడానికి సహాయ పడుతుందన్నారు. యోగాతో శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని యోగా అభ్యాసనపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని కోరారు. యోగాతో శారీరక శ్రమ మాత్రమే కాదని, శ్వాస వ్యాయామాలతో కూడుకుని అందరిలో ఉన్నటువంటి ఒత్తిడిని ఆందోళనను తగ్గిస్తుందన్నారు. క్రమంతప్పకుండా యోగా సాధన చేసి ఆరోగ్యమైన, ఆనందకరమైన జీవితాన్ని పొందాలని అన్నారు. యోగాకు భారత ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు చాలా విశిష్టమైన స్థానాన్ని ఇస్తున్నారని పేర్కొన్నారు. ఈ రోజుల్లో పిల్లల నుండి పెద్దవారు వరకు అనేక రకముల ఒత్తిడిలకు గురి అవుతున్నారని దీని నుండి మనం మనల్ని కాపాడు కోవాలంటే యోగాను ప్రతి ఒక్కరూ రోజువారి చర్యలో భాగంగా ఆచరించాలన్నారు. ఇది ఒక్కరోజు కార్యక్రమం కాదని ఇది నిరంతరం ప్రక్రియ అని ప్రతి ఒక్కరూ యోగాకు రోజులో కొంత సమయం కేటాయించాలని మన ఆరోగ్యానికి మనమే అత్యంత బాధ్యత తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి అన్నారు. ఈ సందరరేగా ఉప్పలపాటి వెంకటేశ్వర రాజు, చిక్కాల అంబికలు ఈ యోగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి వివిధ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానంపై పూర్తి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి యం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, డియల్డివో వై.దోసిరెడ్డి , డిఇవో ఇ.నారాయణ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, కాస్మోపాలిటన్ క్లబ్ ప్రతినిధులు, మహిళలు, పట్టణ ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాతో ఆరోగ్య యోగం...!!



### యోగా దినచర్యలో భాగస్వామ్యం కావాలి
### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### కడపలో ఉత్సాహవంతంగా ప్రారంభమైన 11వ ప్రపంచ యోగా దినోత్సవ వేడుకల కర్టెన్ రైసర్ కార్యక్రమం



కడప, చీఫ్ బ్యూరో మే 21: నంది పత్రికయోగా తోనే.. సర్వ మానవాళికి ఆరోగ్య యోగం సిద్ధిస్తుందని.. దైనందిన జీవితంలో యోగా భాగస్వామ్యం కావాలని.. జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పిలుపునిచ్చారు. జూన్ 21న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని.. బుధవారం కడప ఇండోర్ స్టేడియం నందు కర్టెన్ రైసర్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, జేసీ అదితిసింగ్.లు హాజరయ్యారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా "యోగా మంత్" నేటి నుంచి మొదలైందన్నారు. "యోగాంధ్ర క్యాంపెన్ -2025" లో భాగంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న ఈ మాసోత్సవాల్లో.. యోగా చేయడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను విశదీకరిస్తూ.. యోగా పై అవగాహన కల్పించడం జరుగుతుంది. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమంలో జూన్ 21న విశాఖలో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో మే 21వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు యోగాంధ్ర 2025 క్యాంపెయిన్ ను నెల రోజులపాటు "యోగా మంత్" గా నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఒక యాప్ ని కూడా ప్రారంభించడం జరిగిందని, ఆ యాప్ లో అందరూ రిజిస్టర్ కూడా కావచ్చున్నారు. ప్రజలంతా పెద్ద ఎత్తున ఈ యాప్ ని ఉపయోగించాలన్నారు. ఈరోజు నుంచి జిల్లా యంత్రాంగం, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరారు.ప్రాచీనకాలం నుండి యోగా సాధనతో.. ఎందరో మునులు, ఎలీలీషులు, యోగులు తపోనిష్ట సమయంలో.. అనారోగ్యాలు దరిచేరకుండా యోగాసనాలు, ప్రాణాయామాలు చేస్తూ సంపూర? ఆరోగ్యాన్ని తమ సొంతం చేసుకున్నారని గుర్తు చేశారు. మానసిక సమస్యలకు, శారీరక రుగ్మతలకు యోగ మంచి ఫలితాలు ఇస్తుందన్నారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ... 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందరరేగా ప్రతి ఒక్కరూ యోగాసనాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యోగా ఆసనాలు వేయడం ద్వారా.. క్రమశిక్షణ, మెరుగైన జీవన విధానం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగం చేసుకోవాలని, యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలన్నారు. జేసీ అదితిసింగ్ మాట్లాడుతూ.. నేటి ఉరుకులు, పరుగుల జీవనంలో.. చదువులు, ఇళ్లలో పనులు, ఆఫీసుల్లో ఒత్తిళ్ల కారణంగా ఎంతో మంది అనేక శారీరక, మానసిక ఆరోగ్య రుగ్మతలను ఎదుర్కొంటున్నారన్నారు. వీటన్నింటినీ జయించి సంపూర? ఆరోగ్యాన్నిచ్చే సులభతరమైన ఆరోగ్య సూత్రం యోగా మాత్రమే అన్నారు. ఆరోగ్య పరిరక్షణలో భాగంగా రోజులో కొంత సమయాన్ని వ్యాయామం, యోగా, ధ్యానం కోసం కేటాయించాలని కోరారు.అనంతరం జిల్లా కలెక్టర్ యోగాసనాలు వేసి అందరిలోనూ స్ఫూర్తి నింపారు. జిల్లా ఎస్పీ, జేసీ, వివిధ శాఖల జిల్లా అధికారులు కూడా జిల్లా కలెక్టర్ తో పాటు యోగాసనాలు వేశారు. యోగామాస్టర్ లు ప్రోటోకాల్ ప్రకారం యోగాసనాలను చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు, జెడ్పి సీఈవో ఓబులమ్మ, జిల్లా అధికారులు, ఆయుష్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దీపం పథకం లబ్ధిదారులతో మాట్లాడి పథకం ప్రయోజనాలను వివరించిన రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్

### లబ్ధిదారుల గృహంలో స్వయంగా టీ కాచి లబ్ధిదారులకు అందజేసి, తాను సేవించిన అజయ్ జైన్...



భీమవరం: చీఫ్ బ్యూరో మే 21, నంది పత్రిక దీపం పథకం పేదింటి మహిళల్లో వెలుగులు నింపిందని రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ అన్నారు. బుధవారం రాష్ట్ర పర్యాటకం, గృహ నిర్మాణం శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ పశ్చిమగోదావరి జిల్లా భీమవరం పట్టణం దుర్గాపురంలో దీపం పథకం లబ్ధిదారుని ఇంటికి వెళ్లి దీపం పథకం ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. పేద మహిళలకు ఆర్థిక ప్రయోజనం సమకూర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం దీపం పథకాన్ని ప్రవేశపెట్టిందని, సంవత్సరానికి మూడు సిలిండర్లను ఉచితంగా అందజేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. లబ్ధిదారుని గృహంలో స్వయంగా గ్యాస్ స్టవ్ ను వెలిగించి టీకాచి లబ్ధిదారునికి స్వయంగా అందజేయడంతో లబ్ధిదారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందరరేలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి స్పెషల్స్ సీఎస్ అజయ్ జైన్ కాచిన టీ తాగి చాలా రుచికరంగా పెట్టారని అభినందించారు



# వైసీపీ ప్రభుత్వంలో రాష్టం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదు



### కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టింది రాష్టాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారు..
### ఎం.పి బస్తిపాటి నాగరాజు

వెల్దుర్తి నంది పత్రిక.. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం ఎలాంటి అభివృద్ధి కి నోచుకోలేదని కర్నూలు ఎం.పి బస్తిపాటి నాగరాజు ఆరోపించారు... వెల్దుర్తిలో పత్తికొండ ఎం.ఎల్.ఏ కే. ఈ శ్యామ్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ మినీ మహానాడు కార్యక్రమంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు తిక్కారెడ్డి తో కలిసి ఆయన పాల్గొన్నారు.. కార్యక్రమంలో భాగంగా ముందుగా పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.. అనంతరం మృతి చెందిన కార్యకర్తలకు సంతాపం తెలిపారు.. ఈ సందరరేగా ఎం.పి నాగరాజు మాట్లాడుతూ జగన్ తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అంధకారం లోకి నెట్టేసారని.. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన సంవత్సరం లోపే రాష్ట్రంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు.. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్టాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు.. జిల్లాలో ను పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు.. పత్తికొండ లో టమోటా



జ్యూస్ ఫ్యాక్టరీ 20 ఏళ్ల కళను టీడీపీ ప్రభుత్వం నెరవేర్చిందని, గుండ్రేవుల ప్రాజెక్టును నిర్మించి జిల్లా వాసులకు నీటి కష్టాలను తీరుస్తామన్నారు.. ఇక పార్టీ కోసం కష్టపడే వారికి గుర్తింపు తో పాటు పదవులు వస్తాయన్నారు.. సామాన్య కార్యకర్తలు సైతం నాయకులుగా ఎదిగేది ఒక్క తెలుగుదేశం పార్టీలోనేనన్నారు.. సాధారణ ఎంపీటీసీ గా ఉన్న తనని ఎం.పి గా చేసిన ఘనత టీడీపీకే దక్కుతుందని ఎం.పి తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కే.ఈ ప్రభాకర్, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ వెంకట రాముడు, శాలివాహన కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర , టిపిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## రాష్ట్ర పర్యాటక గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



భీమవరం: చీఫ్ బ్యూరో మే 21, నంది పత్రిక రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ కు స్వాగతం పలికి పుష్పగుచ్ఛాన్ని అందజేసిన జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పశ్చిమగోదావరి జిల్లాలో రెండు రోజులు పర్యటన నిమిత్తం బుధవారం భీమవరం బివి రాజు అతిథి గృహానికి విచ్చేసిన రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ కు జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పుష్పగుచ్ఛాన్ని అందజేసి స్వాగతం పలికారు. అజయ్ జైన్ కు స్వాగతం పలికిన వారిలో జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, బివి రాజు విద్యా సంస్థల ప్రతినిధులు, తదితరులు వున్నారు.

# కార్యకర్తల బాధ్యత నాది, పార్టీ కోసం కష్టపడిన వారి ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటా

**-వైసీపీ హయాంలో హత్యకు గురైన రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు వెన్నా బాలకోటిరెడ్డి**

**-బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను పిలిపించుకుని మాట్లాడిన మంత్రి లోకేష్**

**-కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా**

**-ఇకపై కార్యకర్తలను నేరుగా కలుసుకోవాలని మంత్రి లోకేష్ నిర్ణయం**



ఉండవల్లి చీఫ్ బ్యూరో మే 21 నంది పత్రిక తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం అని, పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తల బాధ్యత తాను తీసుకుంటానని, ఇంటికి పెద్దకొడుకులా అండగా ఉంటానని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కార్యకర్తల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మంత్రి నారా లోకేష్.. తన నియోజకవర్గ పర్యటనలో ముందుగా కార్యకర్తల సమావేశమై వారి సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరిస్తున్నారు. ఇకపై ఉండవల్లి నివాసంలో కార్యకర్తలను నేరుగా కలుసుకుని వారికి అండగా నిలవాలని నిర?యించుకున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ గూండాల చేతిలో హత్యకు గురైన పల్నాడు జిల్లా రొంపిచర్ల మండల టీడీపీ అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులను ఉండవల్లి నివాసానికి పిలిపించుకుని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

కార్యకర్తే అధినేత హామీని నిలబెట్టుకుంటున్న మంత్రి లోకేష్ అలవాల గ్రామానికి చెందిన వెన్నా బాలకోటిరెడ్డి నాలుగు దశాబ్దాలుగా పార్టీ పటిష్టత, ప్రజా సంక్షేమ కోసం పనిచేశారు. దీనిని ఓర్వలేని వైసీపీ గూండాలు అప్పటి వైసీపీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అండతో ఇంట్లో నిద్రిస్తున్న వెన్నా బాలకోటిరెడ్డిని తుపాకీతో కాల్చి చంపారు. హత్యకు ఆరు నెలల ముందు కత్తులతో దాడికి యత్నించగా ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. రక్షణ కోసం పోలీసులకు పలుమార్లు ఫిర్యాదుచేసినప్పటికీ పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలో కార్యకర్తే అధినేత అనే లక్ష్యంతో పనిచేస్తున్న పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.. వైసీపీ విధ్వంస పాలనను ఎదుర్కొని తీవ్రంగా నష్టపోయిన కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా నిలుస్తున్నారు.

**హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి** దివంగత వెన్నా బాలకోటిరెడ్డి సతీమణి వెన్నా నాగేంద్రమ్మ, బాలకోటిరెడ్డి సోదరుని కుమారులు వెన్నా నరసింహారెడ్డి, వెన్నా రామక ృష?రెడ్డిలను కలుసుకున్న మంత్రి లోకేష్.. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హత్య పూర్వాపరాలు, వెన్నా నాగేంద్రమ్మ ఆరోగ్యపరిస్థితిపై వాకబు చేశారు. హత్య కేసు నిందితులు స్వేఛగా సంచరిస్తున్నారని, కేసును పూర్తిస్థాయిలో విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఆర్థికంగా చాలా నష్టపోయామని, ఉపాధి హామీ, గ ృహనిర్మాణం బిల్లులు పెండింగ్ లో ఉండటంతో పాటు తాము నివసిస్తున్న ఇల్లు తాకట్టులో ఉందని మంత్రి ద ృష్టికి తీసుకువచ్చారు.

**బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా** ఈ సందరరేగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. వెన్నా బాలకోటిరెడ్డి కుటుంబానికి జీవితాంతం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పెండింగ్ బిల్లులను చెల్లించడంతో పాటు పార్టీ పరంగా ఇంటిని తాకట్టు నుంచి విడిపిస్తానని హామీ ఇచ్చారు. హత్య కేసు నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ దాష్టీకాలకు ఎదురొడ్డి నిలిచిన అంజిరెడ్డి తాత, మంజులారెడ్డి, తోట చంద్రయ్యలే మనకు స్ఫూర్తి అని.. ఇంటికి పెద్దకొడుకులా బాధ్యత తీసుకుంటానని వారికి ధైర్యం చెప్పారు. తమకు మంత్రి లోకేష్ అండగా నిలబడటం పట్ల బాలకోటిరెడ్డి కుటుంబ సభ్యులు క ృతజ్ఞతలు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలు కొలతల ప్రకారమే పనిచేయాలి



పాములపాడు 21 (నంది పత్రిక):-పాములపాడు మండలంలోని, రుద్రవరం గ్రామం దగ్గర జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంజిఎన్ఆర్ఇజిఎస్ టిఏ- ఎన్.స్వాములు పర్యవేక్షించారు. ఈ సందరరేగా ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్-ఎన్.స్వాములు మాట్లాడుతూ కూలీలకు కొలతలు ప్రకారమే కూలి పడుతుందని, కష్టపడి ఎక్కువ పని చేసిన వారికి ఎక్కువ కూలి పడుతుందని అన్నారు. అనంతరం కే.సి. కెనాల్ లో ఆరు చోట్ల కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలను మరియు మెటీల దగ్గర ఉన్న కూలీల మస్టర్లను పరిశీలించారు. పేదలు కూలీపనుల కోసం దరఖాస్తు చేసుకుంటే వారందరికీ పని కల్పిస్తామన్నారు. 15 రోజుల పనిచేసిన అనంతరము వారి అకౌంట్లో ప్రభుత్వ నుండి డబ్బులు వేయడం జరుగుతుందన్నారు. ఈ ఉపాధి హామీ పనులకు 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను ఎవరు కూడా పనులకు తీసుకొని రాకూడదని, వారిని ప్రభుత్వ పాఠశాలకు పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ మేటీలు, కూలీలు, తదితరులు పాల్గొనడం జరిగింది.


# ఏపీలో తొలిసారిగా యూరోలిఫ్ట్ ప్రొసీజర్



**విశాఖలోని ఏఐఎన్‌యూ ఆస్పత్రిలో నిర్వహణ వృద్ధుల మూత్ర సంబంధిత సమస్యలకు విప్లవాత్మక చికిత్స**


విశాఖపట్నం నంది పత్రిక......ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా విశాఖపట్నంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నెఫ్రాలజీ అండ్ యూరాలజీ (ఏఐఎన్‌యూ) ఆస్పత్రిలో 72 ఏళ్ల వ ృద్ధుడికి యూరోలిఫ్ట్ ప్రొసీజర్ చేశారు. ఆ వ ృద్ధుడికి అప్పటికే గుండెకు బైపాస్ శస్త్రచికిత్స జరిగింది, ఊపిరితిత్తులకు సంబంధించిన సీఓపీడీ సమస్య ఉంది. ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ సమస్యతో ఆరు నెలలుగా మూత్రం సరిగ్గా విడుదల కాక.. క్యాథెటర్ పెట్టించుకునే ఉంటున్నారు. దాన్ని తొలగించేందుకు పలు ప్రయత్నాలు చేసినా అవి విఫలమయ్యాయి. దాంతో ఆయన ఏఐఎన్‌యూ ఆస్పత్రికి రాగా, ఇక్కడ సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ జి.రవీంద్రవర్మ నేత ృత్వంలోని వైద్యబ ృందం ఈ విప్లవాత్మక చికిత్స చేసింది. ఇందులో ఆస్పత్రి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ అమిత్ సాప్లే, కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డాక్టర్ పి.శ్రీధర్ కూడా పాల్గొన్నారు.

రోగి వయసు, గుండె సమస్య ద ృష్ట్యా మత్తుమందు ఇవ్వడం ఇబ్బంది అవుతుంది. దాంతో ఆయనకు యూరోలిఫ్ట్ ప్రొసీజర్ చేయాలని నిర?యించారు. ఇది కేవలం లోకల్ ఎనస్థీషియాతో చేయగలిగే సురక్షితమైన, సూక్ష్మ శస్త్రచికిత్స (మినిమల్లీ ఇన్వేజివ్) పద్ధతి. ఇందులో సూక్ష్మ ఇంప్లాంట్లను ఉపయోగించి, ప్రోస్టేట్ కణజాలాన్ని మూత్రకోశం నుంచి దూరంగా తీసుకెళ్తారు. దీంతో మూత్రవిసర్జనకు అప్పటివరకు ఉన్న అడ్డంకి తొలగిపోతుంది. పెరిగిన ప్రోస్టేట్ కణజాలాన్ని కత్తిరించక్కర్లేదు, తొలగించక్కర్లేదు. ప్రొసీజర్ అవ్వగానే రోగికి ఇక క్యాథెటర్ అవసరం లేకుండా పోయింది. దాంతో ఆయన జీవననాణ్యత మెరుగుపడింది. ఈ చికిత్సకు నేత ృత్వం వహించిన డాక్టర్ రవీంద్రవర్మ మాట్లాడుతూ, "హైరిస్క్ రోగి కావడంతో చికిత్స చాలా సంక్లిష్టమైంది. క్యాథెటర్ అక్కర్లేకుండా యూరోలిఫ్ట్ సిస్టంతో చికిత్స చేయడం చాలా అత్యాధునికమైనది. వ ృద్ధుల మూత్ర సమస్యలకు ఇది బాగా ఉపయోగపడుతుంది" అని తెలిపారు. డాక్టర్ అమిత్ సాప్లే మాట్లాడుతూ, "యూరోలిఫ్ట్ అనేది వయోవ ృద్ధుల మూత్రసమస్యలకు అదుతేమైన పరిష్కారం. అతి తక్కువ సమయంలోనే లక్షణాలు తగ్గిపోతాయి. యుక్త లేదా మధ్యవయసులో వారికి లైంగిక సమస్యలు కూడా ఉండవు. చాలామంది పురుషులకు అది పెద్ద సమస్య" అని చెప్పారు. ఈ కేసు విజయవంతం కావడంతో రాష్ట్రంలో తొలిసారిగా ఏఐఎన్‌యూ విశాఖపట్నంలో అత్యాధునిక యూరాలజీ



చికిత్సలు అందుతాయన్న విషయం రుజువైంది.

**యూరోలిఫ్ట్ గురించి:** యూరోలిఫ్ట్ సిస్టంకు అమెరికా ఎఫ్‌డీఏ అనుమతి ఉంది. ఇది ప్రోస్టేట్ ఎన్‌లార్జ్‌మెంట్ సమస్యను మందులు వాడక్కర్లేకుండా, సంప్రదాయ శస్త్రచికిత్స అవసరం లేకుండా పరిష్కరిస్తుంది. ఇందులో ఇతర ఆప్షన్ల తరహాలో ప్రోస్టేట్ కణజాలాన్ని కత్తిరించాల్సిన అవసరం లేకపోవడంతో రోగులు చాలా త్వరగా కోలుకుంటారు.



## నెట్టికంటి అభయాంజనేయ స్వామి దేవాలయంలో కొనసాగిన విశేష పూజలు అన్నదాన కార్యక్రమాలు



సిరివెళ్ల (నంది పత్రిక) మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల నెట్టికంటి అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో బుధవారం ఉదయం నుండి విశేష పూజలు కొనసాగాయి అశేష భక్త జన సందోహం మధ్య ఆంజనేయ స్వాముల వారికి గణపతి పూజ, కుంకుమ పూజ, కలశపూజ, పంచగవ్యప్రాసన, ప ృథ్విఘరణము, పుణ్యాహవానము నిర్వహించారు. భక్తుల కొంగు బంగారమై కోరిన కోర్కెలు తీర్చుతూ నిత్యం ధూప దీప నైవేద్యాలతో ఆధ్యాత్మిక వైభవంగా విరాజిల్లుతున్న శ్రీ నెట్టికంటి అభయ ఆంజనేయ స్వామి దేవాలయము నందు శ్రీ సీతారామచంద్రమూర్తి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని బుధవారం అత్యంత వైభవంగా నిర్వహించారు అనంతరం ఆలయ అర్చక స్వాములు నిర్వాహకులు ప్రముఖులు గ్రామ పెద్దలు తీర్థప్రసాదములతో పాటు హాజరైన భక్త జన సందోహానికి అంతటికి ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.. 22 గురువారం కళాకారుల ఆధ్యాత్మిక చక్రభజన కార్యక్రమం అన్నదాన కార్యక్రమం గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు.

# యోగాంధ్రలో ప్రజలందరినీ భాగస్వామ్యం చేయండి

**సచివాలయ సిబ్బందితో కమిషనర్ యస్.రవీంద్ర బాబు**

**జూన్ 21వ వరకు ప్రచార కార్యక్రమాలు**

**ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి**



కర్నూలు నంది పత్రిక.... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపట్టిన మోగాంధ్ర కార్యక్రమంపై ప్రజల్లో చైతన్యం కలిగించి మాసోత్సవ కార్యక్రమాల్లో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. బుధవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ మందిరంలో అడ్మిన్, అమినిటీస్, ప్లానింగ్, శానిటేషన్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ.. మే 21 నుండి జూన్ 21వ తేదీ వరకు యోగా ప్రాముఖ్యతను విస్తృత ప్రచారం ద్వారా ప్రజల్లో చైతన్యం కలిగించాలని, 40% మంది ప్రజలు యోగాంధ్రలో భాగస్వామ్యం అయ్యేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన యోగాంధ్ర యాప్‌లో సుముఖంగా ఉన్న వారి వివరాలను నమోదు చేయాలని, వచ్చే నెల 21న కర్నూలులో జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలి వచ్చేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం మాసోత్సవ కార్యాచరణను వివరించారు.

**ఆస్తి పన్ను మదింపు పక్కాగా చేపట్టండి** రాష్ట్ర వ్యాప్తంగా నగర/పట్టణాల్లో కొంతమంది యజమానులు అధునాతన భవనాలు కట్టినా పాత ఇంటి బిల్లులు ఇంకా జనరేట్ అవుతునందున, వాటిని పునః పరిశీలన ద్వారా సరి చేయాలని కమిషనర్ సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఇంటింటి సర్వే పక్కాగా చేపట్టి, కొలతలకు విరుద్ధంగా పన్ను ఉండటం, కొత్తగా భవనాలు నిర్మించినా, మొదటి అంతస్తు వరకు పన్ను వేసి రెండు, మూడు అంతస్తులకు పన్నులు లేకపోవడం, కాలనీలకు పన్నులు వేయకపోవడం, డాక్యుమెంట్లు సరిగ్గా లేవని పన్నులు వేయకపోవడం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని క్షుణ?ంగా పునః పరిశీలించాలని సూచించారు. ఏమాత్రం తగ్గినట్లు అనుమానం ఉన్నా తక్షణమే వాటికి పన్నులు విధించాలని ఆదేశించారు. నగరంలో పునః పరిశీలన ద్వారా రూ.15.54 కోట్ల అదనపు పన్ను ఆదాయం రావాల్సి ఉందన్నారు. అలాగే ట్యాబ్ కనెక్షన్‌లను సైతం పరిశీలించాలని, ఏవైనా కారణాలతో కొళాయి చార్జీలు విధించకపోయి ఉంటే తక్షణమే చార్జీలు వేయాలని పేర్కొన్నారు. వచ్చే నెల 15 వరకు ఈ సర్వే పూర్తి చేయాలని, ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కఠిన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆర్జీవి క ృష?, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు, తదితరులు పాల్గొన్నారు.



# మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలి



**ప్రతి వారం వెళ్ళి మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలి**

**ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, నంది పత్రిక.....మండల స్పెషల్ అధికారులు వారి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని, ప్రతి వారం మండలాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై సమీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.. బుధవారం కలెక్టరేట్ లోని కానారేన్స్ హాల్ లో మండల స్పెషల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు..ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ గత రెండు నెలల్లో ఎన్ని రోజులు మండలాలకు వెళ్లారు? త్రాగునీరు సమస్య ఉందా, పారిశుద్ధ్యం ఎలా ఉంది, పాజిటివ్ పర్సెప్షన్ ఎలా ఉంది, జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, హౌసింగ్ పరిస్థితి ఏంటి, ఉపాధి హామీ పనులు ఎలా జరుగుతున్నాయి, ఎక్కడైనా సమస్యలు గుర్తించారా అని మండల స్పెషల్ అధికారులను ప్రశ్నించారు..మండల స్పెషల్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు.. ప్రతి వారం మండలాలకు వెళ్లి అన్ని ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష చేయాలన్నారు..తాగునీరు, పారిశుధ్యం, హౌసింగ్, పాజిటివ్ పర్సెప్షన్,జిఎస్డబ్ల్యూఎస్ సర్వీసులు, తదితర అంశాలపై తప్పనిసరిగా సమీక్ష చేయాలన్నారు. ఎక్కడైనా నిర్దిష్ట సమస్య ఏమైనా ఉంటే వాటిని సంబంధిత అధికారుల ద ృష్టికి తీసుకువెళ్లి, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. ఏమైనా ఇంకా పెద్ద సమస్యలు ఉంటే తన ద ృష్టి కి కూడా తీసుకొని రావాలన్నారు..

ప్రతి నెలా 16 ప్రభుత్వ అంశాల అమలు మీద ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల అభిప్రాయాలను సేకరించడం జరుగుతోందని, ప్రజాభిప్రాయం వ్యతిరేకత వ్యక్తమైతే వాటిని సరిచేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు..ఈ అంశంపై సమీక్షలు నిర్వహించి, నివేదికలు పంపించాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. తహసిల్దార్, ఎంపీడీవో లతో సమన్వయం చేసుకుంటూ మండలంలో జరుగుతున్న పనులలో పురోగతి తీసుకొని రావాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. మండల వీడియో కానారేన్స్ నిర్వహించే సమయంలో ఖచ్చితంగా మీకు కేటాయించిన మండలం నుండే వీడియో కానారేన్స్ కి హాజరు కావాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు.. మండలాలలో ప్రభుత్వ పథకాల పురోగతి ఏ విధంగా ఉందని నెలసరి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ మండల స్పెషల్ అధికారులను ఆదేశించారు...ప్రతి నెలా పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మండల స్పెషల్ అధికారి తప్పకుండా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు..ప్రతి వారం మండల స్పెషల్ అధికారులతో సమావేశం నిర్వహించాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ ను ఆదేశించారు...

మండల స్పెషల్ అధికారిగా ఉన్నప్పటికీ గత 2 నెలల నుండి తనకు కేటాయించిన నందవరం మండలానికి వెళ్లి మండల పురోగతి పై సమీక్ష నిర్వహించలేదని నందవరం మండల స్పెషల్ అధికారి, పరిశ్రమల శాఖ ఇంచార్జి జిఎం ను సంజాయిషీ ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించారు .

వేదవతి నదికి వరద వచ్చిన పరిస్థితుల్లో సంబంధిత మండలాల స్పెషల్ అధికారులు విజిట్ చేసి రెవెన్యూ అధికారులతో కలిసి పరిస్థితిని సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు..సమావేశంలో కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, కర్నూల్ మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, మండల స్పెషల్ అధికారులు, వీడియో కానారేన్స్ ద్వారా ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, పత్తికొండ ఆర్డీఓ భరత్ తదితరులు పాల్గొన్నారు..

## తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలు

తిరుపతి చీఫ్ బ్యూరో మే 21 నంది పత్రిక తిరుపతి పట్టణ అభివ ృద్ధి సంస్థ చైర్మన్ గా డాలర్స్ దివాకర్ రెడ్డి బుధవారం ఉదయం తుడా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య సమక్షంలో డాలర్స్ దివాకర్ రెడ్డి బాధ్యతలను స్వీకరించారు. అనంతరం ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య,తుడా అధికారులు. చైర్మన్ అభినందించారు.



# ఘర్షణ కేసులో 7 మందికి 5 సంవత్సరాల జైలు శిక్ష

### ఒక్కోక్కోరికి రూ. 2 వేల జరిమానా .



**కర్నూలు నంది పత్రిక..** కర్నూలు టూ టౌన్ సిఐ, పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించిన %శా% కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ . 2021 సంవత్సరంలో కర్నూలు, బంగారు పేట లో రోడ్డు వేసే సమయంలో జరిగిన ఘర్షణ కేసులో అప్పటి కర్నూలు టు టౌన్ సిఐ కి, సిబ్బందికి గాయాలు కావడానికి కారణం అయిన విషయంలో 7 మంది నిందితులకు ( 5 మంది మహిళలు, ఇద్దరు పురుషలు) 5 సంవత్సరాల జైలు శిక్ష , ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ బుధవారం తీర్పు వెలువరించినట్లు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.

**నిందితులు...**

1) లక్ష్మీ (35) కర్నూలు, బంగారుపేట ,
2) నీలిశికారి బెల్కి (35) కర్నూలు, బంగారుపేట,
3) ఎన్. నరసింహులు (21) బాపుజి నగర్ , వడ్డేగిరి కర్నూలు. 4) నీలిశికారి సుగుణ(45), కర్నూలు, బంగారుపేట. 5) ప్రసాద్ (20) , కర్నూలు, బంగారుపేట 6) నీలిశికారి నాగమణి (29) కర్నూలు, బంగారుపేట 7) నీలిశికారి బెగిని (35) కర్నూలు, బంగారు పేట, అప్పటి సిఐ పార్థసారథి రెడ్డి పిర్యాదు మేరకు కర్నూలు టు టౌన్ పియస్ క్రైమ్ నెంబర్ 461/ 2021 %ఖ/ం 147,148, 307, 332, 324 =/ఔ 149 ఖూజ% క్రింద కర్నూలు టు టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. అప్పటి టూ టౌన్ సిఐ పార్థసారథిరెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తు చేపట్టి, కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను, సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. అన్ని కోణాల్లో విచారించిన కర్నూలు అడిషనల్ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి దివాకర్ 7 మంది నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష, ఒక్కొక్కరికి రూ. 2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. స్పెషల్ పిపిలు, దర్యాప్తు అధికారులు, కేసులో కీలక తీర్పు వచ్చేలా పని చేసిన ప్రస్తుత కర్నూలు టు టౌన్ సిఐ నాగరాజా రావు , కోర్టు హెడ్ కానిస్టేబుల్ విజయ్ కుమార్, కానిస్టేబుల్ రామక ృష?ను కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ప్రత్యేకంగా అభినందించారు.

## మినీ మహానాడుకు తరలి రండి...



**నంది పత్రిక వెలుగోడు:** నంద్యాలలోని మార్కెట్ యార్డ్ లో గురువారం జరిగే మినీ మహానాడు టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్టీఆర్ అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాల్సిందిగా టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి వీరభద్రుడు తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు మండలం నుంచి టిడిపి నాయకులు కార్యకర్తలుఉదయం 9 గంటలకు తరలి రావాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మోమిన్ రసూల్ సయ్యద్ రమణ భాష గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయండి.



**బేతంచెర్ల మే 21( నంది పత్రిక ).** శ్రీ హనుమాన్ జన్మదినంను పురస్కరించుకొని మన ఊరు మన గుడి మన బాధ్యత సభ్యుల ఆధ్వర్యంలో,బేతంచెర్ల పట్టణం నందు, విశ్వా వసు నామ సంవత్సరం వసంత ఎళీలీతువు, వైశాఖ మాసం,క ృష?పక్షం, దశమి (22వ తే ది) గురువారం నాడు, శ్రీ హనుమాన్ శోభాయాత్ర, అమ్మవారి శాల నుండి బయలుదేరి అంగల్ల బజార్, పాత తహసిల్దార్ కార్యాలయం, పాత బస్టాండ్, సత్రం మీదుగా కొత్త బస్టాండ్ చేరుకొని, అనురాధ టాకీస్ లైన్ నుండి సరస్వతి శిశు మందిర్, హనుమాన్ నగర్, సంజీవ నగర్, రైల్వే గేట్, బోయ పేట, హెచ్ పిగ్యాస్ నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం చేరును. శోభాయాత్రలో సూట్ మ్యాన్ గ్రూప్ వారిచే ప్రదర్శన మరియు మహిళల కోలాట ప్రదర్శన నిర్వహించారు. కనుక ఈ శోభాయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ హనుమాన్ శోభాయాత్రను జయప్రదం చేయవలెనని నిర్వాహకులు కోరారు.

# కర్మాగారాల్లో భద్రత తప్పనిసరి






### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు, నంది పత్రిక.......**జిల్లాలో కర్మాగారాల్లో భద్రతకు అవసరమైన చర్యలు తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు..బుధవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో జిల్లాలో కర్మాగారాల్లో చేపట్టాల్సిన భద్రత చర్యలపై సమీక్షించేందుకు ఫ్యాక్టరీస్ శాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా నిర్దేశిత ప్రమాణాల మేరకు కచ్చితంగా భద్రతా చర్యలు తీసుకోవాలని కర్మాగారాల యాజమాన్యాల ప్రతినిధులను ఆదేశించారు. %నూజూ% పైప్ లైన్ ను డ్రోన్ లతో పర్యవేక్షించే అంశంపై పరిశీలించాలని ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ కు సూచించారు..కర్మాగారాల్లో మాక్ డ్రిల్ లు తరచుగా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.. ఫైర్,పోలీస్, రెవెన్యూ, వైద్య తదితర అత్యవసర విభాగాలు కూడా ఈ మాక్ డ్రిల్ లో పాల్గొనాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..ప్రమాదకరమైన కర్మాగారాల్లో సబ్ కమిటీ లు ఇచ్చిన నివేదికల మేరకు భద్రతా చర్యలను మరోసారి చెక్ చేయాలని కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు..డిస్ట్రిక్ట్ క్రైసిస్ గ్రూప్ సభ్యులు కూడా టీమ్ గా వెళ్ళి కర్మాగారాల్లో భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.అలాగే కర్మాగారాల్లో భద్రతా చర్యలను థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్ చేయించాలన్నారు..కర్మాగారాల్లో ప్రమాదాలు జరగకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు, ప్రమాదాలు జరిగినపుడు ఎలా స్పందించాలి , టోల్ ఫ్రీ నంబర్ తదితర వివరాలను ప్రజలకు తెలిసేలా సమాచారాన్ని సంబంధిత వెబ్ సైట్స్ లో ఉంచాలని, అలాగే వార్తాపత్రిక ల్లో ప్రచురించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ ను ఆదేశించారు..ఫ్యాక్టరీల విభాగం డిప్యూటీ చీఫ్ ఇన్ స్పెక్టర్ నారాయణ రెడ్డి జిల్లాలో ఉన్న కర్మాగారాల పరిస్థితి గురించి వివరించారు.టిజివి %గా=ూూజ% లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, %నూజూ% సంస్థల ప్రతినిధులు కర్మాగారాల్లో చేపట్టిన భద్రత చర్యల గురించి వివరించారు. సమావేశంలో కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, మున్సిపల్ కమిషనర్ రవీంద్రబాబు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి అవినాష్ జయసింహ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వరలక్ష్మి, ఇతర సభ్యులు, వివిధ పారిశ్రామిక సంస్థల యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

**ఇద్దరు వ్యక్తుల అరెస్టు.**
**300 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం**
**10 లీటర్ల నాటసార సీజ్.**
**ఎక్సైజ్.సిఐ రామాంజనేయులు.**





**నందికొట్కూరు మే 21( నంది పత్రిక)** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ వి రాముడు ఆధ్వర్యంలో జిల్లా టాస్కోర్స్ సిఐ లక్ష్మణ దాస్, నందికొట్కూరు ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు, ఆత్మకూరు సిఐ కిషోర్ కుమార్, ఎస్సైలు జఫ్రుల , జగదీష్ లు తమ సిబ్బందితో బుధవారం పట్టణంలోని నీలిషికారి పేటలో నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు కొనసాగించారు. ఈ దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉన్న 300 లీటర్ల బెల్లం ఊట డ్రమ్ములను ధ్వంసం చేసి, 10 లీటర్ల నాటసార సీజ్ చేయడం జరిగిందని, ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జరిగిందని సిఐ రామాంజనేయులు తెలిపారు. అనంతరం కాలనీవాసులకు నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పించారు. నాటు సారా తయారీ చేయడం మానుకోవాలని మరో ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలని ఎంచుకోవాలని సిఐ రామాంజనేయులు కాలనీవాసులకు సూచించారు. చట్ట వ్యతిరేకంగా నాటు సారా తయారీకి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు, నందికొట్కూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వనిబంధనలు పాటించని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాల పై చర్యలు తీసుకోవాలి

**విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో డిప్యూటీ డిఇఒ మీనాక్షి గారికి వినతిపత్రం అందజేత**




**ప్రొద్దుటూరు నంది పత్రిక ప్రతినిధి మే 21** ప్రొద్దుటూరు పట్టణంలోని కొన్ని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యం వారు ఎటువంటి నిబంధనలు పాటించకుండా ఇష్ట రీతిలో బిల్డింగ్స్ నిర్మాణం చేసుకొని అప్రూవల్ కూడా లేకుండా జి ప్లస్ వన్ కట్టాల్సి ఉంటే జి ప్లస్ ఫోర్ అపార్ట్మెంట్ మాదిరి కట్టి అపార్ట్మెంట్లలో స్కూల్స్ రన్ చేయడం జరుగుతోంది అలాగే కొన్ని స్కూల్స్ యాజమాన్యాలు హాస్టల్స్ ఏర్పాటు చేసుకొని అన్ని విధాల సదుపాయాలు ఉన్నాయని చెప్పేసి విద్యార్థుల తల్లిదండ్రులకు మోసం చేస్తూ అడ్మిషన్లు చేసుకుని అక్రమ వసూళ్లకు పాల్పడడం జరుగుతోంది ప్రొద్దుటూరు కొర్ర పాడు రోడ్ లోని సంగమేశ్వర స్కూల్ యాజమాన్యం ఒక అపార్ట్మెంట్ కట్టి ఆ అపార్ట్మెంట్ను హాస్టల్ బిల్డింగ్ చూపిస్తూ అడ్మిషన్లు చేసుకోవడం జరుగుతోంది అక్రమ ఫీజు వసు లను రాబటడం జరుగుతోంది ఈ సందరరేగా పిఎస్వైఎఫ్( ప్రగతిశీల విద్యార్థి యువజన సమైక్య )రాష్ట్ర కన్వీనర్ ఓబులేష్ కత్తి, ఎన్ డి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రమేష్, పిఎస్వైపు జిల్లా కన్వీనర్ బయన్నలు నిబంధనలు పాటించండి పాఠశాలపై చర్యలు తీసుకొని అప్రూవల్ లేని బిల్డింగ్ హాస్టల్స్ గా పరిగణించుకుంటూ అడ్మిషన్లు చేసుకుంటున్నా కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఇటువంటి పాఠశాల గుర్తింపు రద్దు చేయాలని అధిక ఫీజులు వసూలు చేయకుండా కట్టడి చేయాలని ఈ సందరరేగా డిప్యూటీ డిఈఓ గారిని కోరుతూ వినతిపత్రం అందజేశారు

## ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి.

**వి రఘురామమూర్తి.**
**ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు**

**నందికొట్కూరు మే 21( నంది పత్రిక )** దేశవ్యాప్తంగా ఉన్న ఆటో కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికుల సంక్షేమానికి వారి అభివ ృద్ధికి క ృషి చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురామమూర్తి ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నందికొట్కూరు పట్టణం నందు ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ కొత్త బస్టాండ్ శాఖ వారి ఆధ్వర్యంలో నంద్యాల రోడ్డు నందు బైపాస్ సర్కిల్ నందు ప్రజలకు రవాణా సౌకర్యార్థం నూతన ఆటో స్టాండ్ ఏర్పాటు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పథకావిష్కరణ కార్యక్రమానికి ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు వి రఘురామ మూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా , 55 సంవత్సరాలు దాటిన కార్మికులకు పింఛన్ 6000 రూపాయలు ఇవ్వాలని, ఆటోలపై అధిక జరిమానాలు విధించే జీవో నెంబర్ 21 రద్దు చేయాలని , ఎన్టీఆర్ నూతన గ ృహాలు మంజూరు చేయాలని వారు ప్రభుత్వం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు కే నాగేంద్ర, మాలిక్, నాగేశ్వరరావు, నాగరాజు, శేషాద్రి గౌడ్, ప్రవీణ్, శ్యామ్ రాజ్, చింటూ ఏసన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ఏ ఐ ఎస్ యు




**ప్రొద్దుటూరు నంది పత్రిక ప్రతినిధి మే 21** ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాల విక్రయిస్తున్న పాఠశాలల ను సీజ్ చేయాలీ జిల్లా లో ఉన్నటువంటి ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల వారు విద్యా సంవత్సరం 2025-2026 ప్రారంభం కాకమునుపే ముందస్తు అడ్మిషన్లు చేపడుతున్నారు ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్నటువంటి పాఠశాలల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలి ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ మాట్లాడుతూ జిల్లా లో ని ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాల వారు విద్యా సంవత్సరం ప్రారంభం కాకమునుపే రంగురంగుల కరపత్రాలతో ప్రచారాలు అడ్మిషన్లు చేపడుతున్నారని పాఠశాల ప్రారంభం కాకమునుపే మా యొక్క పాఠశాలలో అడ్మిషన్ చేసుకోవాలి మా యొక్క పాఠశాల సీబీఎస్సీ మా పాఠశాలలో ఉన్నది అని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారు. అదేవిధంగా మరోవైపు జిల్లాలోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాల వారు హాస్టల్ పర్మిషన్ లేకపోయినా కూడా ఒక్కో విద్యార్థి దగ్గర నుండి హాస్టల్ పేరిట 80 వేల రూపాయలు నుండి 90 వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా మా యొక్క పాఠశాలలోనే పాఠ్యపుస్తకాలు యూనిఫామ్ షూ టై బెల్ట్ లాంటివి మా యొక్క పాఠశాలలోనే కొనుగోలు చేసుకోవాలని విద్యార్థులను విద్యార్థుల తల్లిదండ్రులను ప్రవేట్ పాఠశాల వారు డిమాండ్ చేస్తా ఉన్నారు. పుస్తకాల ఒక్కొక్క సెట్టు 6000 నుంచి 10000 రూపాయల వరకు పాటు పుస్తకాలు విక్రయిస్తున్నారు అదే విధంగా ఏ ఒక్క ప్రైవేట్ పాఠశాల వారు కూడా ఫ్లీజ్ స్ట్రక్చర్ నోటీసు బోర్డులో అతికించకుండా వేల రూపాయలు ఫీజులు వసూలు చేస్తున్నారు. ఆ యొక్క పాఠశాలల పై తక్షణమే శాఖపరమైనటువంటి చర్యలు తీసుకొని ఆ యొక్క పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని కోరుచున్నాము లేని పక్షంలో భవిష్యత్తులో పాఠశాలలు ఎదుట ప్రభుత్వ కార్యాలయాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# అశోక స్తంభాల స్థాపన జాతి పురోగతికి చిహ్నాం.

## ఆళ్లగడ్డలో శిలాకృతి ప్రాజెక్టు ద్వారా నూతన ఆవిష్కరణలో పాల్గొన్న ప్రముఖ శిల్పి దురుగడ్డ హరిప్రసాద్





**ఆళ్లగడ్డ, ప్రతినిధి మే 21 నంది పత్రిక** అశోక స్థూపం స్థాపన మన జాతి పురోగతికి చిహ్నామని ప్రముఖ శిల్పి, శిలా క ృతి శిల్పుల ప్రాజెక్టు వ్యవస్థాపకులు, జాతీయ అవార్డు గ్రహీత దురుగడ్డ హరి ప్రసాద్ ఆచారి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ పట్టణంలోని శిలా క ృతి స్టూడియో ప్రాంగణంలో బుధవారం అశోక స్తంభం ప్రాజెక్టు నూతన ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని అశోక స్తంభ ప్రాజెక్టును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశోకుని సింహస్తంభంతో కూడిన ఈ కళాఖండాలు దేశ చరిత్ర సంస్క ృతి, వారసత్వం యొక్క చిహ్నాలని తెలిపారు. దీనిని ప్రతి ఒక్కరూ ఆదరించి ప్రోత్సహించాలని హరి ప్రసాద్ ఆచారి పిలుపునిచ్చారు. క్రీస్తు శకం 3 వ శతాబ్దంలోనే అశోక స్తంభాన్ని నాటి అశోక చక్రవర్తి స్థాపించడం జరిగిందన్నారు. అశోక స్తంభం మన జాతి చిహ్నాంగా గుర్తించడం జరిగిందని అన్నారు. అశోక స్థూపాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని ఆయన సూచించారు.ప్రతి కార్యాలయం వద్ద మన వారసత్వానికి చిహ్నామైన అశోక స్తంభం ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపారు.ఈ ప్రాజెక్టు కలను నెరవేర్చుకునేందుకు తాము గత దశాబ్ద కాలంగా క ృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంత కాలానికి అశోక స్తంభాన్ని అందరికన్నా గొప్పగా తీర్చిదిద్దడం జరిగిందని హరిప్రసాద్ వివరించారు. ఆళ్లగడ్డ శిల్పిగా తాము ఈ స్థూపాన్ని స్థానికంగా ఏర్పాటు చేసేందుకు ఎవరైనా ముందుకు వస్తే కేవలం సగం ధరకే (50%) ఈ స్థూపాన్ని తమ ప్రాజెక్టు ద్వారా వారికి అందించేందుకు సిద్ధంగా ఉన్నామని శిల్పి హరి ప్రసాద్ ప్రకటించారు. ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ జి. ఉషారాణి మాట్లాడుతూ శిలాక ృతి సంస్థ వ్యవస్థాపకులు దురుగడ్డ హరి ప్రసాద్ ఆహ్వానం మేరకు ఈరోజు తాము ఇక్కడికి రావడం జరిగిందని ఆళ్లగడ్డ పట్టణంలో ఇంతటి గొప్ప ప్రాజెక్టు ఏర్పాటు జరగడం నిజంగా ఆళ్లగడ్డ కే ఎంతో గర్వకారణం అని ఉషారాణి ప్రశంసించారు. అంతర్జాతీయ స్థాయిలో ఆళ్లగడ్డ శిల్పాలకు నేడు గుర్తింపు రావడం జరిగిందని దేశ విదేశాలలో మన శిల్పులు తయారు చేసిన దేవతామూర్తులు పూజలు అందుకుంటున్నాయని ఆమె కొనియాడారు. 70 సంవత్సరాలు క్రితం ఆళ్లగడ్డలో శిల్పకళల ఏర్పాటు జరిగిందని.. గుంప్రమానిదిన్నె గ్రామానికి చెందిన ప్రముఖ శిల్పి అభినవ జక్కనాచార్యుడు దురుగడ్డ బాలవీరాచారి వారసత్వ సంపద ద్వారా ఆళ్లగడ్డ శిల్పకళలకు ఎంతో ప్రాధాన్యత లభించిందని ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ ఉషారాణి వివరించారు. శ్రీ శారదా శిల్పకళా మందిరం వ్యవస్థాపకులు దురుగడ్డ రవీంద్రాచారి మాట్లాడుతూ తమ సోదరుడు హరిప్రసాద్ నాగార్జునసాగర్ పని కోసం విశాఖపట్నం నుండి ఆళ్లగడ్డకు వచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని మామూలు శిల్పకళలకు భిన్నంగా శిలా క ృతి శిల్పకళా ప్రాజెక్టును ఇక్కడ స్థాపించడం జరిగిందని ఈ రోజు ఎంతో సుదినం అని.. అశోక స్థూపం ఆవిష్కరణ ద్వారా ఆళ్లగడ్డ శిల్పకళా ఖ్యాతి మరింత పెరుగుతుందని శిల్పి రవీంద్రాచారి పేర్కొన్నారు. ఆళ్లగడ్డ ప్రాంతంలోని నిరుద్యోగులు కూడా ఈ ప్రాజెక్టు ద్వారా అశోక స్థూపాలను మార్కెటింగ్ చేయడం ద్వారా వారికి మెరుగైన ఉపాధి అవకాశాలు కూడా శిలాకృతి ప్రాజెక్టు ద్వారా కల్పించడం జరుగుతుందని శిల్పి దురుగడ్డ రవీంద్ర చారి వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డైరెక్టర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలవైస్ ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ గంగన్న, అవోపా నాయకులు వెంకటసుబ్బయ్య, ఇన్నర్ వీల్ క్లబ్ సభ్యులు పద్మ, అనసూయ, దురుగడ్డ అనురాధ, విజయ శ్రీ కాళికామాత ఆలయ కమిటీ సభ్యురాలు దురుగడ్డ సావిత్రమ్మ, శిలా క ృతి స్టూడియో ఇన్చార్జి మాధవ్, తదితరులు పాల్గొన్నారు.

## కొండూరుకు గౌరవ అవార్డు ప్రదానం




**నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):**తిరుపతి జిల్లా గూడూరు మండల పరిధి విందూరు ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు, రచయిత కొండూరు వెంకటేశ్వరరాజుకు గౌరవ పురస్కారం లభించింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు చెందిన అంతర్జాతీయ సేవా సంస్థ టిబిసి ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ వారు ఈ అవార్డును ప్రదానం చేశారు. ఇందుకు సంబంధించిన ద ృవపత్రాన్ని టిబిసి ఇంటర్నేషనల్ ఎన్విరాన్మెంట్ వ్యవస్థాపకులు ఎ.ఎం.బి. డాక్టర్ బి.ఎం ఉవెస్ బుధవారం అంతర్జాలం ద్వారా వెంకటేశ్వరరాజుకు అందజేశారు. ఈ సందర్భంగా సహచర కవులు ఉపాధ్యాయులు కొండూరును అభినందించారు.

## నేడే మార్కెట్ యార్డ్ చైర్మన్ గా వీరం ప్రసాద్ రెడ్డి ప్రమాణస్వీకారం.



**నందికొట్కూరు మే 21 ( నంది దినపత్రిక)** నందికొట్కూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ మరియు డైరెక్టర్ల ప్రమాణస్వీకారం మహోత్సవ కార్యక్రమాన్ని గురువారం సాయంత్రం ఎమ్మెల్యే గిత్త జయ సూర్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రివర్యులు ఎన్ ఎమ్ డి ఫరూక్, బీసీ జనార్దన్ రెడ్డి, నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జి మండ్రా శివానందరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారు.

# రాజీవ్ గాంధీ వర్ధంతి



**నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ చింతల మోహన్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ ఆయన సేవలు కొనియాడారు.కంప్యూటర్ రంగాన్ని భారతదేశానికి పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి రాజీవ్ గాంధీ !సాంకేతిక రంగానికి మారుపేరు రాజీవ్ గాంధీ.చిత్రపటానికి పూలమాల వేసి ఘణనివాళులు అర్పించినకార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఈ కార్యక్రమం లో పాల్గొని ఘన నివాళులు అర్పించారు.సందర్భంగా కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ సేవా రాష్ట్ర కార్యదర్శి మస్తాన్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఆగస్టు 20 1944 జన్మించారు. మరణానంతరము 1984-1989 మధ్య కాలం లో.. ప్రధానిగా చేశారు. అతి పిన్న వయస్సులు ప్రధానిగా చేసిన ఘనత రాజీవగాంధీది. రాజీవగాంధీ పూర్తి పేరు రాజీవ్ రత్న గాంధీ. అయన ప్రధాని గా చేసిన ఎటువంటి భేషజం లేకుండా ప్రజలకోసం ఆలోచించిన వ్యక్తి.రాజావగాంధీ ప్రధానిగా ఉన్న సమయం లో అనేక అభివ ృద్ధి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత రాజీవగాంధీది.రాజీవగాంధీ ప్రధానిగా ఉన్న సమయం లో అనేక విప్లవత్మాక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపించారు. ఒక గొప్ప శక్తి వంతమైన రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి.. రాజీవగాంధీ. 1966 లో యుకె నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసుకుని ఇండియా కి తిరిగి వచ్చి పైలెట్ గా ఉద్యోగ బాధ్యతలను చేపట్టడం జరిగింది. 1968 లో తను ఇష్టపడిన సోనియా గాంధీ ని పెళ్లిచేసుకోవడం, వారికి ఇద్దరు పిల్లలు వారే రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ. 1980 లో సోదరుడు సంజయ్ గాంధీ విమాన ప్రమాదం లో మరణించడం, తల్లి ఇందిరా గాంధీ బలవంతం వల్ల దేశ రాజకీయాల్లో కి రావడం జరిగింది. సంజయ్ గాంధీ ప్రాతినిధ్యం వహించిన అమేథీ నియోజకవర్గం నుంచి లోక్ సభ కు పోటీ చేసి గెలుపు పొంద పార్లమెంట్ లో అడుగు పెట్టడం జరిగింది.1984 అక్టోబర్ 31 ఇందిరాగాంధీ దారుణ హత్య తరువాత రాజీవగాంధీ ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు.1984 డిసెంబర్ లో జరిగిన ఎన్నికలలో 411 స్థానాలు సాధించిన అతి పెద్ద పార్టీ కాంగ్రెస్.రాజీవగాంధీ హయం లో తెలీకమ్యూనికేషన్స్ లో విప్లవత్మక మార్పులు తెచ్చారు, సైన్స్ టెక్నాలజీ, ఐటీ రంగం ఎంతో అభివ ృద్ధి చెందింది. ఈ రోజు ఐటీ రంగం అభివ ృద్ధి చెంద దానికి కారణం రాజీవగాంధీ . గ్రామీణభివ ృద్ధి, కంప్యూటర్ రంగాన్ని అభివ ృద్ధి చేసి దేశాన్ని సంకేతం గా ముందుకు తీసుకు వెళ్లిన వ్యక్తి రాజీవగాంధీ . పారిశ్రామిక రంగంలో పన్ను తగ్గింపు విధానాన్ని అవాలంభించి, రక్షణ, విమానయన, వాణిద్య రంగలు అభివ ృద్ధి చెందడానికి కారణం రాజీవ్ గాంధీ. ఈ విధానం వలన ఆధునిక ఆర్థిక విధానం వలన విదేశి పెట్టుబడులను ఆకర్షించి పెట్టుబడులకు భారత్ ని స్వర్గధామం చేసిన ఘనత రాజీవ్ గాంధీ ది.1986 లో న్యూ నేషనల్ పాలసీ ఫర్ ఎడ్యుకేషన్ ప్రవేశపెట్టిన ఘనత రాజీవగాంధీది. ఈ పాలసీ వల్ల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకి ఎంతో తొడపడింది.

నవోదయ పాఠశాలలు స్థాపించి విద్యలో ఒక గొప్ప మార్పు కు కారణమైన వ్యక్తి రాజీవ్ జీ.1987 లో బ్లాక్ బోర్డు ఆపరేషన్,1985 లో ఇందిరాగాంధీ ఓపెన్ యూనివర్సిటీ, నవోదయ స్కూల్స్ వీటి వల్ల గ్రామీణ లో ఉన్న వారు విద్యావంతులుగా అవడానికి కారణమైన వ్యక్తి రాజీవగాంధీ.ఆయన గురించి చెప్పాలి అంటే చాలా ఉంది. సమయం లేదు.మనం అందరం రాహుల్ ని ప్రధాని ని చేసి ఆ సంతోషాన్ని రాజీవగాంధీ కి అంకితం చేయాలని పిలుపునిచ్చారు

## రికార్డు స్థాయిలో సభ్యత్వం ఇరిగెలకే సాధ్యం.

### జనసైనికుల కోలాహాల మధ్య సభ్యత్వం కార్డులు పంపిణీ చేసిన ఇరిగెల ప్రతాప్ రెడ్డి



**శిరివెళ్ల మే 21 :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో జనసేన పార్టీ సభ్యత్వం నమోదులో రాయలసీమ సీనియర్ పొలిటికల్ లీడర్ ఇరిగెల రాంపుల్లారెడ్డి సారథ్యంలో రికార్డ్ స్థాయిలో సభ్యత్వం జరిగినట్లు శిరివెళ్ల జనసేన పార్టీ నేత పెసరాయి చాంద్ భాష పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శిరివెళ్ల మేట్ట వద్ద జనసైనికుల కోలాహలం మధ్య బుధవారం జనసేన పార్టీ సభ్యత్వం కార్డుల పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల జనసేన పార్టీ ఇన్చార్జి ఇరిగేల ప్రతాపరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా ఇరిగెల ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సారథ్యంలో జనసేన పార్టీ ప్రవేశపెట్టిన బీమా సౌకర్యం జన సైనికులకు ఒక ధీమాగా ఉందని అన్నారు జనసేన పార్టీ 12 ఏళ్ల ఆవిరావేం తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లా 14 నియోజకవర్గాల్లో అత్యధిక పార్టీ సభ్యత్వాలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరగడం ఇరిగెల బ్రదర్స్ కే సాధ్యం అయ్యిందని అన్నారు. సభ్యత్వం కార్డుల నమోదుకు సహకరించిన ప్రతిఒక్క జనసైనికులకు ఇరిగేల ప్రతాపరెడ్డి క ృతజ్ఞతలు తెలియజేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరిగెల రాంపుల్లారెడ్డి మరియు ఇరిగెల బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వం కోసం యువకులు పోటీపడి సభ్యత్వం చేసుకున్నారని తెలిపారు .జన సైనికుల కుటుంబాలకు ఐదు లక్షల బీమా ఉండడం వల్ల జీవితానికి ఒక ధీమాగా ఉందని ఇరిగెల పేర్కొన్నారు. ఇరిగెల బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వానికి విశేషణ స్పందన లభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు శిరివెళ్ళకు వచ్చిన ఇరిగెల ప్రతాపరెడ్డికి జనసేన పార్టీ నాయకులు ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు పసుల నరేంద్ర, తలారి పెద్ద బాలయ్య, కోటపాడు మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి ,కె తేజో నాథ్, ఆర్ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లెల జయసింహా రెడ్డి పొల, నాగరాజు శెట్టి, గౌండ వలి ,పఠాన్ ఇబ్రహీం ఖాన్ ,బండఎద్దుల ఖాదర్, ముల్లా అక్బర్ బాషా, సి మధు, హుస్సేన్ పీరా, శ్రీరాములు, కార్పెంటర్ హుస్సేన్ బాషా, హక్కానీ, సులేమాన్, హనుమంత రెడ్డి , పఠాన్ షరీఫ్ ఖాన్ తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### ఎయిడ్స్ నియంత్రణ సమస్త ఆధ్వరంలో ఏ ఏ ఆర్ డి ఐ పి స్వచ్ఛంద సేవ సమస్త వారు

# జానపద కళ జాత కార్యక్రమం



**కోసిగి నంది పత్రిక మే 21** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ , జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వీరి ఆధ్వర్యంలో ఏ ఏ ఆర్ డి ఐ పి స్వఛరేద సేవా సంస్థ వారు జానపద కళాజాత కార్యక్రమం కోసిగి బస్టాండ్ లో నిర్వహించడం జరిగింధి హెచ్ఐవి ఎయిడ్స్ ఏల వస్తుంధి ఏల రాదు, హెచ్ఐవి ఏ ఐ డి ఎస్ యాక్ట్ 2017 గూర్చి అవగాహన కల్పించడం జరిగింది. ముందుగా హెచ్ఐవి నాలుగు పద్ధతుల ద్వారా వస్తుంది. అసురక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా కలుషితమైన రక్తం సూదుల ద్వారా మరియు హెచ్ఐవి సోకిన గరవేతి అయిన తల్లి నుంచి బిడ్డకు సోకుతుంది అలాగే హెచ్ఐవి ఎలా రాదు అంటే దోమ కాటు వలన ఉమ్మడి మరుగుదొడ్లు వాడటం వలన ఒకరి బట్టలు ఒకరు వేసుకోవడం వలన ముద్దు పెట్టడం వలన ఇలా హెచ్ఐవి రాదు అని మంజుల తెలిపారు. ఏ ఏ ఆర్ డి ఐ పి ప్రాజెక్ట్ మేనేజర్ మాలిక్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ అక్ట్ 2017 గురించి మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్తుని వివక్ష చూపరాదని అలాగే హెచ్ఐవి ఉంది అని ఎవరిని హేళన చేయరాదు అని తెలిపారు. ఇలా చేసిన వారు శిక్ష అర్హులు అవుతారు. పదివేల రూపాయల నుంచి లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధిస్తారు శిక్ష కూడా పడే అవకాశాలు ఉంటాయి. అలాగే హెచ్ఐవి ఎయిడ్స్ గూర్చి పూర్తి సమాచారం తెలుసుకోవాలి అనుకున్న వారు 1097 టోల్ ఫ్రీ నెంబర్ కి ఫోన్ చేసి తెలుసుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంజుల కళాజాత బ ృందాము ఏ ఏ ఆర్ డి ఐ పి తదితరులు పాల్గొన్నారు

## తీఫియా మస్జిద్‌ల నూతన కమిటీ నియామక పత్రాలను పంపిణీ

### -మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):**నంద్యాల చౌక్ మస్జిద్ అధ్యక్షులుగా మనియార్ అర్షద్ అహ్మద్ , కార్యదర్శి గా డిఎస్ జాఫర్ మరియు లతీఫియా మస్జిద్ అధ్యక్షులుగా డిఎస్ జాహెద్ హుస్సేన్ కార్యదర్శిగా ఎస్ఐ అడ్వాకెట్ ఖలీల్ ఎన్నికవ్వడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ మస్జిద్‌లు కేవలం ఆధ్యాత్మిక కేంద్రాలే కాక, సామాజిక ఏకతా, సేవా సూర్తికి ప్రతీకలుగా నిలవాలని ఆకాంక్షించారు .నూతనంగా ఏర్పడ్డ కమిటీ ద్వార చౌక్ మస్జిద్ మరియు లతీఫియా మస్జిద్‌ల నందు ప్రజల కొరకు మౌలిక వసతులు కలిపించి సూర్తిదాయకమైన మార్గదర్శక కేంద్రాలుగా ఎదగాలని వారికీ తెలిపారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముస్లిం మైనారిటీల అభివ ృద్ధికి అంకితభావంతో పని చేస్తామని, మతపరమైన, విద్యా, ఆర్థిక రంగాల్లో పురోగతికి పూర్తి మద్దతును అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన రేషన్ విధానంపై కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసిన మంత్రి నాదెండ్ల

ఆంధ్రప్రదేశ్‌లో నిత్యావసర సరుకుల పంపిణీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్పులు చేపట్టింది. మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల (ఎండీయూ) ద్వారా ఇంటింటికీ రేషన్ అందించే ప్రక్రియను నిలిపివేసి, తిరిగి చౌకధరల దుకాణాల (రేషన్ షాపుల) ద్వారానే పంపిణీ చేయాలని నిర?యించింది. ఈ నూతన విధానం జూన్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, తెనాలిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులతో వీడియో కానారేన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ కమిషనర్ కూడా పాల్గొన్నారు.

# శారీరక మానసిక ఆరోగ్యం కావాలంటే ప్రతిఒక్కరు తప్పక యోగ చెయ్యాలి

### -ఎన్ఎండి ఫిరోజ్






**నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):**అంతర్జాతీయ యోగా దిన మాసోత్సవ ప్రారంభ వేడుక కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించిన యోగాంధ్రా కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి ఘనియా చేతులా మీదుగా ఘనంగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని నంద్యాల ప్రజలతో కలిసి ఎన్ఎండి ఫిరోజ్ వివిధ యోగసనాలు చేయడం జరిగింది.ఈ సందర్బంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యోగ అనేది భారతీయ సంస్క ృతి అందించిన గొప్ప బహుమతన్నారు. యోగ చేయడం వల్ల శారీరక మరియు మానసిక ఆరోగ్యం లభిస్తుందన్నారు. యావత్తు ప్రపంచం యోగ ఉపయోగాలు తెలుసుకొని యోగను తమ జీవితంలో భాగం చేసుకుంటున్నరాని దాని వల్ల ఎంతో మందికి మేలు జరుగుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగ వల్ల ఎన్నో రోగాలు నయామవుతాయన్నారు. తాను కూడా పనుల బిజీ నుండి కాస్త ఉపషామానం కోసం తరుచూ యోగ చేస్తుంటాని తెలిపారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సి.విషు? చరణ్ గారు, యోగ గురువులు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి జిల్లా ఉన్నతాధికారులు నంద్యాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యోగాను రోజువారి దినచర్యలో భాగస్వామ్యం చేసుకోండి









**-యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్తృతంగా భాగస్వామ్యం కావాలి**

**-నంద్యాల ఇండోర్ స్టేడియంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియాలి**

నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):ప్రతి ఒక్కరూ యోగాని నిత్యజీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలని, ప్రభుత్వం నిర్దేశించిన యోగాంధ్ర కార్యక్రమాల్లో జిల్లా యంత్రాంగం, ప్రజలు విస్త ృతంగా పాలు పంచుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం నంద్యాల పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో 11వ అంతర్జాతీయ యోగా దినమాసోత్సవ ప్రారంభ వేడుక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. జాయింట్ కలెక్టర్ సి. విషు? చరణ్, డిఆర్వో రాము నాయక్, జిల్లా అధికారులు, వివిధ యోగ అసోసియేషన్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యోగాను రోజువారి దినచర్యలో ప్రతిఒక్కరూ భాగస్వామ్యం చేసుకోవడం వల్ల శారీరికంగా, మానసికంగా, ఉల్లాసంగా, జీవితంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా వుండేందుకు యోగ సాధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రధానమంత్రి యునైటెడ్ నేషన్స్ జనరల్ అసెంబ్లీకి 2014లో ఇచ్చిన రెప్రజెంటేషన్ ఆధారంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సుమారు ప్రపంచంలో 170 దేశాల్లో ఈ యోగ దినోత్సవం జరుపుకుంటున్నాం అంటే యోగ ఎంత ప్రాధాన్యత సంతరించుకోందో అర్థం చేసుకొని... ఆరోగ్యపరంగా జాగ్రత్తలను భారతదేశం అంతా చాటిచెప్పాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారి సూచనల మేరకు మే 21వ తేది నుండి జూన్ 21వ తేది వరకు నెల రోజుల పాటు యోగఆంధ్ర-2025 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో భాగంగా మొదటి వారంలో జిల్లా, మున్సిపల్, మండల, గ్రామ స్థాయిలో యోగలో తర్ఫీదు పొందిన వారిని రిసోర్స్ పర్సన్ గా తీర్చిదిద్ది వారి ద్వారా ఈ నెల 28వ తేది నుండి వారం రోజులు మండల, గ్రామ స్థాయిలో యోగ పై అవగాహన కల్పించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. జూన్ 21వ తేది అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి విశాఖపట్నంలో పాల్గొంటున్నారని ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షల మంది హాజరయ్యే అవకాశం ఉంటుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అంతర్జాతీయ యోగఆంధ్ర-2025 ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. జిల్లాలో ఈ నెల రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో ఆయుష్, వైద్య ఆరోగ్య, పంచాయితీ రాజ్, మున్సిపల్ శాఖ సిబ్బంది సహాయ సహకారాలు అందజేయాలన్నారు. యోగ సాధకులు కూడా యోగ గురువుల ద్వారా శిక్షణా పొందాలన్నారు. యోగాంధ్ర వెబ్ సైట్ లో అందరినీ నమోదు చేసేలా క ృషి చేయాలని డిఆర్డిఎ, మెప్మా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా సంబంధిత అధికారులకు మున్సిపల్ ఏరియాలు, మండలాలు కేటాయించడం జరుగుతుందని, ప్రతి వార్డు నుండి ఇద్దరినీ, 4-5 వార్డుల నుంచి ఇద్దరికి శిక్షణ ఇవ్వాలని అందుకు తగిన షెడ్యూల్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని, ప్రతి పర్యాటక కేంద్రం, దేవాలయాల వద్ద దగ్గర వెయ్యి మందితో యోగా చేయించేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్వయం సహాయ సంఘాల మహిళలు, మెప్మా మహిళలను కూడా భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. యోగ ప్రారంభ వేడుక కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ జిల్లా యంత్రాంగం తరఫున ధన్యవాదాలు తెలిపారు.జాయింట్ కలెక్టర్ సి.విషు?చరణ్ మాట్లాడుతూ యోగా అనేది కేవలం ఒక వ్యాయామమే కాకుండా ప్రతి ఒక్కరికీ జీవితంలో భాగస్వామ్యం చేసుకోవాలన్నారు. అందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగఆంధ్ర-2025 కార్యకలాపాల్లో భాగంగా నెల రోజుల పాటు వివిధ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందన్నారు. అనంతరం యోగా సాధకులు కార్యక్రమంలో పాల్గొన్న వారిచే యోగ చేయించారు.ఈ కార్యక్రమంలో ఆయుష్ జిల్లా అధికారి డా.యశోధర, డీఈఓ జనార్ధన్ రెడ్డి, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, డిఎస్డిఓ రాజు, ఆయుష్ డాక్టర్లు, వివిధ శాఖల అధికారులు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు



కొత్తపల్లి- నంది పత్రిక : మండలంలోని నల్లమల అడవుల్లో వెలసిన పుణ్యక్షేత్రమైన కొలనుభారతి దేవి అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు చేసుకొన్నారు. విశ్వావసు నామ సంవత్సరం వైశాఖ మాసం సందర్భంగా బుధవారము రోజున ఉత్తరాయణం శుక్ల పక్షము, వసంత ఎళీళీతువు క ృతిక కార్తె బహుళ నవమి తదుపరి దశమి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శమిచ్చారు. ఆలయ పురోహితులు శ్రీవాస శర్మ అమ్మవారికి ఉదయకాలంలో అభిషేకాలు, అర్చనలు, మంగళహారతి వంటి విశేష పూజలు చేశారు.

# చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):జిల్లాలో ఉన్న చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో రిపేర్స్, రెనోవేషన్, రెస్టోరేషన్ (ఆర్ఆర్ఆర్) స్కీమ్ పై మైనర్ ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఇరిగేషన్ శాఖ ఎస్ఈ శివప్రసాద్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ వెంకటేశ్వర ప్రసాద్, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, భూగరోజల డిప్యూటీ డైరెక్టర్ రఘునాథ్, డ్వామా పిడి వెంకటసుబ్బయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ చిన్న నీటిపారుదల చెరువులకు మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం 2005లో ఆర్ఆర్ఆర్ స్కీమ్ ను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అందుకు ముందుగా జిల్లాలో మరమ్మత్తు, పునరుద్ధరణ చేయాల్సిన ట్యాంకులను గుర్తించి ఎకరాకు లక్ష రూపాయలు మించకుండా ఖర్చు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న 116 ఇరిగేషన్ చెరువులకు సంబంధించి 91 ట్యాంకుల మరమ్మత్తులు, పునరుద్ధరణ పనులు గుర్తించి ప్రతిపాదలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఈ స్కీమ్ ద్వారా రాష్ట్ర నిధుల నుండి 40 శాతం ఖర్చు చేస్తే 60 శాతం నిధులు కేంద్రం నుండి నిధులు మంజూరు అవుతాయన్నారు.

# సింగిల్ డెస్క్ పోర్టల్ దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేయండి



**-ఎంఎస్ఎంఈ ప్రోత్సాహకాల క్రింద 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో జిల్లా పారిశ్రామిక మరియు ఎగుమతి ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ నిర్వహించారు.
సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, ఎల్డిఎం రవీందర్ కుమార్, నంది మిల్క్ మేనేజింగ్ డైరెక్టర్ రామలింగారెడ్డి, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజమహేంద్రనాథ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ సూక్ష్మ పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు సింగిల్ డెస్క్ పోర్టల్ లో వచ్చే దరఖాస్తులను నిరీ?త కాలవ్యవధిలోగా అనుమతులు మంజూరు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా ఇప్పటి వరకు 124 దరఖాస్తులు రాగా అందులో 103 దరఖాస్తులకు అప్రూవ్ చేయడం జరిగిందని, ఇంకా పెండింగులో ఉన్న 21 దరఖాస్తులను కూడా ఆమోదం తెలిపేందుకు అవసరమైన పత్రాలను పొంది అనుమతులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ను కలెక్టర్ ఆదేశించారు. పరిశ్రమలకు అందజేయాల్సిన ప్రోత్సాహకాలకు సంబంధించి పెట్టుబడి సబ్సిడీ క్రింద 11 క్లెయిమ్స్ కు రూ.1.15 కోట్లు, పవర్ టారిఫ్ క్రింద 10 క్లెయిమ్స్ కు రూ.16.48 లక్షలు, వడ్డీ సబ్సిడీ క్రింద 14 క్లెయిమ్స్ కు రూ.79.54 లక్షలు మొత్తంగా 37 క్లెయిమ్స్ కు రూ.2.11 కోట్లు విడుదల చేసామని కలెక్టర్ తెలిపారు. పిఎం విశ్వకర్మకు సంబంధించి 66 దరఖాస్తుల లోటు పాట్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పరిశ్రమల్లో ఉన్న సిబ్బందికి ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే భయపడకుండా ధైర్యంగా ఎదుర్కొనేలా సిబ్బందికి అందరికీ అవగాహన కల్పించాలన్నారు.ఎస్సీ ఎస్టీ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు రాజమహేంద్రనాథ్ గారు మాట్లాడుతూ విశ్వకర్మ పథకంపై శిక్షణ పొందిన అభ్యర్థులకు లక్ష రూపాయలు అప్లై చేసుకున్న అభ్యర్థులకు సివిల్ ఆధారితంగా కాకుండా రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ను కోరారు. ప్రత్యేకించి ఎస్సీ ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల నుండి సంపూర? సహకారం అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# మే 31 న చలో సిద్దేశ్వరంను విజయవంతం చేద్దాం

## మన హక్కులపై గళం విప్పుదాం

**-ప్రజలకు పిలుపునిచ్చిన బొజ్జా దశరథరామిరెడ్డి**

నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):పాలకుల నిర్లక్ష్యం వలన రాయలసీమ ఏ రంగంలోనూ అభివ ృద్ధి చెందక వెనుకబాటుకు గురవుతోందని, రాయలసీమ హక్కుల కోసం ప్రజలంతా సంఘటితం అయి రాజకీయ నాయకులు, పాలకుల మీద ఒత్తిడి తీసుకురావాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు బొజ్జా దశరథరామిరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. మే 31 న సంగమేశ్వరంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్వహించే ప్రజా బహిరంగసభ లో భాగంగా నంద్యాల జిల్లా బండిఆత్మకూరు మండలం సంతజూటూరు గ్రామంలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా దశరథరామిరెడ్డి మాట్లాడుతూ కె.సి.కెనాల్ ఆయకట్టు స్థిరీకరణ కోసం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించాలని కోరుతూ రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆద్వర్యంలో వేలాదిమంది ప్రజలతో 2018 సంవత్సరంలో రెండు రోజులు పాదయాత్ర నిర్వహించిన నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను గుర్తించి 2019 సంవత్సరం ఫిబ్రవరిలో గుండ్రేవుల రిజర్వాయర్ కు అనుమతులు ఇస్తూ శంఖుస్థాపన చేసారన్నారు. అయితే తరువాత వచ్చిన వైసిపి ప్రభుత్వం గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు ఆపుచేయడంతో సమితి ఐదేళ్ళ పాటు అనేక ఉద్యమాలు చేసిన విషయాన్ని గుర్తు చేసారు. ఇప్పుడు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో గుండ్రేవుల రిజర్వాయర్ నిర్మించమని సమితి ప్రభుత్వానికి నివేదిస్తే నిధులు లేవని చెప్పడం విడ్డూరంగా వుందన్నారు. అమరావతి పరిసరప్రాంతాలలో అవసరం లేకపోయినా వందలాది కోట్లతో రిజర్వాయర్ల నిర్మాణం చేపడుతూ రాయలసీమ ప్రాజెక్టులకు మొండి చేయి చూపుతోందని బొజ్జా దుయ్యబట్టారు. రాయలసీమ పట్ల దశాబ్దాలుగా పాలకులు మోసం చేస్తూ మభ్యపరిచే మాటలు చెబుతూ వున్నారనీ.. అప్పుడేమో పట్టిసీమ నీళ్ళన్నీ రాయలసీమకే అని చెప్పి అరచేతిలో వైకుంఠం చూపించారు...ఇప్పుడేమో గోదావరి బనకచర్ల అంటూ మరోమారు రాయలసీమ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రాజెక్టుల కింద పంట కాలువల మరమ్మత్తులకు నిధులు లేవంటున్న ప్రభుత్వం అమరావతి ప్రాంత అభివ ృద్ధికి వేలాది కోట్ల రూపాయలను విడుదల చేయడం రాయలసీమ సమాజం పట్ల సవతి ప్రేమను చూపడమేనని తూర్పారబట్టారు. ఈ నేపథ్యంలో ప్రజలంతా జాగరూకులై మన హక్కులను మనం సాధించే దిశగా అడుగులు వేయాలనీ, మన హక్కుల సాధనే లక్ష్యంగా మే 31 న సంగమేశ్వరంలో జరిగే ప్రజా బహిరంగసభలో ప్రతి గ్రామం నుంచి తరలివచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బహిరంగసభ కు సంబంధించి కరపత్రాలు, స్టిక్కర్ లను ఇంటింటికీ పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షులు వై.యన్.రెడ్డి తో పాటు మహేశ్వరరెడ్డి, పలసాని పక్కీర్ రెడ్డి, నాగసుధాకర్ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# స్వర్గీయ నందమూరి తారకరామారావు బి వి మోహన్ రెడ్డి విగ్రహ ఏర్పాటు కు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి



**ప్రజల కోరిక మేరకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీ ని తీర్మానం చేయడం పట్ల హర్షం- రంగయ్యమాకు మద్దతుగా నిలిచిన ఎమ్మిగనూరు ప్రజల పోరాటానికి ఫలితం దక్కింది సహకరించిన ప్రతీ ఒక్కరికి ధన్యవాదములు-రంగయ్య**

ఎమ్మిగనూరు నంది పత్రిక మే 21 ఎమ్మిగనూరు నియోజకవర్గం లో మంగళవారం జరిగిన మినీ మహానాడు లో ఎమ్మెల్యే జయనగేశ్వరెడ్డి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహం మరి ఎమ్మిగనూరు అభివ ృద్ధి కి చిహ్నం అయిన స్వర్గీయ బి వి మోహన్ రెడ్డి విగ్రహల ఏర్పాటు కు హామీ ఇవ్వడం పట్ల సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధికార ప్రతినిధి రంగయ్య హర్షం వ్యక్తం చేసారు. ఎన్నో దశాబ్దాలగా ఎమ్మిగనూరు ప్రజల చిరకాల కోరిక అని రంగయ్య తెలిపారు. గతం నుండి కూడా ఎన్నో సార్లు అధికారులకు అర్జీలు ఇచ్చిన స్పందన లేదని గత ప్రభుత్వం లో అధికారుల దగ్గర నాయకుల దగ్గర వినతులు ఇవ్వడానికి వెళ్లి ఎన్నో అవమానాలు పడ్డం అని సమతా సైనిక్ దళ్ నాయకులు పరమేష్ ఆవేదన వ్యక్తం చేశారు. అప్పట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సుభిక్ష పాలనలో స్వర్గీయ నందమూరి తారక రామారావు ఎమ్మిగనూరు అభివ ృద్ధి సుభిక్ష పాలన అంటే స్వర్గీయ బి వి మోహన్ రెడ్డి అని రంగయ్య తెలిపారు. ఎమ్మిగనూరు నియోజకవర్గం బి వి మోహన్ రెడ్డి హయాంలో మా దళితుల కు ఇల్లా పట్టాలు రాజకీయంగా, ఆర్థికంగా విద్య ఉద్యోగ పరంగా మమల్ని ముందుకు నడిపిన మహా నేతగ గా మా దళితుల గుండెల్లో మోహన్ రెడ్డి చిరస్థాయిగా ఉంటారని అలాంటి నాయకుడు చరిత్ర ని మా భవిష్యత్ తరాలకు చెప్పుకోడానికి విగ్రహ ప్రతిష్ట అడిగాము అని రంగయ్య తెలిపారు. ఎమ్మిగనూరు ని ఆంధ్రరాష్ట్ర నీకి అభివ ృద్ధి తో పరిచయం చేసిందే స్వర్గీయ బి వి మోహన్ రెడ్డి అని ఇప్పుడు తండ్రి కి తగ్గ తనయుడు గా జయనగేశ్వర్ రెడ్డి పరిపాలనలో దళితుల పట్ల అయన కు ఉన్న విశ్వాసం విధేయత గతం లో ఏ నాయకుడు లో చూడలేదని హర్షం వ్యక్తం చేశారు.ఆయన కు మా సమతా సైనిక్ దళ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అని ధీమా వ్యక్తం చేసారు.ఏది ఏమైనా ఎమ్మెల్యే హయాంలో విగ్రహాలు ఏర్పాటు రాబోయే భవిష్యత్ తరాల నాయకత్వానికి అభివ ృద్ధి కి చిహ్నం గా ఉండటం మాటల్లో చెప్పలేని సంతోషం ని ఇస్తుందని అని రంగయ్య తెలిపారు.కార్యక్రమం లో దళితులు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## జనసేన పార్టీ సభ్యత కార్డుల పంపిణీ చేసిన ఇరిగెల ప్రతాప్ రెడ్డి

### జనసేన పార్టీ సభ్యత్వ కార్డు బీమా జన సైనికుల్లో ధీమా
### - మండల జనసేన పార్టీ ఇంచార్జ్
### - ఇరిగెల ప్రతాప్ రెడ్డి
### - సిరివెళ్ల మండలం జనసేన పార్టీ కన్వీనర్ పసుల నరేంద్ర-



**శిరివెళ్ల :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి సారథ్యంలో జనసేన పార్టీ ప్రవేశపెట్టిన బీమా సౌకర్యం జన సైనికులకు ఒక ధీమాగా ఉందని శిరివెళ్ల మండల జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల ప్రతాప్ రెడ్డి గారు. రాబోయే రోజుల్లో ఆళ్లగడ్డ జనసేన పార్టీ ఇంచార్జ్ ఇరిగెల రాంపుల్లా రెడ్డి గారి ఆధ్వర్యంలో పార్టీని మరింత బలోపేతం దిశగా ముందుకు తీసుకెళ్తామని ఈ సందరరేగా తెలియజేసుకుంటున్నాను. జనసేన పార్టీ 12 ఏళ్ల ఆవిరావం తర్వాత ఉమ్మడి కర్నూలు జిల్లా 14 నియోజకవర్గాల్లో అత్యధిక పార్టీ సభ్యత్వాలు ఆళ్లగడ్డ నియోజకవర్గంలో జరగడం అనేది ఇరిగెల బ్రదర్స్ కే ఆ ఘనత దక్కుతుందని దీనికి సహకరించిన ప్రతిఒక్క జనసైనికులకు మేము మా క ృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము అని ఆయన తెలియజేశారు. ఇలా ముందు ముందు మీ సహాయ సహకారాలు చాలా అవసరమని ఆయన పేర్కొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో ఇరిగెల రాంపుల్లారెడ్డి మరియు ఇరిగెల బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వం కోసం యువకులు పోటీపడి సభ్యత్వం చేసుకున్నారనితెలిపారు జన సైనికుల కుటుంబాలకు ఐదు లక్షల బీమా ఉండడం వల్ల జీవితానికి ఒక ధీమాగా ఉందని ఇరిగెల పేర్కొన్నారు. ఇరిగెల బ్రదర్స్ సారథ్యంలో జనసేన పార్టీ సభ్యత్వానికి విశేషణ స్పందన లభించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిరివెళ్ల మండల జనసేన పార్టీ నాయకులు పెసరాయి చాంద్ బాషా, ,తలారి పెద్ద బాలయ్య, కోటపాడు మాజీ సర్పంచ్ ఆర్ ఓబుల కొండారెడ్డి ,కె తేజో నాథ్, ఆర్ నవీన్ కుమార్ రెడ్డి, జిల్లెల జయసింహా రెడ్డి పోల, నాగరాజు శెట్టి, గౌండ వలి ,పఠాన్ ఇబ్రహీం ఖాన్ ,బండఎద్దుల ఖాదర్, ముల్లా అక్బర్ బాషా, సి మధు, హుస్సేన్ పీరా, శ్రీరాములు, కార్పెంటర్ హుస్సేన్ బాషా, హక్కానీ, సులేమాన్, హనుమంత రెడ్డి , పఠాన్ షరీఫ్ ఖాన్, భవాని శంకర్, సాగర్, వంశీక ృష?, నవీన్, రాజ్ కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పై పాలం గ్రామానికి చెందిన భూములు గ్రీన్ కో కంపెనీకి అప్పగిస్తే ఉద్యమిస్తాం.




**మిడుతూర్ మే 21 (నంది పత్రిక )** మండల కేంద్రంలో గ్రీన్ కో కంపెనీకి అప్పగిస్తే ఉద్యమిస్తాము అని అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌస్ అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ పైపాలెం గ్రామంలో ప్రభుత్వ భూములు 4000 ఎకరాములు ఆ గ్రామంలో పశువులకు గొర్లకు మేపుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోతుందన్నారు. ఆ 4000 ఎకరంల మధ్యలో చెరువు ఉన్నది. ఆ చెరువుకు హంద్రీనీవా కాల్వ ద్వారా చెరువును నింపుతే దాదాపుగా పదివేల ఎకరాల లో రైతులు పంట పండించుకోవడానికి అవకాశం ఉందన్నారు. గ్రీన్ కో కంపెనీకి దారతత్వం చేయడము దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నాం. అలగనూరు రిజర్వాయర్ ను నిర్లక్ష్యం చేయడం ద్వారా మిడుతూరు మండలం గడివేముల మండలం రైతులు దాదాపుగా 40 వేల ఎకరాలు బీడు భూములుగా మారిపోయినయ్ కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి అలగనూరు రిజర్వాయర్ ను రిపేర్ చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వేల్పుల ఆరలప్ప, సోమన్న, రమేషు, నరసయ్య,శేఖరు, తదితరులు పాల్గొన్నారు.

# మినీ మహానాడులో తాము మాట్లాడింది ఒకటైతే వైరల్ అయింది మరొకటి...

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధిమే 21 నంది పత్రిక** ఆళ్ళగడ్డలో గత 2 రోజుల క్రితం నిర్వహించిన మినీ మహానాడు కార్యక్రమంలో తాము చెప్పింది ఒకటి అయితే.. మీడియా అత్యుత్సాహంతో మరో కథనం వైరల్ చేయడం జరిగిందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. తమ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను ఏదో పార్టీ అధిష్టానాన్ని చంద్రబాబును, లోకెష్ అన్నను ఉద్దేశించి విమర్శలు చేసినట్లు సోషల్ మీడియా..తదితర మీడియాలో వక్రీకరించి రాయడం జరిగిందన్నారు. దశాబ్దాలుగా పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారిని పక్కన పెట్టి ఎన్నికలకు ముందు వచ్చి హడావిడి చేసిన వారికి పదవులు ఇవ్వద్దని మాత్రమే తాము మాట్లాడడం జరిగిందన్నారు. బ్యాక్ డోర్ నుంచి వచ్చిన వారికి పదవులు ఇస్తే వారిని పార్టీ క్యాడర్ ఊర్లోకి కూడా రానివ్వరుఅనితెలిపామన్నారు.ఎప్పటి నుండో పార్టీ కోసం పని చేసిన శిరివేళ్ళ మండల కన్వీనర్ గా ఉన్న శ్రీకాంత్ రెడ్డి కి పదవి ఇవ్వాలని చెప్పడం జరిగిందన్నారు మీ మీడియా వాళ్ళకు ఎవరెవరూ డబ్బులు ఇచ్చి మాపై అవాస్తవాలు , కాంట్రవర్సీ వార్తలు రాయిస్తున్నారో మాకు అన్ని తెలుసన్నారు.

జాతీయ దినపత్రిక వాళ్ళుమరి విపరీతంగా మాపై వార్తలు ఇస్తున్నారని ఒక మీడియామాత్రం భూమా అంటే నే స్టేట్ వైడ్ గా వార్తలు ఇస్తున్నారని తెలిపారు మీరు ఎన్ని జన్మలు ఎత్తిన , మీరు ఎన్ని అవాస్తవాలు రాసినా , ఎన్ని చూపించిన , ప్రజలు ఎప్పుడూ మా వైపే ఉన్నారన్నారు. అటు అధిష్టానానికి , ఇటు ప్రజలకు మాపై నమ్మకం ఉందన్నారు. రమీజా అనే ముస్లిం మహిళ పై మీడియా వాళ్ళు ఇష్టమొచ్చినట్టు వార్తలు రాశారన్నారు. ఏదో ఆడియో లీక్ అయ్యింది అంటూ ఆమె మొఖం చూపించి వార్తలు ఇస్తున్నారు. ముస్లిం వాళ్ళ పద్ధతిని మర్చిపోయి మరి మీ మీడియా వాళ్ళు ఆమె మొహం చూపించి అవమానపరిచారన్నారు ఆళ్లగడ్డ లో చికెన్ సెంటర్లో దందాలు జరుగుతున్నాయి అని రోజోక ఆరోపణ వస్తుందనిఏఎన్ఆర్ అనే చికెన్ సెంటర్ వాళ్ళు చనిపోయిన కోళ్ల మాంసం ప్రజలకు అమ్ముతు వాళ్ళ ప్రాణాలతో ఆడుకుంటే ఒక ఎమ్మెల్యే గా నేను చూస్తు ఊరుకుంటానా. అందుకే వాళ్ళ కోళ్ల గురించి శాంపిల్ ల్యాబ్ ఇచ్చిన సర్టిఫికెట్లు ఇవి అని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మీడియాకు చూపించారు ఈ సర్టిఫికెట్లు చూసిన తర్వాత కూడా మీడియా వాళ్ళు , పోలీస్ వాళ్ళు ఈ చికెన్ తింటారా. మీడియా వాళ్ళు కూడా భూమా గురించి రాస్తే టీ ఆర్ పి లు లైక్ లు ఎక్కువొస్తాయని విపరీతమైన థంబ్ నైల్ లు ఇస్తున్నారన్నారు సోషల్ మీడియా కు , మీడియా కు ఒకటే చెప్తున్న మీరు చూపించే అవాస్తవాల వల్ల ప్రజలకు ఏవైనా ఇబ్బందులు కలిగిస్తే ఆ రెస్పాన్సిబిలిటీ కూడా మీదే. మీడియా వాళ్ళ పబ్లిసిటీ కోసం కాంట్రవర్సీ వార్తలు రాసినప్పుడు... మేము ఇచ్చే క్లారిఫికేషన్ కిడ్ రాయాలి కదా అన్నారు పార్టీ కోసం పని చేసిన వారికి పదవులు ఇవ్వండి అని కోరడం జరిగింది తప్ప.వెనక దారి నుండి వచ్చిన వారికి పదవులు ఇవ్వదు అని మినీ మహానాడు లో చెప్పడం మాత్రమే జరిగిందని పిచ్చి పుకార్లు , పిచ్చి వార్తలు దాటుకొని ఈ స్థాయికి వచ్చామన్నారు రాష్ట్ర స్థాయిలో కడప లో జరగబోయే మహానాడు కు భారీ ఎత్తున ఆళ్ళగడ్డ నియోజకవర్గ నుండి తరలి వెళ్దాం. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే భూమాఅఖిల ప్రియ పిలుపునిచ్చారు. టిడిపి నాయకులు రామక ృషా?రెడ్డి నాగాంజనేయులు పాల్గొన్నారు.

## ఈ నెల 25న సివిల్స్ ప్రిలిమ్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

- 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు 25 కేంద్రాల్లో ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా చీప్ బ్యూరో మే 21 నంది పత్రిక** యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఈ నెల 25న దేశవ్యాప్తంగా సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను నిర్వహించనున్న నేపథ్యంలో పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ లక్ష్మీశ.. కలెక్టరేట్‌లో యూపీఎస్సీ ప్రిలిమ్స్ నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రతిష్టాత్మక సివిల్స్ ప్రిలిమ్స్‌ను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు క్షేత్రస్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై మార్గనిర్దేశనం చేశారు. జిల్లాలో 25 కేంద్రాల్లో 10,381 మంది అభ్యర్థులు పరీక్ష రాసేందుకు ఏర్పాట్లు చేయాలని.. ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభ్యర్థులు పరీక్ష రాసేలా ఏర్పాట్లు ఉండాలన్నారు. ఈ నెల 25న ఆదివారం ఉదయం 9.30 గం. నుంచి 11.30 గం. వరకు మధ్యాహ్నం 2.30 గం. నుంచి 4.30 గం. వరకు రెండు సెషన్లలో పరీక్ష జరగనుందన్నారు. పరీక్ష నిర్వహణకు సంబంధించి లోకల్ ఇన్‌స్పెక్టింగ్ కమ్ లైజన్ ఆఫీసర్, రూట్ అధికారులు, సూపర్‌వైజర్లు, స్ట్రాంగ్ రూమ్ భద్రతా సిబ్బంది తదితరులను నియమించినట్లు వెల్లడించారు. రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, విద్యుత్, ఏపీఎస్‌ఆర్‌టీసీ, మునిసిపల్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పరీక్షను విజయవంతంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలక ృష?, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, కలెక్టరేట్ కోఆర్డినేషన్ విభాగం సూపరింటెండెంట్ సలీమ్, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, లైజనింగ్ అధికారులు, సహాయ లైజనింగ్ అధికారులు, వెన్యూ సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో ఉచితంగా పండ్ల తోటల పెంపకం



### - కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులను ప్రోత్సహించండి
### - ఉద్యాన పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయాలు
### - పశుగ్రాసం పెంపకంపైనా అవగాహన కల్పించాలి
### - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా చీప్ బ్యూరో మే 21 నంది పత్రిక** ఉపాధి హామీ పథకం ఆసరాతో ఉచితంగా పండ్ల తోటల పెంపకాన్ని చేపట్టవచ్చని.. ఈ కార్యక్రమంపై రైతులకు అవగాహన కల్పించి, సద్వినియోగం చేసుకునేలా ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకంతో పాటు పశుగ్రాసం పెంపకానికి సంబంధించిన సమాచారంతో కూడిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఉద్యాన పంటల ద్వారా రైతులకు మెరుగైన ఆదాయాలు లభిస్తాయని, ఈ నేపథ్యంలో అన్నదాతలను ఉపాధి హామీ పథకం ద్వారా ఉచితంగా ఉద్యాన పంటల సాగు చేపట్టేలా చేయిపట్టి నడిపించాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోట, దానిమ్మ, డ్రాగన్ ఫ్రూట్, కొబ్బరి, ఆయిల్‌పామ్, ఆపిల్ బేర్, మునగ, మల్లి, గులాబి తోటల పెంపకానికి సన్న-చిన్నకారు రైతులు (అయిదెకరాల లోపు) అర్హులన్నారు. ఉదాహరణకు మామిడికి ఎకరానికి వివిధ రూపాల్లో రూ. 1,09,950 సాయమందుతుందన్నారు. అదేవిధంగా జామకు ఎకరానికి రూ. 1,46,971 మేర సాయమందుతుందని వివరించారు. ఎకరంలో 1,600 మల్లె మొక్కల పెంపకానికి దాదాపు రూ. 1,85,396 సహాయం అందించడం జరుగుతుందన్నారు.

లిపశువులు కలిగిన సొంత భూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు పశుగ్రాసం పెంపకాన్ని కూడా చేపట్టవచ్చని.. 0.50 ఎకరాలో పశుగ్రాసం పెంపకానికి రూ. 32,992 ఖర్చవుతుందని అంచనా వేయగా.. వివిధ పనులకు ఈ మొత్తం మెటీరియల్ లేదా వేజ్ కాంపొనెంట్‌గా అందించడం జరుగుతుందని వివరించారు. ఎస్సీ, ఎస్టీ, వితంతు, విభిన్న ప్రతిభావంతులైన రైతులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, 10 సెంట్ల నుంచి 50 సెంట్ల వరకు లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఎంపీడీవో లేదా ఉపాధి హామీ ఏపీవో లేదా గ్రామ సచివాలయ ఉద్యాన అసిస్టెంట్, అగ్రికల్చర్ అసిస్టెంట్, ఫీల్డ్ అసిస్టెంట్‌లను సంప్రదించవచ్చని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. వ్యవసాయ, ఉద్యాన రైతులు కూడా లబ్ధిదారులను గుర్తించాలని ఆదేశించారు. ఉద్యాన తోటలకు ఉపయోగపడేలా పంట కుంటలు నిర్మాణాలను చేపట్టాలని, తద్వారా మొక్కల పెంపకానికి ఉపయోగించుకోవడంతో పాటు భూగర్ేజలాల పెంపునకు ఇవి ఉపయోగపడతాయన్నారు.

కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ.రాము, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, జిల్లా ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏడీఏ అనిత, డ్వామా జిల్లా ప్లాంటేషన్ మేనేజర్ కె.ఉష తదితరులు పాల్గొన్నారు.

## తూనికలో కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ రమేష్ కుమార్ రెడ్డి సిబ్బందితో విస్తృతంగా తనిఖీలు



**జమ్మలమడుగు నంది పత్రిక ప్రతినిధి మే 21** జమ్మలమడుగు పల్లెవాణి న్యూస్ కడప జిల్లా జమ్మలమడుగులో అధికారులు తనికీలు చేశారు, ఇందులో భాగంగా అనేక కిరాణా షాప్ లు,ఎరువులు దుకాణాలు, వెజిటేబుల్ మార్కెట్ లో సూపర్ మార్కెట్ల స్వీట్స్ అండ్ బేకరీలలో తనిఖీలు చేసి మొత్తం 5 కేసులు నమోదు చేశారు సరేనా డిక్లరేషన్స్ లేని కారణంగా ఈ ఐదు కేసులు నమోదు చేశారు స్టాంపింగ్ లేని కారణంగా మరో కేసు నమోదు చేశారు. తినుబండారాలు మరియు ఇతర ప్యాకేజీల ల పైన గరిష్ట చిల్లర ధర నికర పరిమాణము మరియు తయారీ తేదీ యూనిట్ సేల్ ప్రైస్రేట్ కచ్చితంగా ముద్రించిన ప్యాకేజీలను అమ్మాలని అలా లేని వాటిని అమ్మడం చట్టరీత్యా నేరం అని వారిపై చ ట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలియజేశారు.

## ఛత్తీస్‌గఢ్‌లోని అంబుజమాడ్ నారాయణపూర్ ప్రాంతంలో బీకర ఎన్‌కౌంటర్


### ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన నంబాల కేశవరావు....!

**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక ) మే 21 :**

ఎన్‌కౌంటర్‌లో మరణించిన నంబాల కేశవరావు మరో పేరు బసవరాజు. 2018 నవంబర్‌లో ముప్పాల లక్ష్మణరావు అలియాస్ గణపతి రాజీనామా తర్వాత అతను పార్టీకి సుప్రీం కమాండర్ అయ్యారు. కేశవరావుది శ్రీకాకుళం జిల్లా కోటబొమ్మాళి మండలం జియ్యన్నపేట గ్రామం. తండ్రి వాసుదేవరావు ఉపాధ్యాయుడు. కేశవరావుకు సోదరుడు, ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఉన్నారు. బీజాపూర్: ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన ఎదురుకాల్పుల్లో మావోయిస్టు అగ్ర నేత నంబాల కేశవరావు (70) అలియాస్ బసవరాజు మ ృతి చెందారు. ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఎక్స్‌లో వెల్లడించారు. బుధవారం ఉదయం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 27 మంది మావోయిస్టులు మ ృతి చెందారు. వారిలో నంబాల కేశవరావు ఉన్నట్లు పోలీసులు ధ్రువీకరించారు. కేశవరావుపై రూ. 1.5కోట్లు రివార్డు ఉందని తెలిపారు. నక్సలిజం నిర్మూలనలో ఇదో మైలురాయి: అమిత్ షా"నక్సలిజం నిర్మూలనలో ఇదొక మైలు రాయి విజయం. ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో 27మంది మావోయిస్టులు మ ృతిచెందారు. వీరిలో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి, నక్సల్ ఉద్యమానికి వెన్నెముకగా ఉన్న నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు ఉన్నారు.



## ఛత్తీస్ ఘడ్ ఎన్ కౌంటర్ లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావుప బసవ రాజు మృతి



**ములుగు జిల్లా బ్యూరో ( నంది పత్రిక)మే 21:** ఛత్తీస్ ఘడ్ లోని నారాయణపూర్ సరిహద్దు లో ఉన్న అడవుల్లో భద్రతా దళాలతో జరిగిన భారీ ఎన్ కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత, నంబాళ్ల కేశవరావు, సహా 28 మంది మావోయిస్టులు మ ృతి చెందినట్లు తెలిసింది.. ప్రధాన కార్యదర్శి స్థాయి నేత ఎన్‌కౌంటర్‌లో మరణించడం 30 ఏళ్లలో తొలిసారని కేంద్రం హోం మంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. మాధ్ ప్రాంతంలో పెద్దఎత్తున మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం అంద డంతో బీజాపూర్, నారాయ ణపూర్, దంతేవాడ డి ఆర్ జి బలగాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహించాయి.

# ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది పనితీరులో మార్పు రావాలి

- టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలి
- రోగులకు సేవలందించి మన్ననలు పొందడంలో అగ్రస్థానంలో నిలవాలి
- సేవలు అందించడంలో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవు
- ఆసుపత్రిలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధపెట్టండి
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 21 నంది పత్రిక అనారోగ్యానికి గురై చేతిలో చిల్లిగవ్వలేని పరిస్థితిలో నిరుపేదలు వైద్యం కోసం ప్రభుత్వాసుపత్రులకు వస్తారని.. అలాంటి వారికి మెరుగైన వైద్య సేవలు అందించడం దైవసేవతో సమానమని, రోగులకు మెరుగైన వైద్య సేవలందించడంలో ప్రభుత్వాసుపత్రిని అగ్రస్థానంలో నిలపాలని, టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అభివృద్ధి సొసైటీ (హెచ్‌డీఎస్) సమావేశం బుధవారం సొసైటీ ఛైర్మన్, కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ప్రభుత్వాసుపత్రిలో చేపట్టాల్సిన చర్యలపై సుదీర్ఘంగా చర్చించి, పలు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా వైద్య సేవలు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చడంలో ప్రతిఒక్కరూ అంకితభావంతో పనిచేయాల్సిన అవసరముందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రుల పనితీరుపై సేకరించిన ప్రజాభిప్రాయ నివేదిక ప్రకారం విజయవాడ సర్వజనాసుపత్రికి ఇచ్చిన నివేదికలో వైద్యులు అందిస్తున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, మందుల సరఫరా, పారిశుద్ధ్యం, అవినీతి రహిత సేవలు తదితర అంశాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. ఈ విషయంపై వైద్యాధికారులు పునరాలోచన చేయాల్సిన అవసరముందన్నారు. సమావేశాలు మౌలిక వసతుల అభివృద్ధి పనులకే పరిమితం కాకూడదని.. అభివృద్ధితో పాటు వైద్యులు, సిబ్బంది అందించే సేవలు పేద రోగులకు సంతృప్తికరంగా ఉన్నప్పుడే ఆశించిన ఫలితాలు సాధించి ప్రజాభిప్రాయంలో అగ్రస్థానంలో నిలిచేందుకు అవకాశముంటుందన్నారు. ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదని.. అన్ని విభాగాధిపతులు, సిబ్బంది సమిష్టి కృషితో టీమ్ జీజీహెచ్ స్ఫూర్తితో పనిచేయాలని ఆదేశించారు. అనారోగ్యం బారినపడి ప్రైవేటు ఆసుపత్రుల్లో ఖర్చుపెట్టి వైద్యం చేయించుకోలేక ఎంతోనమ్మకంతో ప్రభుత్వాసుపత్రులకు వైద్యం కోసం వచ్చేవారిని ముందు ఆప్యాయతతో పలకరించి, వారికి మనోధైర్యం కలిగించినప్పుడు సగం రోగం నయం చేసినట్లవుతుందన్నారు. పేదలకు అందించే వైద్యసేవలు దేవుని సేవతో సమానమనే భావన వైద్యులు, సిబ్బందికి కలగాలన్నారు. ప్రభుత్వం మౌలిక వసతులను కల్పించడంతో పాటు అత్యాధునిక వైద్య పరికరాలు, మందులను సరఫరా చేసేందుకు నిధులు కేటాయించేందుకు వెనుకాడటం లేదని.. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ మంత్రి కోరిన వెంటనే సహకారమందించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల సేవలపై నమ్మకాన్ని కలిగించినట్లయితే ఎన్ని నిధులైనా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మరింత నాణ్యమైన సేవలందించాలి: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతిపెద్ద ఆసుపత్రుల్లో ఒకటైన విజయవాడ సర్వజనాసుపత్రిలో పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మౌలిక వసతుల అభివృద్ధితో పాటు రోగులకు మరింత నాణ్యమైన సేవలందించడంలో అధికారులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఆదర్శవంతమైన ఆసుపత్రిగా జీజీహెచ్‌ను తీర్చిదిద్దేందుకు సమిష్టిగా కృషిచేయాలని సూచించారు. పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రభుత్వం దృష్టి: ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ



రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 దార్శనికత లక్ష్యాలను చేరుకునేందుకు పేద రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తోందని.. దీనికి అనుగుణంగా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది సేవలందించాలని సూచించారు. అనారోగ్యంతో జీజీహెచ్‌కు వెళితే నాణ్యమైన వైద్య సేవలు పొంది, ఆరోగ్యవంతంగా ఇంటికి తిరిగివెళ్ళొచ్చనే భరోసా కల్పించేలా సేవలందించాలని సూచించారు. మౌలిక వసతుల ప్రతిపాదనలకు ఆమోదం: పల్మనరీ మెడిసిన్ డిపార్టుమెంటుకు రూ. 5,17,000తో, గైనకాలజీ డిపార్టుమెంటుకు రూ. 4,50,000తో, మైక్రోబయాలజీ డిపార్టుమెంటుకు రూ. 10,90,000తో ఈఎన్‌టీ డిపార్టుమెంటుకు రూ. 3 లక్షలతో, డీవీఎల్ డిపార్టుమెంటుకు రూ. 2,82,400తో, ఎమర్జెన్సీ మెడిసిన్ డిపార్టుమెంటుకు రూ. 3,74,000తో వివిధ సౌకర్యాలు కల్పించేందుకు కమిటీ ఆమోదం తెలిపింది. అదేవిధంగా పాత, కొత్త జీజీహెచ్‌లతో పాటు పీఎంఎస్ఎస్‌వై బ్లాక్‌లో రూ. 4,50,000తో పబ్లిక్ అడ్రెసింగ్ సిస్టమ్ ఏర్పాటుకు కూడా కమిటీ ఆమోదం తెలిపింది. ఓపీ కౌంటర్ల క్యూబికల్స్ కోసం రూ. లక్షతో పనులు చేపట్టేందుకు, ఆర్థోపెడిక్ డిపార్టుమెంట్‌లో దాదాపు మూడు లక్షలతో అవసరమైన సౌకర్యాల కల్పనకు కూడా ఆమోదం తెలిపారు. సమావేశంలో అదనపు డీఎంఈ డా. వెంకటేష్, డీఎంహెచ్ఓ డా. ఎం.సుహాసిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వరరావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డా. వి.అశోక్ కుమార్, ఆర్ఎంఓలు డా. పద్మావతి, డా. మంగాదేవి, డా. శ్రీనివాస్, డా. నాగార్జున, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## యూపీఎస్సీ పరీక్షల్లో సత్తా, ఐఎఫ్ఎస్ కు ఎంపికైన అమరాపురం యువకుడు దీక్షిత్

### ఓపెన్ క్యాటగిరిలో ఆల్ ఇండియా 30 వ ర్యాంకు



అమరాపురం నంది పత్రిక మే 21: మండల కేంద్రంలోని అమరాపురం గ్రామానికి చెందిన పద్మ ఈశ్వరప్ప దంపతులు రెండవ కుమారుడు దీక్షిత్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ (ఐఎఫ్ఎస్) కు ఎంపికైనట్లు తల్లిదండ్రులు తెలిపారు. ఓపెన్ కేటగిరిలో ఏకంగా 30వ ర్యాంకు కైవసం చేసుకోవడం జరిగిందని, అలానే అఖిల భారత సర్వీసులకు అమరాపురం మండలం నుంచి ఎంపికైన తొలి యువకుడిగా చరిత్ర సృష్టించడం జరిగిందన్నారు. పద్మ ఈశ్వరప్ప దంపతులకు ఇద్దరు కుమారులు సంతానం పెద్ద కుమారుడు మంజునాథ్, చిన్న కుమారుడు దీక్షిత్. వారు చదువుల్లో రాణించే వారిని దీంతో ఈశ్వరప్ప ఎంత కష్టమైనా తన బిడ్డలను బాగా చదివించాలి అనే సంకల్పం సిద్ధించి. ఇందులో తన అన్న మంజునాథ ప్రోత్సాహం కూడా ఎంతో ఉందని వారు తెలియజేశారు. ఇంట్లో ఉంటూ, చదువుకుంటూ యూపీఎస్సీ పరీక్ష రాయడం జరిగిందని ఆల్ ఇండియా ఓపెన్ క్యాటగిరిలో 30 వ ర్యాంకు సాధించడం ఎంతో సంతోషకరంగా ఉందని, వ్యవసాయ కుటుంబంలో పుట్టిన యువకుడు దేశంలోనే అత్యున్నత అఖిలభారత సర్వీస్కు ఎంపిక కావడంతో అతని స్వగ్రామం అమరాపురంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా దీక్షిత్ ను తల్లిదండ్రులతో పాటు స్నేహితులు, కుటుంబీకులు, బంధువులు, ఆనందంతో అభినందనలు తెలియజేశారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్సై...



నంది పత్రిక వెలుగోడు: వాహనదారులు సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని ఎస్సై బి సురేష్ అన్నారు బుధవారం వెలుగోడు పట్టణంలోని వేంపెంట సర్కిల్ పూలే విగ్రహం వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు సరైన పత్రాలు లేని వారికి చలానా విధించారు. ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ను ధరించే రోడ్డుపై ప్రయాణం చేయాలన్నారు వాహనాలను నిర్మిత వేగంతో నడపాలని తెలిపారు మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని అలాగే సరైన పత్రాలు లేని వాహనాలు రోడ్డుపై నడిపిస్తే నిబంధనలను పాటించకపోతే వాహనాలను ఫీజు చేస్తామని హెచ్చరించారు

# రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా పేదల కడుపులు కాల్చడమా



### కలెక్టర్ ప్రత్యేక అనుమతి తీసుకుని నిత్యవసర సరుకులను పంపిణీ చేయాలని డిప్యూటీ తాహసిల్దార్ కు వినతి

ఎమ్మిగనూరు నంది పత్రిక మే 21 రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎమ్మినూరు పట్టణంలో పలు వార్డులలో రేషన్ కార్డుల దారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయకుండా కడుపులు కార్చడం దుర్మార్గమని, తక్షణమే జిల్లా కలెక్టర్ ప్రత్యేక అనుమతి తీసుకుని పంపిణీ చేయలేని రేషన్ కార్డుదారులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని కోరుతూ బుధవారం రోజున సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో డిప్యూటీ తాహాశీల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) పట్టణ కార్యదర్శి జి. రంగన్న,సిపిఐ మంత్రాలయం నాయకులు భాస్కర్ యాదవ్, తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల ఎమ్మిగనూరు పట్టణంలోని పలు వార్డులలోని కార్డు దారులకు మే నెలకు సంబంధించిన రేషన్ అందకా నానా ఇబ్బందులకు గురయ్యారని 17వ తేదీ సాయంత్రం లోపు కార్డు దారులకు రేషన్ ను పంపిణీని పూర్తి చేయక పోవడం వల్ల మే నెలకు సంబంధించిన రేషన్ కోటాను కార్డుదారులు నష్టపోయారని వారు తెలిపారు. రెవిన్యూ అధికారులు ఈ నెల 3, 5వ తేదీలలో పట్టణంలోని పలు రేషన్ దుకాణాలపై దాడులు నిర్వహించిన సందర్భంలో దాదాపు 5 కు పైగా రేషన్ దుకాణాల్లో అవకాశాలు జరిగ దంతో ఆ షాపులను విజిలెన్స్ అధికారులు సీజ్ చేయడం జరిగిందని,దీంతో రెవిన్యూ అధికారులు మే నెలకు సంబంధించి ఆ దుకాణాలకు రేషన్ సరుకులు పంపిణీకి అనుమతిని రద్దు చేశారని, రద్దు చేసిన దుకాణాలకు సంబంధించిన ఆ వార్డు కార్డుదారులకు ఇన్చార్జిల ద్వారా, ఇతరుల ద్వారా వెంటనే రేషన్ పంపిణీ చేయాల్సిన బాధ్యత రెవిన్యూ అధికారులపై ఉంది.కానీ అధికారులు నిర్లక్ష్యంగా ఉండటం వల్ల ఈనెల 15వ తేదీ గురువారం పూర్తి అవుతున్నా కూడా రేషన్ ఎవరు పంపిణీ చేయలేదని. రేషన్ దుకాణాదారుడు 17వ తేదీ సాయంత్రంలోగా కార్డుదారులకు పూర్తిస్థాయిలో రేషన్ పంపిణీ చేయాలనే నిబంధన ఉన్న ఆ సమయంలోగా రేషన్ పంపిణీ చేయలేకపోవడంతో మిషన్ ను ప్రభుత్వం లాక్ చేయడం జరిగింది. కార్డు దారులకు రేషన్ అందక నష్టపోవడం జరిగిందని ఉందని కార్డుదారులు తెలిపారు. 1వ తేదీ నుంచి తమకు రేషన్ పంపిణీ చేయాల్సి ఉన్నా ఎందుకు రెవిన్యూ అధికారులు పట్టించు కోవటం లేదని కార్డుదారులు గగ్గోలు పెట్టారని. రెవిన్యూ అధికారులు మాత్రం తీరిగ్గా 10 రోజుల తర్వాత నిర?యం తీసుకుని మిగిలిన 2 రోజులలో రేషన్ పంపిణీ చేయాలని ఇన్చార్జిలకు ఆదేశాలు ఇవ్వడం అధికారుల బాధ్యతా రాహిత్యానికి నిదర్శనం వారు తెలిపారు. రెవిన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల కార్డుదారులు మే నెలకు సంబంధించిన నిత్యవసరల సరుకుల కోటాను నష్ట పోకుండా చూడాలని తక్షణమే జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రత్యేక అనుమతి తీసుకుని నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దాదావలి, ఏసీ జబ్బర్, మల్లికార్జున గౌడ్, ఇస్మాయిల్, నరసింహులు, సుంకన్న, నాగరాజు,నరసింహులు, గోపాల్, నరసప్ప,ఎల్లప్ప, విషు? తదితరులు పాల్గొన్నారు.

## జలకల సంతరించుకున్న తుంగభద్ర నది చిగురించిన రైతు ఆశలు



సి.బెళగల్ నంది పత్రిక మే 21 సి.బెళగల్ మండలంలో గత రెండు రోజుల నుండి కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. అలాగే ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షాలకు సి.బెళగల్ మండలంలోని తుంగభద్ర నదికి జలకళ సంతరించుకుంది. మంగళవారం అర్ధరాత్రి నుండి బుధవారం ఉదయం వరకు మండల వ్యాప్తంగా13.4 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని వ్యవసాయ అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే మండల వ్యాప్తంగా కురిసిన వర్షాలకు రైతులు పొలాలలో విత్తనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. కొన్ని గ్రామాల్లో రైతులు ముందస్తుగా పత్తి విత్తనాలు విత్తుకుంటున్నారు.

## బీజామృతంతో విత్తన శుద్ధి

సి.బెళగల్ నంది పత్రిక మే 21 బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సూచించారు. మండల వ్యవసాయాధికారి జి. మల్లేష్ కుమార్ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్ లో విత్తనాలు నాటే రైతులు బీజామృతంతో విత్తన శుద్ధి చేసుకోవాలని అందుకు అవగాహన కల్పించాలని సూచించారు. అందులో భాగంగా బుధవారం మండల పరిధిలోని కంబదహాల్ గ్రామంలో బీజామృతంతో విత్తన శుద్ధి పై రైతులకు అవగాహన కల్పించారు. బీజామృతం తయారీ విధానం,అందుకు అవసరమైన పదార్థాలు గురించి రైతులకు వివరించారు. పత్తి, కందులు వీత్తుకునే రైతులు బీజామృతంతో విత్తనశుద్ధి ద్వారా కలిగే ఉపయోగాలు విత్తనాన్ని చీమలు, మిడతలు, కీటకాలు ఆశించవని తెలిపారు. బీజామృతాన్ని రైతులకు ఉచితంగా అందిస్తామని ఈఅవకాశాన్ని గ్రామ రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్-2శేఖర్,ఎల్-3పరుశరాముడు,కంబదహాల్ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలు అమలుకు జిల్లా యంత్రాంగం చిత్తశుద్ధితో పనిచేస్తున్నది.

### భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి సేవల భేష్.

అంగన్వాడి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడం పై మరింత శ్రద్ధ చూపాలి. చౌక డిపో ద్వారా పేదలకు నిత్యవసర వస్తువులు సకాలంలో అందించాలి. రాష్ట్ర పర్యాటక, గృహ నిర్మాణ శాఖల ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్.. పశ్చిమగోదావరి జిల్లా చీఫ్ బ్యూరో మే 21 నంది పత్రిక పశ్చిమగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర పర్యాటక, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ భీమవరం పట్టణంలో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి, గునుపూడి ఇందిరా గాంధీ పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రం, నాచు వారి సెంటర్లో ప్రభుత్వ చౌక డిపో దుకాణమును అజయ్ జైన్, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సందర్శించారు. తొలుత ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఓపిలో రిజిస్ట్రేషన్ ను పరిశీలించారు. రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తుంటారు అని దాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలను అందిస్తున్న అన్ని వార్డులను క్షుణ?ంగా పరిశీలించారు. రోగులకు అందుతున్న సేవలు మరియు మౌలిక సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు జరుగుతున్నాయో పరిశీలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రెండు, మూడు జిల్లాలకు ఒక సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించడం జరిగిందని, దీనిలో భాగంగా ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలకు తాను ప్రత్యేక అధికారిగా పర్యవేక్షించడం జరుగుచున్నదని తెలిపారు. ఈ పర్యటన ముఖ్య ఉద్దేశం ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, చౌక ధరల దుకాణాలు, ధాన్యం సేకరణ, తదితర పథకాలు నిర్వహణ ఏ విధంగా ఉన్నవి, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు ఏవైనా ఉన్నాయా తెలుసుకొని పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ రోజు భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించడం జరిగిందని ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని, ఆస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది సక్రమంగా విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో రోగులకు అవసరమైన మేరకు మందులు అందుబాటులో ఉన్నాయని, ఆసుపత్రికి సంబంధించిన నిధులు సంతృప్తి కరంగా ఉన్నాయని, ఎక్కడ ఏటువంటి లోటు లేకుండా రోగులకు సేవలు అందుతున్నాయి అన్నారు. ఆస్పత్రి ప్రాంగణంలో మరో నూతన భవనం నిర్మాణంలో ఉందని దానికి సంబంధించి ఏమైనా అదనంగా నిధులు అవసర మైతే రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి నిధులు మంజూరుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడి కేంద్రం పరిశీలన. పట్టణంలో గునుపూడిలో ఇందిరా గాంధీ పురపాలక సంఘం ప్రత్యేక ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రము పనితీరును పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడుతూ పిల్లలకు పౌష్టికాహారం లోపము లేకుండా చూడాలన్నారు. చిన్నారుల హాజరుపట్టిని పరిశీలించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉన్నారా లేదా అని ఆరా తీసి బరువును తూయించి పరిశీలించారు. అంగన్వాడి చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పించడం పై మరింత శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రభుత్వ చౌక డిపో దుకాణము తనిఖీ. భీమవరం పట్టణంలో నాచువారి సెంటర్ నిర్వహిస్తున్న ప్రభుత్వ చౌక డిపో నెంబరు 18 పరిశీలించారు. ప్రభుత్వం చౌక డిపోల ద్వారా అందించే సరుకుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర సరుకులను సకాలంలో అందించాలని చౌక డిపో డీలర్ ను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు మరియు పీఏసీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతారాణి, డ్వామా పిడి డా.కె.సి.హెచ్. అప్పారావు, జిల్లా టూరిజం అధికారి ఏ.వి. అప్పారావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇన్చార్జి పిడి జి.పిచ్చియ్య, ఇఇ బి.వెంకట రమణ, డియస్ వో యన్.సరోజ, తహశీల్దారు రావి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఆంగ్లం పరీక్షకు 28 మంది విద్యార్థులు గైహాజరు

సి.బెళగల్ నంది పత్రిక మే 21 సి.బెళగల్ మండలంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు 28మంది విద్యార్థులు గై హాజరయ్యారని ఆయా పరీక్ష కేంద్రాల నిర్వాహకులు వెంకటరమణ తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 86 మంది విద్యార్థులు ఆంగ్లం పరీక్ష రాయాల్సి ఉండగా 74 మంది విద్యార్థులు హాజరై 12 మంది విద్యార్థులు గైహాజరయ్యారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో 70 మంది విద్యార్థులకు గాను 54 విద్యార్థులు పరీక్షకు హాజరై 16 విద్యార్థులు గైహాజరయ్యారని పరీక్షా కేంద్రాల నిర్వాహకులు తెలిపారు.

## మహానాడు 2025 పనులను పర్యవేక్షించిన మంత్రి



నంద్యాల ప్రతినిధి. మే 21 . (నంది పత్రిక ):నంద్యాల జిల్లా మహానాడు 2025 పనులను పర్యవేక్షించిన ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు నంద్యాల టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ గౌడ్ , జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ లతో కలిసి నంద్యాల టెక్కె మార్కెట్ యార్డ్ లో జరుగుతున్న పనులను పర్యవేక్షించడం జరిగింది .ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఈనెల 22వ తేదీ గురువారం ఉదయం 10 గంటలకు టెక్కె మార్కెట్ యాడ్ లో జరుగు నంద్యాల జిల్లా మహానాడు ను జయప్రదం చేయాలని టిడిపి శ్రేణులకు పిలుపునివ్వడం జరిగింది . కనుక ఎంతో విలువైన జిల్లా మహానాడు జరుగుతుందన్నారు దీనికి నంద్యాల జిల్లా లో ఉన్న మంత్రులు , ఎంపీ , 7 నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మరియు కార్పొరేషన్ చైర్మన్ లు , కార్పొరేషన్ డైరెక్టర్ లు , వివిధ పదవులు పొందిన టిడిపి నాయకులు , రాష్ట్ర కార్యదర్శులు , రాష్ట్ర నాయకులు , జిల్లా , నియోజకవర్గ , మండల నాయకులు అందరూ పాల్గొంటున్నారన్నారు .. ప్రతి ఒక నాయకుడు , కార్యకర్త ఈ మహానాడులో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు.

## ప్రజల సమస్యల పరిష్కరణలో పస్ర పోలీస్ సేవలు ఉత్తమం

### ఉత్తమ ఎస్ హెచ్ ఓ గా ఎంపికైన పస్ర ఎస్సైని అభినందించిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్

ములుగు జిల్లా బ్యూరో( నంది పత్రిక) మే 21 ములుగు జిల్లా పస్రా పోలీస్ స్టేషన్ తమ వద్దకు వచ్చే ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ, అత్యుత్తమ సేవలందిస్తు ప్రజల అభిమానాన్ని చురగొన్న పస్ర ఎస్సై కమలాకర్ ను ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఉత్తమ సేవలు అందించడంలో ప్రతి పోలీస్ స్టేషన్ దేశంలోనే ముందంజులో ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. కాగా ప్రజలకు అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రజల మన్ననలు పొందిన ఎస్ హెచ్ ఓ ల కొరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని



పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సేవలపై %ూ= షిఈవ% ద్వారా ప్రజల అభిప్రాయ సేకరణ(ఫీడబాక్ అఫ్ పబ్లిక్ ఆన్ పోలీస్ స్టేషన్ )చేయగా రాష్ట్రంలోనే టాప్ 10 పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లలో ములుగు జిల్లా నుండి పస్ర ఎస్సై కమలాకర్ ఒకరిగా నిలవడం నిజంగా అభినందనీయం అని అన్నారు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజలతో మమేకమౌతూ ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్న పస్ర ఎస్సై కమలాకర్ తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపీఎస్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకోవడం జరిగింది అని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ, శాంతి భద్రతలు కాపాడడంతో పాటు ఎల్లవేళలా ప్రజలతో మమేకమౌతూ ప్రజల మన్ననలు పొందడంలో ములుగు జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తూనే ఉంటారని తెలియజేశారు.

## ప్రమాదంలో మృతి చెందిన వారికి ఆర్థిక సాయం అందజేత



మహానంది, మే 21 (నంది పత్రిక ):- మహానంది దేవస్థానంలోని నాగనంది సదనం వసతి గృహాలు కుల్చుతున్న తరుణంలో ప్రమాదవశాత్తు మృతిచెందిన కుటుంబాలకు ఆలయ ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.దేవాదాయ శాఖ కమీషనర్ ఉత్తర్వుల మేరకు వసతి గృహాలు కుల్చుతున్న సమయంలో దురదృష్టవశాత్తు కూలీ పనికి వచ్చిన పెద్దకొట్టాల గ్రామానికి చెందిన గుత్తి వెంకట రాముడు,తాటిపర్తి వెంకటేశ్వర్లు ల కుటుంబాలకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున మొత్తం 2 లక్షలు మేర చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ మధు, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాకు మనోహరం డా బి,ఆర్, అంబెడ్కర్ యూనివర్సిటీ

**రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి**

**నూజివీడు: చీప్ బ్యూరో మే:21, నంది పత్రిక**

ఏలూరు జిల్లాలో డా??బి ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర?యం గొప్ప శుభపరిణామని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు.ఏలూరు జిల్లాకు డా??బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ మణిహారమని ఆయన పేర్కొన్నారు. కొంత మంది విద్యార్థులు కొన్ని కొన్ని కారణాల వలన విద్యను మధ్యలో నిలుపుదల చేసిన వారు ఈ యూనివర్సిటీ ద్వారా దూర విద్యను అభ్యసించి తమ విద్యను కొనసాగించే అవకాశం కలుగుతుందన్నారు.చదువు, వయసుతో సంబంధం లేకుండా అంబేద్కర్ యూనివర్శిటీ ద్వారా దూర విద్యను అభ్యసించి డిగ్రీలు పొందవచ్చున్నారు, తద్వారా రాష్ట్రంలో అక్షర శాతం పెరుగుతుందన్నారు,రాష్ట్రంలో విద్యా శాతం పెరగడంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరిగి తద్వారా అర్థకాభివృద్ధి సాదించ వచ్చున్నారు,రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యకు వేల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు, ముఖ్యంగా యువత, మహిళలు ఈ దూర విద్యను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యకోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించిందని అనేక సంస్కరణలు తెచ్చిందని పేర్కొన్నారు,విద్యార్థులకు తల్లి దీవెన, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యా ప్రమాణాలు పెంచిందని ప్రతీ ఒక్కరూ చదువుకొని రాష్ట్రంలో అక్షర శాతం నూటికి నూరు శాతం పెంచాలని అన్నారు,డా??బి, ఆర్, అంబేద్కర్ యూనివర్సిటీ ఏలూరు సమీపంలో ఏర్పాటు కాబోతుండం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు, యూనివర్సిటీ ఏర్పాటును కేబినెట్ ఆమోదించడం తో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# యోగాంధ్ర-2025 కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలి...!!



## జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

**కడప,చీఫ్ బ్యూరో మే 21: నంది పత్రిక** ఈనెల 21 నుండి జూన్ 21 వరకు యోగ పై నిర్వహించే అన్ని కార్యక్రమాలను పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో నెలరోజులపాటు యోగాపై నిర్వహించబడే వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి తోపాటు జేసీ అదితిసింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ.. 11వ యోగా దినోత్సవం సందర్భంగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో జరగబోయే కార్యక్రమంలో పాల్గొంటారని దీనికి రాష్ట్రవ్యాప్తంగా రెండు కోట్ల మంది హాజరవ్వడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. నెల రోజులపాటు జరిగే ఈ కార్యక్రమంలో ఒక్కొక్క రోజు ఒక్కో జిల్లాలో రాష్ట్రస్థాయి కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రతి జిల్లాలో ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ ప్రత్యేకంగా యోగా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రివర్యులు విజన్ 2047 లో పేర్కొన్న విధంగా ఆరోగ్య ఆంధ్రను నిర్మించడానికి ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామ మండల జిల్లా స్థాయి పోటీలను నిర్వహించాలని సూచించారు అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....

జిల్లాలోని ప్రధాన మునిసిపాలిటీలలో, ప్రతి గ్రామంలో యోగ రోడ్డులను ప్రజలందరికీ తెలియజేసి ప్రతిరోజు ఉదయం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలందరూ యోగా చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఆదివారం ఉదయం పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని సంస్థాగత, పబ్లిక్ ప్రదేశాల్లో జిల్లాలో యోగా క్యాంపెయిన్ లను నిర్వహించాలన్నారు. ముఖ్యమైన పర్యాటక కేంద్రాలను గుర్తించి అక్కడ యోగ కార్యక్రమాల నిర్వహణను చూడాలని జిల్లా పర్యాటక శాఖ అధికారిని ఆదేశించారు. యోగా శిక్షణ కోసం జిల్లాలోని ప్రజలందరూ రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప, జమ్మలమడుగు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, సాయిశ్రీ, కేఎంసి కమిషనర్ మనోజ్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగా ఆరోగ్యానికి శ్రీరామరక్ష

## జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**అనంతపురం అర్బన్ మే 21 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** ప్రతి ఒక్కరూ యోగా చేయాలి.. అదే ఆరోగ్యానికి శ్రీరామరక్ష అని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. అనంతపురంలో బుధవారం యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి కలెక్టర్ యోగా చేశారు. తమ తీరిక సమయంలో కనీసం 10 నిమిషాలైనా యోగా చేయాలని ప్రజలకు సూచించారు. మెదడు చురుగ్గా పనిచేయడంతో పాటు ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు.

## సైన్యానికి జొన్నలగడ్డ పద్మావతి రూ.10లక్షల విరాళం



**సింగనమల అనంతపురం జిల్లా మే 21నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** శింగనమల మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి భారత సైన్యానికి రూ. 10లక్షల విరాళం ప్రకటించారు. ఆ మొత్తాన్ని తెలంగాణ, ఆంధ్ర సబ్ ఏరియాకు చెందిన ప్రముఖ సైనికాధికారులు బ్రిగేడియర్ నంజుందేశ్వర, కల్నల్ సురేశ్ గౌడ్కు అందజేశారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడంతో సైనికులు ప్రదర్శించిన సాహసం, త్యాగానికి గుర్తింపుగా విరాళాన్ని అందించినట్లు ఆమె తెలిపారు.

## సత్తా చాటిన స్కేటింగ్ అనంత కుర్రాడు



**అనంతపురం మే 21 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** కేరళలో నిర్వహించిన జాతీయ స్థాయి స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో అనంతపురానికి చెందిన స్కేటర్ హంజా హుస్సేన్ సత్తా చాటారు. మే 15 నుంచి 19 వరకు జరిగిన జాతీయ స్థాయి స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో 8వ ర్యాంకు సాధించి వెండి పతకాన్ని కైవసం చేసుకున్నట్లు కోచ్ నాగేంద్ర పేర్కొన్నారు. హుస్సేన్ను జిల్లా ఆర్గనైజర్ రవిబాల, అనిల్ కుమార్, హేమంత్ కుమార్లు అభినందించారు.

# మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి.

**కేసముద్రం, మే 21(నంది పత్రిక):** భారత మాజీ ప్రధాని

రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, ప్రాంతీయ రవాణా అథారిటీ సభ్యులు రావుల మురళీ తదితర నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాగేశ్వర్ రావు మాట్లాడుతూ స్వతంత్ర భారత యువ ప్రధానిగా బాధ్యతలు నిర్వహించి, యువత రాజకీయాల్లోకి వచ్చేలా స్ఫూర్తి నింపిన నేత రాజీవ్ గాంధీ అన్నారు. 18 సంవత్సరాల వారికి ఓటు హక్కు కల్పించడం, పంచాయతీ రాజ్, నవోదయ విద్యాలయాలు లాంటి అనేక పథకాలు ఆయన హయంలో వచ్చాయి అని గుర్తుచేశారు. టెలికాం, ఐటీ కమ్యూనికేషన్ రంగాలలో భారత్ అభివృద్ధికి రాజీవ్ గాంధీ చేసిన కృషి మరువలేనిదన్నారు. దేశానికి సాంకేతికతను తీసుకొచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపిన నేత అన్నారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలం నిలిచిన ఘనత రాజీవ్ గాంధీ సొంతమన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారతదేశన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తు చేశారు. ఈ



కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ సర్పంచ్ ముదిగిరి సాంబయ్య, మార్కెట్ డైరెక్టర్ ఎండీ ఆయుబ్ ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక నాగరాజు, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, దామరకొండ ప్రవీణ్, పోకల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకట్ రెడ్డి, ప్రతాప చారి, గండి శ్రీనివాస్ గౌడ్, రాజులపాటి మల్లయ్య, సట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలు, గోపాల్ రెడ్డి, మూల భూలోక్ రెడ్డి, కళ్యం శ్రీనివాస్ రెడ్డి, తరాల సుధాకర్, రషీద్ ఖాన్, బన్నిశెటి వెంకటేష్, ఎలేందర్, ఆగే చిన్న వెంకన్న, పరకాల కుమార్, చిన్న సాంబయ్య, బోడ విక్కి, బదావత్ శంకర్, ఎండీ అలీమ్, ఉప్పునూతల శ్రీను, కనుకుల రాంబాబు, సామల నరసయ్య, భూక్య అరుణ్, హనుమ, సుందర్ వెంకన్న, బాధ్య, మామిడిశెట్టి మల్లయ్య, నరసింహ రెడ్డి, రామకృష?, కార్యకర్తలు, మండల, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ అబద్ధాలకు చట్టపరమైన బుద్ధి చెబుతాం!



**మే 21 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** కాంగ్రెస్పై ఫేక్ న్యూస్ ప్రచారం చేసిన అర్జబ్ను పార్టీ గట్టిగానే ఎదుర్కొంటుంది. మే 20న కాంగ్రెస్ పార్టీ, రిపబ్లిక్ టీవీ యాంకర్ అర్జబ్ గోస్వామి, బీజేపీ ఐటీ సెల్ అధిపతి అమిత్ మాలవ్యాపై క్రిమినల్ ఫిర్యాదు చేసింది. ఇస్తాంబుల్లోని "కాంగ్రెస్ సెంటర్"ను తమ పార్టీ ఆఫీసుగా చూపారని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైగ్రౌండ్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది. "కాంగ్రెసును అపహాస్యం చేయాలన్న దుష్ప్రయత్నాన్ని ఊరికే వదిలిపెట్టము," అని రాహుల్ గాంధీ హెచ్చరించారు.

# ఆరుగాలం కష్టం..
# ఆగం చేసిన అకాల వర్షం









**ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల పాట్లు.**

**అధికారుల అలసత్వంతో రైతులకు తప్పని ఇక్కట్లు.**

**కేసముద్రం, మే 21(నంది పత్రిక):** ఆరుగాలం కష్టించి పంట పండించిన రైతన్నలను అకాల వర్షాలు ఆగమాగం చేస్తున్నాయి. కేసముద్రం పిఏసిఎస్ పరిధిలోని కల్వల ధాన్యం కొనుగోలు కేంద్రంలో బుధవారం కురిసిన ఆకాల వర్షానికి రైతుల ధాన్యం, బస్తాలు తడిసి ముద్దయ్యాయి. గోనె సంచులను రైతులకు సకాలంలో సరఫరా చేయక ధ్యాన్యాన్ని బస్తాలలోకి ఎత్తలేదని, ఎత్తిన బస్తాలను కాంటాలు పెట్టక, పెట్టిన వాటిని లారీల కొరతతో మిల్లులకు సకాలంలో సరఫరా చేయడం లేదని రైతులు వాపోయారు. బుధవారం కురిసిన వర్షపు నీటిని రైతులు బయటకు పంపడానికి నానా పాట్లు పడుతున్నారు. అధికారుల అలసత్వం వల్లే రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల శ్రేయస్సు దృష్ట్యా తడిసిన ధాన్యాన్ని సైతం అధికారులు కొనుగోలు చేయాలని అధికారులను కోరారు. ఆర్ ఎన్ ఆర్ రకం, హెచ్ ఎం టి రకాల వడ్లను మాత్రమే మిల్లర్లు తీసుకుంటూ, బిపిటి రకం వడ్లను మాత్రం వద్దని మిల్లర్లు చెబుతున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. బస్తాకు కిలో, రెండు కిలోల తరుగు ఇస్తే తీసుకుంటామని మిల్లర్లు

## 14 వేల మంది చిన్నారులు చనిపోవచ్చు!



**గాజా మే 21 నంది తెలుగు దినపత్రిక ప్రతినిధి** లండన్, డెయిర్ అల్-బలాహ్: మరింత మానవతా సాయాన్ని అనుమతించకపోతే గాజాలో రానున్న 48 గంటల్లో 14 వేల మంది దాకా చిన్నారులు చనిపోవచ్చని ఐక్య రాజ్యసమితి మంగళవారం ఆందోళన వ్యక్తం చేసింది. మిత్ర దేశాల ఒత్తిడితో ప్రస్తుతం ఇజ్రాయెల్ పరిమితంగా మాత్రమే మాన వతా సాయం కింద ఆహారం తదితరాలను గాజా స్ట్రిప్లోకి అనుమతిస్తున్నది. అయితే ఆ పరిమిత సాయం 'సముద్రంలో నీటి బొట్టంత' అని యూఎన్ మానవతా సాయం విభాగం అధ్యక్షుడు టామ్ ఫ్లెచర్ అన్నారు. 'పోషకాహార లేమి వల్ల తమ పిల్లలకు పాలు కూడా ఇవ్వలేని స్థితిలో అక్కడి తల్లులు ఉన్నారు. అలాంటి అమ్మలకు తగిన ఆహారం అందివ్వడానికి మేం అన్ని రకాల ప్రమాదా లను ఎదుర్కొంటున్నాం' అని ఫ్లెచర్ బీబీసీ రేడియో 4తో మాట్లాడుతూ అన్నారు.

**తాజా దాడుల్లో 60 మంది దుర్మరణం** మంగళవారం గాజా స్ట్రిప్లోని ఖాన్ యూనిస్, గాజా సిటీ, డెయిర్ అల్-బలాహ్ తదితర ప్రాంతాల్లో ఇజ్రాయెల్ చేసిన దాడుల్లో కనీసం 60 మంది మృతి చెందారని పాలస్తీనా ఆరోగ్య శాఖ వెల్లడించింది. పునరా వాస కేంద్రంగా మారిన ఇండ్లు, బడిపై జరి గిన దాడిలో 18 మంది మృతి చెందారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone GSTIN 37AMRPM5719R1ZX No 9849499960,9059696959 Email id:nandipatrika@gmail.com